నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 10 | సంచిక 286
మంగళవారం | 15 ఆగస్టు 2017 | విజయవాడ
| పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : అష్టమి మ. 3.50 నక్షత్రం : కృత్తిక రా. 1.46, వర్జ్యం మ. 2.30 నుంచి 4.00 వరకు
రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8.17 నుంచి 9.08 వరకు తిరిగి రా. 11.00 నుంచి 11.45 వరకు సూర్యోదయం: ఉ. 6.03 గం; సూర్యాస్తమయం: సా. 6.39 గం.

ఐదేళ్లలో నవభారతం

ప్రభుత్వంతో ప్రజలు కలిస్తే దేశాభివృద్ధి : రాష్ట్రపతి కోవింద్



- స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులకు రుణపడ్డాం • గాంధీ మహాత్ముడు నైతిక విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు • అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి • నవీన భారతంలో పేదరికానికి చోటులేదు • చట్టాలు బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత • జీఎస్టీని దేశ ప్రజలు ఎంతో సంతోషంగా అంగీకరించారు • దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి • ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా చూడాలి • సకాలంలో పన్నుల చెల్లించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి • నూతన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ: దేశ ప్రజలకు భారత నూతన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి తొలి ప్రసంగం చేశారు. దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులకు మనమంతా రుణపడి ఉన్నామన్నారు. గాంధీ మహాత్ముడు నైతిక విలువలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, అటువంటి మహనీయులను స్ఫూర్తిని ప్రేరణగా తీసుకొని మరింత ముందుకెళ్లాలని సూచించారు. చట్టాలు రూపొందించి అమలుపరచడం, బలోపేతం చేయడం ప్రభుత్వం బాధ్యత అని కానీ, ఆ చట్టాలకు లోబడి ఉండటం ప్రతిఒక్కరి కర్తవ్యం కావాలన్నారు. ముఖ్యమైన లక్ష్యాలతో ఐదేళ్లలో నవ భారతాన్ని నిర్మించుకొనేందుకు ప్రతినబూనాలన్నారు. జీఎస్టీని దేశ ప్రజలు ఎంతో సంతోషంగా అంగీకరించడం ఆనందదాయకమన్నారు. నవీన మిగతా 6లో

సహారా ఆంబీ వ్యాలీ వేలం ప్రారంభం



- ప్రారంభ ధర రూ. 37.39 కోట్లు
- వేలాన్ని నిలిపివేయాలన్న పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం
- నిధులిచ్చేందుకు ముందుకు వచ్చిన మారిషస్ సంస్థ
- కొంత సమయం ఇవ్వాలని సహారా ఇండియా అభ్యర్థన

వివరాలు 5లో

ప్రియాంకా గాంధీకి కాంగ్రెస్ పగ్గాలు!



- సీనియర్ల వద్ద వ్యాఖ్యానించిన సోనియా గాంధీ • రాహుల్ బదులు ప్రియాంకాను రంగంలోకి దించుదామన్న కాంగ్రెస్ అధినేత్రి
- రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చలు
- ఆపై ఖండించిన ప్రియాంక కార్యదర్శి • తప్పుడు వార్తలని వెల్లడి

వివరాలు 5లో

జగన్ వైఖరి చూడలేక ఆనాడే

దూరం పెట్టిన వైఎస్

- నా రాజకీయం అంత అనుభవం లేదు • నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు • ఇందిర ప్రభుత్వం మెడలు వంచిన ఘనత మాది
- ఇలాంటి ఉన్మాదపు మాటలను పట్టించుకోను
- జగన్‌పై విరుచుకుపడిన సీఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ: ప్రతిపక్షనేత జగన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి విరుచుకుపడ్డారు. ఉరి తీయాలంటూ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని ఆరోపించారు. నా రాజకీయ అనుభవం అంతలేదు వారి జీవితం. 30 రోజుల్లో ఇందిర ప్రభుత్వం మెడలు వంచిన ఘనత మాది. 40 ఏళ్లుగా నిర్మించుకున్న వ్యక్తిత్వాన్ని దెబ్బతీయటం జగన్ తరం కాదు. ఏపీ తలెత్తుకునేలా అగ్రస్థానంలో నిలపడమే నా లక్ష్యం. ఇలాంటి ఉన్మాదపు మాటలను పట్టించుకోను అని చంద్రబాబు అన్నారు. జగన్ లాంటి నాయకులను ఎప్పుడూ చూడలేదని, ఆయన తండ్రి వైఎస్ కూడా జగన్‌ను భరించలేకపోయారని, విమర్శల పేరుతో ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోనని చంద్రబాబు హెచ్చరించారు.

తిరుపతిలో అతి పెద్ద టౌన్ షిప్ ఏర్పాటు : అవిలాల దగ్గర ప్రభుత్వం నిర్మించిన 360 గృహాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 360 ఇళ్ల నిర్మాణానికి రూ. 14.22 కోట్ల వ్యయాన్ని వెచ్చించారు. తిరుమల ఏడు కొండల పేర్లతో ఏడు కాలనీలను నిర్మిస్తామని చంద్రబాబు అన్నారు. రెండు కాలనీలకు గరుడాద్రి, వెంకటాద్రిగా సీఎం నామకరణం చేశారు. తిరుపతిలో మిగతా 6లో



టెస్ట్ క్రికెట్ చరిత్రలో నూతనాధ్యాయం

తొలిసారి విదేశీ గడ్డపై క్లీన్‌స్వీప్



- 3-0 తేడాతో శ్రీలంకపై గెలిచిన విరాట్ కోహ్లీ జట్టు
- దిగ్గజ క్రికెటర్ల వల్ల కానిదాన్ని సాధించి చూపిన కోహ్లీ నేతృత్వంలోని భారత జట్టు • మూడు టెస్టుల్లో రెండింటిలో ఇన్నింగ్స్ విజయం • మ్యాన్ ఆఫ్ ది సీరీస్ శిఖర్ ధావన్

వివరాలు 12లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

గోరఖ్‌పూర్ చిన్నారుల మరణంపై

విచారణకు సుప్రీం నో



- యూపీ హైకోర్టుకు వెళ్లాలని పిటిషనర్లకు సలహా
- ఇప్పటికిప్పుడు తాము కల్పించుకోవాల్సిన అవసరం లేదన్న న్యాయస్థానం

5లో

దిగుమతి సుంకాలు పెంచితే

ఇండియాకే భారీ నష్టం



5లో

- నిత్యమూ నోరు పారేసుకుంటున్న పొరుగు దేశం • యాంటీ డంపింగ్ డ్యూటీ వద్దు • విధిస్తే కఠిన చర్యలకు సిద్ధం: చైనా


ఎన్నికలప్పుడే నిద్రలేచే చంద్రబాబు

- ఇంటికో కేజీ బంగారం ఇస్తామంటారేమో • నంద్యాల రోడ్‌షోలో టీడీపీపై వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్వజం • బాబు కళ్లు నెత్తికెక్కాయి
- ప్రలోభాలకు లొంగకపోతే దాడులను మార్గంగా అధికార పార్టీ ఎంచుకొంది • ఓటుతో దుష్ట పాలనకు బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపు
- చంద్రబాబు చేస్తున్న మోసం అన్ని వర్గాలకు తెలుసు

నంద్యాల, మేజర్‌న్యూస్ : ఉప ఎన్నికలు వచ్చాయి కాబట్టే ప్రతీ సామాజిక వర్గానికి చంద్రబాబు నాయుడు ఎర వేస్తున్నారన్నారు. పాలన పేరుతో విపరీతమైన అవినీతి చేస్తున్న చంద్రబాబుకు ఈ మూడున్నరేళ్లలో అహంకారం కూడా పెరిగిందని, ఆయన కళ్లు తలకెక్కాయని జగన్ విమర్శించారు. తాను వేస్తున్న ఎరలకు లొంగకపోతే చంద్రబాబు బుజ్జగింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. టీడీపీ నేతలంతా నంద్యాలలోనే ఉన్నారని, కేబినెట్ మొత్తం ఇక్కడే తిష్ట వేసిందని జగన్ తెలిపారు. వైసీపీ పోటీ చేయకపోయి ఉంటే ఈ మంత్రులంతా మీకు కనిపించేవారా అని ప్రజలను ఆయన ప్రశ్నించారు. రేషన్ షాపుల్లో ఇంతకుముందు 9 రకాలు ఇచ్చేవారని, ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని జగన్ పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే చంద్రబాబు నాయుడుకు ప్రజలు గుర్తొస్తారని, మూడేళ్ల కిందట ఇచ్చిన మిగతా 6లో



అంతే ఇంతే!



అంగీకరించింది నాయకులే., మనం కాదు.

రేపు, ఎల్లుండి భారీ వర్షాలే

- ఇప్పటికే తడిచి ముద్దవుతున్న తెలుగు రాష్ట్రాలు • అల్పపీడనానికి తోడు ఉపరితల ఆవర్తనం • 16, 17 తేదీల్లో భారీ వర్షాలు • హెచ్చరించిన వాతావరణ శాఖ • సగం మండలాల్లో కురవని సాధారణ వర్షపాతం

హైదరాబాద్ : తెలంగాణలో వచ్చే నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. కోస్తా ఆంధ్రపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలో మంగళవారం వర్షం కురుస్తుందని, ఆపై 16, 17 తేదీల్లో ఆవర్తనం మరింతగా విస్తరించి, రాష్ట్రంలో చాలా చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంటలకు మరింత ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా పత్తి, కంది, మొక్కజొన్న, సోయా తదితర పంటలకు నీరు అందుతుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కాగా, ఆగస్టులో ఇప్పటి వరకూ సగటుతో పోలిస్తే 36 శాతం లోటు నమోదైంది. కాగా, ఆదివారం హైదరాబాద్‌లో 4 సెంటీ మీటర్లు, బోథ్‌లో 3 సెంటీ మీటర్లు, సంగారెడ్డి, ఉట్నూరు తదితర ప్రాంతాల్లో 2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇంకా పలు మండలాల్లో కరవు పరిస్థితే నెలకొని ఉందని, జూలైలో 24.2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, చాలా ప్రాంతాల్లో సగటున 5.8 సెంమీ మాత్రమే కురిసిందని అధికారులు తెలి పారు. తెలంగాణలో మొత్తం 584 మండలాలు ఉండగా, 236 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాలేదని వెల్లడించారు.



మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మళ్లీ తెరపైకి కాల్విన్ • సినీ నటులతో సంబంధాలు • సినీ పరిశ్రమలో ఆందోళనలు • మరో నైజీరియన్ ముఠా అరెస్టు
- కీలక వివరాలు సేకరించిన సిట్ దర్యాప్తు బృందం

హైదరాబాద్,మేజర్‌న్యూస్: రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరో డ్రగ్స్ ముఠా గుట్టును సోమవారం నాడు పోలీసులు రట్టు చేశారు. రేవ్ పార్టీల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. స్టూడెంట్ వీసాతో వచ్చి డ్రగ్స్ దందా చేస్తున్న నైజీరియన్ గాబ్రియల్‌తో పాటు మరో ముగ్గురు అరెస్ట్ చేశారు. వీరి నుంచి ఐదు గ్రాముల కొకైన్, 450 యాంపిటమైన్ పిల్స్, ఎండీఎంఎ 45 గ్రాములు, ఎల్ఎస్‌డీ 60 ప్యాకెట్లు, చంగా 35 గ్రాములు, హషాస్ 65 గ్రాములు, గంజాయి 60 గ్రాములు, ఒక పాస్‌పోర్ట్, ల్యాప్‌ట్యాప్, ఆరు మొబైల్స్‌తో పాటు రూ.40వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గోవా, బాంబే, పుణె నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.గోవా, తెలంగాణకు ఈ ముఠా డ్రగ్స్ సరఫరా చేస్తోందని సీపీ మహేశ్ భగవత్ వెల్లడించారు. నైజీరియన్స్, సంగీత ముఠాతో వీరికి సంబంధాలున్నాయని, డ్రగ్స్ కేసులో అరెస్టయిన కెల్విన్‌తోనూ ఈ ముఠాకు సంబంధాలున్నాయని ఆయన వెల్లడించారు.



వీరి దగ్గర డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న ఆరుగురిని గుర్తించామని, నిందితుల నుంచి శాంపిల్స్ సేకరించామని సీపీ చెప్పారు. ఈనెల 15న గోవాలో పెద్ద రేవ్ పార్టీకి ప్లాన్ చేశారని, సినీ ఇండస్ట్రీకి ఈ ముఠాతో సంబంధాలున్నాయని మహేశ్ భగవత్ పేర్కొన్నారు. కాగా తాజాగా పట్టుబడిన డ్రగ్స్ రాకెట్‌లో సినీ రంగంలోని చాలా మంది ప్రముఖులకు కొకైన్ సరఫరా చేసినట్లు విచారణలో వెల్లడించినట్లు మిగతా 6లో

పార్టీల కంటే కులమే ముఖ్యం : మండలి చైర్మన్ స్వామిగౌడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పార్టీల కంటే కులం ప్రధానమని, కులం కోసం పోరాటం చేస్తే పది కాలాల పాటు మనల్ని గౌరవిస్తారని శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. జై గౌడ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గౌడలందరూ ఐకమత్యంగా ఉండాలని,సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆదివారం రవీంద్రభారతిలో జైగౌడ ఉద్యమం-జాతీయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రామారావుగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. సినీ హీరో సుమన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకుని గౌడలంతా ముందుకెళ్లాలని అన్నా రు. సంఘం అధ్యక్షుడు రామారావుగౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. జైగౌడ ఉద్యమం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని గౌడలను ఐక్యం చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రంతో న్యాయ పోరాటానికి

టీఆర్ఎస్ సర్కార్ రె‘ఢీ’

- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 12 శాతం జీఎస్టీ సబబుకాదు
- జీఎస్టీ అమలు వల్ల మిషన్ భగీరథ, కాకతీయలపై అదనపు భారం
- 12 కాదు ఐదు శాతానికి పరిమితం చేయాలంటున్న టీ-సర్కార్
- సుముఖత వ్యక్తం చేయని కేంద్ర ప్రభుత్వం
- ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవానికి డుమ్మాకొట్టిన కేసీఆర్
- 12 శాతం జీఎస్టీ అమలు వల్ల సకాలంలో భగీరథ పూర్తి అసాధ్యమే?
- మూడవ దశ మిషన్ కాకతీయ ప్రాజెక్టుది అదే పరిస్థితి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సాగునీటి ప్రాజెక్టులపై 12శాతం జీఎస్టీ విధించాలన్న కౌన్సిల్ నిర్ణయాన్ని తెలంగాణ సర్కార్ తీవ్రంగా విభేదిస్తోంది. 12 శాతం నుంచి జీఎస్టీని ఐదుశాతానికి తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నప్పటికీ, కేంద్రం ససేమిరా అంటోంది. దీంతో టీఆర్ఎస్ సర్కార్, కేంద్రంతో న్యాయపోరాటానికి రె‘ఢీ’ అవుతోంది. నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై 12శాతం జీఎస్టీ విధింపుతో మిషన్ కాకతీయ, భగీరథ పనులు ఎలా పూర్తి చేయాలో తెలియక రాష్ట్ర ప్రభుత్వం తల పట్టుకుంటోంది. 12 శాతం జీఎస్టీతో విధింపు వల్ల మిషన్ భగీరథపై దాదాపు ఆరు వేల కోట్లవరకూ అదనపు భారం పడే అవకాశాలున్నాయి. ఇక మిషన్ కాకతీయపై నాలుగు వేల కోట్లవరకు భారం పడే ఛాన్సుంది. జీఎస్టీ విధింపు వల్ల వేలకోట్ల రూపాయల భారం పడనున్న నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తప్పవని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి, సంక్షేమపథకాలపై జీఎస్టీని తగ్గించాలని అన్నిరకాలుగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తోంది. అయినా కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించలేదు. కేంద్ర వైఖరికి నిరసనగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ డుమ్మాకొట్టారు. నదిజలాలను సద్వినియోగం చేసుకునేందుకు అధికార టీఆర్ఎస్ సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిసారించింది. బడ్జెట్‌లో ఏటా 25 వేల కోట్ల రూ.లు కేవలం సాగునీటిరంగానికే కేటాయిస్తూ, ప్రాజెకులను పూర్తి చేయాలని భావిస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై గతంలో 5శాతం వ్యాట్ ఉండేదని, జీఎస్టీ వచ్చాక ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలపై కేంద్రం 18శాతం పన్నువేసిందని ఆర్థికశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలు 18 శాతం పన్నుని తగ్గించాలని కోరడం జీఎస్టీ కౌన్సిల్ స్పందించి 12శాతానికి తగ్గించింది. సాగునీటి ప్రాజెక్టులపై 12శాతం జీఎస్టీ విధించినా రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 19వేల కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. జీఎస్టీ ప్రభావం వల్ల రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై భారం పడనుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత కార్యక్రమం జీఎస్టీ అమలుకు ముందు వేగంగా సాగింది. అయిదు దశల్లో 46 వేల చెరువుల్లో పూడికతీయాలని సర్కారు నిర్ణయించింది. ఇప్పటికే రెండు దశల మిషన్ కాకతీయ పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం మూడోదశ పనులు కొనసాగుతున్నాయి. రెండు దశల్లో చెరువుల పూడికతీతపై రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం వ్యాట్‌ను మాత్రమే చెల్లించింది. తొమ్మిది వేల చెరువుల్లో ఇప్పటికే 70శాతం పనులు పూర్తయ్యాయి. మరో 30 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. జీఎస్టీ అమలుతో తొమ్మిదివేల చెరువుల్లో పూడికతీతకుగాను 1600 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక మూడోదశకింద 6వేల 150 చెరువులకు టెండర్లను ఆహ్వానించారు. జీఎస్టీ అమలుతో మిషన్ కాకతీయపైనే నాలుగు వేల కోట్ల రూపాయలు భారం పడనున్న నేపథ్యంలో సర్కారుకు నిధులు సమీకరణ పెద్ద సమస్యగా మారనుంది.


ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించే లక్ష్యంతో చేపడుతున్న మిషన్ భగీరథ పథకాన్ని ఈ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నల్లాలద్వారా ఇంటింటికీ మంచినీటి సరఫరా చేయాలని భావిస్తోంది.



మిషన్ భగీరథ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 42 వేల 853 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 26 మెయిన్ సెగ్మెంట్లు, లక్షా 44 వేల కిలో మీటర్ల దూరంవరకూ పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పైప్‌లైన్లు, ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు కావాల్సిన ఆన్‌గోయింగ్ ఇంజనీరింగ్ పనులు, యంత్రాలపై జీఎస్టీ ప్రభావం అధికంగా ఉండడంతో, ఈ డిసెంబర్ చివరినాటికల్లా ఇంటింటికీ మంచినీరు అందించడం సాధ్యమవుతుందా? అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల్ని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అయినా జీఎస్టీ ప్రభావంతో నిధులు సేకరణ కష్టంగా మారింది. ఇప్పటివరకు కేంద్రంతో స్నేహపూర్వక వైఖరిని కొనసాగించిన టీఆర్ఎస్, అభివృద్ధి, సంక్షేమపథకాలపై 12శాతం జీఎస్టీ విధించాలన్న నిర్ణయించిన తరువాత స్వరం మారింది.

వ్యక్తులకు వేరైనా దేశానికి ఒక్కటే



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనదైన శైలిలో స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతికి ఇదొక్కటే ఘనమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన వరుస ట్వీట్లు చేశారు. మన దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు. వ్యక్తులకు భిన్నమైన పర్వ దినాలు ఉండొచ్చు. కానీ జాతికి సంబంధించి ఇదొక్కటే ఘనమైన పండుగ రోజు. జైహింద్!’ అని కల్యాణ్ తన ట్విట్టర్‌లో రాశారు. దక్షిణాదిపై ఉత్తరాది పెత్తనం చెలాయిస్తోందని ఆగ్రహిస్తూ పలుమార్లు పోస్టులు పెట్టిన పవన్ స్వాతంత్ర్యదినోత్సవం ఒక్కటే జాతికి ఘనమైన పండుగ అంటూ జాతీయ భావాన్ని చాటుకోవడం గమనార్హం

పంద్రాగస్టు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగ నిరతి, నిబద్ధతతో ఎంతోమంది స్వాతంత్ర్యం కోసం పోరాడారని, వారందరి స్ఫూర్తిని మనలో నింపుకొని వారి బాటలో అందరం అనుసరిద్దామని వైఎస్ జగన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇదిలావుంటే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించనున్నారు. లోక్‌సభ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మంగళవారం నాడు ఉదయం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొంటారు.

కేవీపీ జగన్‌కు అనుకూలంగా పని చేస్తున్నారు : మంత్రి దేవినేని



విజయవాడ, మేజర్‌న్యూస్ః పోలవరంపై కాంగ్రెస్ నేత కేవీపీ ఆరోపణలను మంత్రి దేవినేని ఉమా ఖండించారు. పోలవరం నిర్మాణంపై కేవీపీ వ్యంగ్యంగా లేఖలు రాస్తున్నారని ఆరోపించారు. కేవీపీ రాజకీయ సన్యాసం తీసుకుంటాననడం విడ్డూరంగా ఉందన్నారు. కేవీపీ రెండు సార్లు రాజ్యసభకు నామినేట్ అయ్యారని, కేవీపీ ఎప్పుడైనా జనంలోకి వెళ్లి పోటీ చేశారా అని దేవినేని ఉమ ప్రశ్నించారు. రాజకీయ సన్యాసం తీసుకుంటే రాష్ట్రానికి వచ్చిన ఇబ్బందేమీ లేదని ఎద్దేవాచేశారు. కేవీపీ కాంగ్రెస్‌లో ఉండి జగన్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రాష్ట్రానికి ఏం చేశారని దేవినేని ఉమా నిలదీశారు

పూర్వవైభవం కోసం సిపిఎం కసరత్తు



- కార్మిక, ఇతర ప్రజా సంఘాల బలోపేతంపై దృష్టి ?
- మునుపటి పట్టు పెంచేందుకు సమాలోచనలు
- శ్రామిక శక్తిపైనే ప్రధాన దృష్టి
- ఇతర పార్టీల ఉచ్చులో పడకూడదని నిర్ధారణ
- సొంతంగా రాజకీయాలు శాసించే స్థాయికి ఎదగాలని వ్యూహాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తన ఆయుపట్టు అయినా శ్రామికశక్తిని పెంచుకొనే దిశగా సిపిఎం పార్టీ కసరత్తు చేస్తోంది. తద్వారా తన పూర్వవైభవం సాధ్యమని భావిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు ప్రభుత్వాలపై వైఖరిపై వామపక్షాలు గళం ఎత్తాయంటే అధికార పక్షానికి గుండెలో రైళ్లుపరిగెత్తేవి. ఈ వామపక్ష ఉద్యమాలు అధికార పీఠాలు కదిలేస్థాయిలో గత 15 ఏళ్ల కింద ఉండేది. కానీ 2004లో వై.ఎస్.అధికారంలోకి వచ్చాక వామపక్షాల బలం మరీ ముఖ్యంగా సిపిఎం పార్టీ బలహీనపడే పరిస్థితికి వచ్చింది. వామపక్ష పార్టీల అనుబంధ యూనియన్లను, వారి శక్తిని బహీనంచేసేందుకు నాడు ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆపరేషన్ లెఫ్ట్‌కు శ్రీకారం చుట్టారు. వామపక్ష పార్టీలకు ఉన్న అనుబంధ సంఘాలకు ధీటుగా కాంగ్రెస్ పార్టీ తరపున వివిధ సంఘాల రూపకల్పనకు దిగారు. ఈ రూపకల్పనలో నాడు సిపిఎం నుంచి పిఆర్‌పిలోకి ఆ తరువాత కాంగ్రెస్‌లోకి వచ్చిన ఓ నేతతో మంతనాలు జరిపిన వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆపరేషన్ లెఫ్ట్‌కు శ్రీకారం చుట్టారు. దీంతో ఆ తరువాత నెలకొన్న పరిణామాల నేపథ్యంలో సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలైన సిఐటి యుతోపాటు ఇతర ప్రజా సంఘాలు కొంత బలహీనపడ్డాయన్న అంచనాకు సిపిఎంనాయకత్వం వచ్చినట్లు సమాచారం. అన్ని వామపక్షాలకు వారి కార్మిక సంఘాలే అసలైన బలం. సిపిఎంకు కూడా తన కార్మిక సంఘమైన సిఐటియు దాని అనుబంధంగా కొనసాగుతున్న ఇరత కార్మిక సంఘాలు బలంగా ఉండేది. రానురాను ఆ శక్తికాస్త పలుచనబడినట్లు ఆ పార్టీయే అంచనాకు వచ్చినట్లు సమాచారం. దీంతో తన పూర్వవైభవం కోసం తన అనుబంధ సంఘాల బలోపేతంపై దృష్టిసారించాలని ఆ పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది.

పూర్వవైభవం కోసం కృషి...?

తన శక్తిని ఎక్కడో కోల్పోయిందో గుర్తించిన సిపిఎం నాయకత్వం దానిని తిరిగి సాధించుకొనేందుకు వీలుగా సమాలోచనలు చేస్తోంది. వివిధ పరిశ్రమలు, కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సిఐటియు తరపున పోరాటాలు ఉధృతంచేయాలని ఆ పార్టీ యోచిస్తోంది. తద్వారా తనకు పూర్వం కార్మికులపై ఉన్న పట్టును నిలుపుకోవాలని ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. దేశంలో అధికార పార్టీలకు కార్మిక సంఘాలు ఉన్నా వామపక్ష పార్టీల కార్మిక సంఘాల ఆధిపత్యమే ఎక్కువ. కానీ ఆ ప్రతిష్టక్రమంగా మసకబారుతున్న తరుణంలో తిరిగి తన శక్తిని పుంజుకొనేలా చేయాలని సిపిఎం పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఇదే తరుణంలో సిపిఎంకు అనుబంధంగా ఉన్న రైతు, రైతు కూలీ సంఘాలతోపాటు పైకి ఆ పార్టీకి అనుబంధంగా కనిపించని కుల వృత్తుల సంఘాలు, వివక్ష వ్యతిరేక పోరాట సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల ద్వారా కూడా ఆయా వర్గాల ప్రజల పక్షానపోరాడి, ఆ పోరాటాలు సిపిఎం నాయకత్వం వహించడం ద్వారా పార్టీ ప్రతిష్టను పెంపొందించాలని ఆ పార్టీ సమాలోచనలు చేస్తోంది.

కార్మికుల హక్కులపై ప్రత్యేక దృష్టి...?

ప్రపంచీకరణ వల్ల ప్రస్తుతం కార్మికులకు సంబంధించిన అనేక హక్కులు ఉనికిలో లేకుండా పోయాయని సిపిఎం నాయకత్వం భావిస్తోంది. ఈ హక్కుల ఉద్దరణతోపాటు కొత్తగా పారిశ్రామిక రంగంలో వచ్చిన మార్పుల వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు ఉండాల్సిన హక్కులపై కూడా ఆ పార్టీ నాయకత్వం అధ్యయనం చేస్తోంది. తద్వారా కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభించి ఆ పోరాటాలకు అండగా నిలబడటం ద్వారా కార్మికలోకంలో తిరిగి తన పట్టును సాధించుకోవాలని సిపిఎం సమాలోచనలు చేస్తోంది. ఇదే రీతిలో తనకు అనుబంధంగా ఉన్న అనేక ప్రజా సంఘాలను ప్రజాక్షేత్రంలోకి దించి ప్రజలపక్షాన పోరాడేలా భవిష్యత్ కార్యచరణను సిపిఎం రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఎస్పీని రక్షిస్తున్న మంత్రి కేటీఆర్

టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిరిసిల్ల రాజన్న జిల్లాలోని నేరెళ్ల దళితులపై జరిగిన దాడి ఘటనలో ఎస్పీని మంత్రి కేటీఆర్ రక్షిస్తున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. నేరెళ్ల ఘటనపై సోమవారం అఖిలపక్షంనేతలు గవర్నర్ నరసింహన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దళితుల జీవితాలకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని ఆరోపించారు. నేరెళ్ల దళితులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన వారిలో ఎస్పీ పాత్ర ఉందని, లారీని తగల బెట్టిన వారిని వదిలేసి అమయాకులను అరెస్టు చేశారన్నారు. ఈఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టేలా డీజీపీని ఆదేశించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేశామన్నారు. నేరెళ్ల ఘటనపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని, బాధితులకు పరిహారం చెల్లించి భద్రత కల్పించాలని కోరినట్లు ఉత్తమ్ వెల్లడించారు.

పార్టీ బలోపేతానికి అనుబంధ విభాగాలు కృషి చేయాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అనుబంధ విభాగాలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఆయా వర్గాల సమస్యలపై ప్రభుత్వంఅనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముందుండి పోరాడాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్‌సీ కుంతియా అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే అనుబంధ సంఘాలు అలుపెరగని పోరాటం చేయాలన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్టీ ఇంచార్జ్ కార్యదర్శి సతీష్, ఎఐసిసి కార్యదర్శి మధు యాష్కి, ఎమ్మెల్యే సంపత్ కుమార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, యువజనులు ఉద్యమించడం వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారం అయిందన్న కుంతియా, నేడు టిఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులను, యువతను పక్కన పెట్టిందన్నారు. లక్ష ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా యువతను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కార్యవర్గాలను ఏర్పాటు చేసి ప్రభుత్వంపైన పోరాడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్‌కు సూచించారు. పార్టీకి అనుబంధ సంఘాలు, డిపార్టు మెంట్లు, సెల్స్ అత్యంత కీలకమైన విభాగాలని అన్నారు.

టీచర్ పోస్టులు 8972 కాదు? 40 వేలు భర్తీ చేయాలి

సీఎం కేసీఆర్‌కు బీసీ నేత బహిరంగ లేఖ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 40వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. అన్ని వివరాలు సిద్ధంగా ఉన్నవి. టీచర్ పోస్టుల భర్తీకి టెట్ ఫలితాలు ప్రకటించగానే నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నెల రోజుల క్రితం ప్రకటించారు. ఇటీవల వారం రోజుల క్రితమే టెట్ ఫలితాలు ప్రకటించారు. కాని ఇంకా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇదిగో-అదిగో అని జాప్యం చేస్తున్నారు.

బాబు, జగన్, మోడి జోడి దేశానికి, రాష్ట్రానికి అరిష్టం

- బాబు మరో వంచనకు దిగారు
- ఎన్.రఘువీరా రెడ్డి

విజయవాడ, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ టిడిపి, ప్రతిపక్ష పార్టీ వైసీపీలు డబ్బుల సంచులు కురిపిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు ఆయన సోమవారంనాడొక ప్రకటనను విడుదల చేశారు. మతతత్వ పార్టీ బిజెపితో బాబు, జగన్‌లు జత కట్టడంతో నంద్యాల ప్రజలు ఆ ఇరుపార్టీలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఛీ ఛీ కొట్టడం తథ్యమన్నారు. ఓటర్లకు డబ్బుల వరద పారిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ఆ రెండు పార్టీలు పోటాపోటీగా వందల కోట్ల డబ్బులను పంచి పెడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి 2.400 ఓట్లు వచ్చాయన్నారు. ప్రస్తుతం ఒకాయనేమో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదుకుంటున్నామని, మరోకాయనేమో తాను అధికారంలోకి వస్తే నవరత్నాలతో సస్యశామలం చేస్తానని ప్రలోబాలకు గురి చేస్తున్నారన్నారు. ఆ ఇరువురి ప్రకటనలు కేవలం మోడి మెప్పు కోసం తప్పా వారికి రాష్ట్ర ప్రజలపై ఏ మాత్రం అభిమానం, విశ్వాసం లేదన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలం ఏమిటన్నది నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బాబు, జగన్, మోడీల జోడి దేశానికి, రాష్ట్రానికి అరిష్టమన్నారు. ఆ ముగ్గురు చేస్తున్న మోసం, ద్రోహం గురించి నంద్యాలలో పాదయాత్ర ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్పష్టంగా వివరిస్తామన్నారు. ఏది ఏమైనను ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ప్రజలే నిరూపిస్తారన్న ఆశాబావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కాపులను ప్రభావితం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరో వంచనకు దిగిందని ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు నంద్యాలలో ఉప ఎన్నికలు మరియు గత నెల 26 నుంచి ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపథ్యంలో చంద్రబాబు ఈ వంచనకు పాల్పడతున్నారని విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారంనాడు ఒక ప్రకటనను విడుదల చేశారు. మంజునాథ్ కమిషన్ నివేదిక ఏమి అయ్యిందో కమిషన్ ఎటువంటి సిపార్సులు చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. ఏ ప్రతిపాదికన



చంద్రబాబు ఇలాంటి వాగ్ధానాలు చేస్తున్నారని ప్రశ్నించారు. మంజునాథ్ కమిషన్ నివేదిక ఎప్పటిలోగా పూర్తి అవుతుందో స్పష్టం చేయాలని కోరారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చి పార్లమెంట్ ఆమోదం ద్వారా కాపులకు రాజ్యాంగ భద్రత కల్పించాల్సి ఉండగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పరిధిలో తానే కాపులకు న్యాయం చేస్తున్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మంజునాథ్ కమిషన్ నివేదిక రాకుండానే కాపులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అని చెప్పడం కాపులను మరోసారి మోసం చేయడమే అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం ఉన్న రిజర్వేషన్‌పై సిలింగ్‌ను పెంచాల్సి ఉందన్నారు.

కోమటిచెరువు పనులను పరిశీలించిన హరీష్‌రావు

సిద్ధిపేటచమేజర్‌న్యూస్ : భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు మార్నింగ్ వాక్ సమయంలో.. కోమటి చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. అభివృాఎద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గత పదిహేను రోజుల క్రితంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో బతుకమ్మ పండుగ నాటికి చెరువు కట్టను సుందరీకరించాలని ఆదేశించిన విషయం



తెలిసిందే. చెరువు కట్ట సమీపంలో పిల్లల కోసం అడ్వెంచర్ స్పోర్ట్స్, రోప్‌వేను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు హరీష్‌రావు, మహేందర్‌రెడ్డి పర్యటించారు. పందిళ్లలో 133/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వీహెచ్‌ను పరామర్శించిన కుంతియా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపీ వి.హనుమంత రావును రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ కుంతియా పరామర్శించారు. హనుమంత రావు గత రెండు రోజులుగా తీవ్రమైన జ్వరంతో అస్వస్థతకు గురయి, తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. వీహెచ్ అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకున్న కుంతియా సోమవారం ఆయన నివాసానికెళ్లి వీహెచ్‌ను పరామర్శించి, ఆరోగ్యం గురించి వాకబు చేశారు. తీవ్ర అస్వస్థత కారణంగా ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన టీ-పీసీసీ కార్యవర్గ సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. కుంతియాతో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, బొల్లు కిషన్, వీహెచ్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

జగన్‌ను మానసిక వైద్యులకు చూపించాలి : గంటా శ్రీనివాసరావు



కడప, మేజర్‌న్యూస్ః జగన్ పరిస్థితి సరిగా లేదని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌ను మానసిక వైద్యులకు చూపించాలని అన్నారు. జగన్ ఎన్నిరోజులు ప్రచారం చేసినా నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని గంటా ధీమా వ్యక్తంచేశారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గానికి చెందిన సతీష్ వేమన తానా అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. మంత్రులు గంటా ప్రత్తిపాటి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సతీష్ వేమన దంపతులను ఘనంగా సన్మానించారు

మసీదులపై మీకేం హక్కుంది?: ఒవైసీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మతపెద్ద చెప్పినంత మాత్రాన మసీదును వదులుకోవడం కుదరదని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ సంచలనత్మక వ్యాఖ్యలు చేశారు. అయోధ్య వ్యవహారంలో షియా వక్ఫ్ బోర్డు పట్టువిడుపుల దోరణిని ఆయన తప్పుపట్టారు. ఒక మౌలానా చెప్పినంత మాత్రాన ముస్లిలు ఉన్న ప్రార్థనా ప్రదేశాలను వదులుకోకూడదని ఆయన అన్నారు. అయోధ్యలోని వివాదాస్పద స్థలానికి దూరంగా ముస్లింలు ఉండే చోట మసీదు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని షియా సెంటర్ వక్ఫ్ బోర్డు ప్రకటించడాన్ని ఓవైసీ తోసిపుచ్చారు. మౌలానాలు మసీదులకు యజమానులు కాదని, ఎలాంటి మసీదుకైనా అల్లా ఒక్కరే యజమాని అని ఓవైసీ పేర్కొన్నారు. మసీదులో నమాజ్ చేయడం ఒక్కటే ముస్లింల కర్తవ్యమని, వాటిపై వారికి ఎలాంటి హక్కులు ఉండబోవని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఏదో ఒక మతపెద్ద చెప్పాడన్న కారణంతో మసీదు నిర్మాణం చేపట్టడం జరగదని ఆయన పేర్కొన్నారు. మసీదులన్నింటికి పెద్ద అల్లానే (భగవంతుడు). షియా, సున్ని, బరెల్వి, సూఫీ, దియోబంది, సలఫై, బొహ్రి ఇలా ఎన్ని బోర్డులు ఉన్నా వాటి బాధ్యత నిర్వాహణే తప్ప ఆధిపత్యం చెల్లాయించటం కాదంటూ ఒవైసీ పేర్కొన్నారు. అల్లాను, ఆయనిచ్చే తీర్పును నమ్మేవాళ్లు మాత్రమే మసీదును నిర్మిస్తారు. వాళ్ల రక్షణ కోసం అందులో నమాజ్‌లు నిర్వహిస్తారు. కానీ, వాటిపై పూర్తి హక్కు మాత్రం అల్లాదే అని స్పష్టం చేశారు.

నేతల్లో ఆత్మస్థైర్యం నింపేదెలా

- కాంగ్రెస్ హైకమాండ్‌లో అంతర్మథనం
- ఏపీ కాంగ్రెస్ దూకుడుగా వెళ్తున్నా పార్టీలో నిలవని నేతలు కార్యకర్తలు...?
- వారిలో ఆత్మస్థైర్యం నింపేదెలా అని అధిష్ఠానం సమాలోచనలు
- తెరపైకి చరిష్మ ఉన్న నేతను తెద్దామా
- ఏపీలో పార్టీ బలోపేతానికి ఏఐసిసి నాయకత్వం కసరత్తు...?
- అసాత్రలు కలిసొస్తున్నా బలపడలేని దుస్థితి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రవిభజన పాపం వెంటాడుతున్నా విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఏఐసిసి నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు ప్రజా సమస్యలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడటంలో ఏపీ కాంగ్రెస్ నాయకత్వం సమర్థవంతంగా వ్యవహరిస్తోందని ఆ పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. అయినా పార్టీలో కార్యకర్తలు, క్షేత్రస్థాయిలోని నేతలు చెలాచెదురు కావడం, పార్టీలో కాస్తోకూస్తో కొనసాగుతున్న నేతలు సైతం పక్కదార్లు వెతుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంలో అలజడి మొదలైనట్లు సమాచారం. రాష్ట్రవిభజనకు ముందే చాలా వరకు ఖాళీ అయిన ఏపీ కాంగ్రెస్ పార్టీ గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమిపాలయ్యాక ఒకొక్కరుగా ఆ పార్టీ నుంచి బయటకు వస్తున్న విషయం తెలిసిందే. మున్ముందు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీలోకి వలసలు కొనసాగవచ్చున్న సమాచారమున్న ఏఐసిసి నాయకత్వం ఇకపై వాటిని అడ్డుకోవాలని సమాలోచనలు చేస్తోంది. పార్టీ నుంచి వలసలు కొనసాగకుండా అడ్డుకట్టవేసి పార్టీలో కొనసాగేలా నేతల్లో, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఏ చర్యలు తీసుకొంటే బాగుంటుందన్న సమాలోచనలు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలో మొదలైనట్లు సమాచారం. ఇతర పార్టీలోకి తమ పార్టీ నేతలు వెళ్లడానికి గల కారణాలలో రాష్ట విభజన ఒకటైతే పార్టీని నడిపించేందుకు చరిష్మ ఉన్న నేత లేకపోవడం మరోకారణమని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఆ దిశగా పార్టీ హైకమాండ్ నిర్ణయాలు తీసుకొంటే తిరిగి ఏపీలో పార్టీ పుంజుకొంటోందని వారు చెబుతున్నారు. పార్టీలోని నేతల అభిప్రాయాలు తీసుకొంటున్న కాంగ్రెస్ అధిష్ఠానం ఏపీలో పార్టీ బలోపేతానికి ఏలాంటి చర్యలు తీసుకోవాలి అన్న దానిపై అంతర్మథనం పడుతున్నట్లు తెలుస్తోంది.



అధికారం ఇక కలేనా...?

ఒకప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలలో తిరుగులేని ఆధిపత్యంతో అధికారం చలాయించిన కాంగ్రెస్ పార్టీ క్రమ క్రమంగా వివిధ రాష్ట్రాలలో నేడు ఉనికిని చాటుకోలేని దుస్థితికి చేరుకొంది. తమిళనాడు, బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటోంది. పరిమిత సీట్లకు పరిమితం అవడం తప్పా ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న పరిణామాల వల్ల ఇక్కడ కూడా ఇక అధికారం శాశ్వతంగా దూరం అవుతామా అన్న ఆందోళన ఏఐసిసి నాయకత్వంలో నెలకొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచిన సమయంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్ వెంట నిలిచారు. 2004, 2009లో కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అందించిన మెజార్టీ ఎంపీలు కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. అయితే రాష్ట్ర విభజన నిర్ణయంతో అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ నష్టపోయింది. మెజార్టీ ఎంపీ సీట్లు ఇతర పార్టీలు సాధించుకొన్నాయి. దీంతో రానున్న కాలంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఇక పార్టీకి పునాదులు ఏమేర ఉంటాయి అన్న ఆందోళన కాంగ్రెస్ హైకమాండ్‌లో నెలకొంది. మున్ముందు ఈ రాష్ట్రంలో ఇక పార్టీకి అధికారం కలేనని ఆయా పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. ఇదే అందోళన ఏఐసిసిలోనూ ఉందని ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రక్షాళనయే మార్గమా...?

రాష్ట్రవిభజన అనంతరం సార్వత్రిక ఎన్నికలకు ముందే విభజిత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నూతల అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్యను మార్చిన కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన స్థానంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డిని నియమించింది. అయితే ఏపీలో మాత్రం పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఎన్.రఘువీరారెడ్డినే కాంగ్రెస్ అధిష్ఠానం ఇంకా కొనసాగిస్తోంది. ఆయన పనితీరుపై సంతృప్తిగా ఉన్న ఏఐసిసి నాయకత్వం పార్టీ నుంచి నేతలు, కార్యకర్తలు చేజారడంపై ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ నేతలు, కార్యకర్తలలో ఆత్మస్థైర్యం నింపేలా నాయకత్వ మార్పు చేయాలని, పార్టీలో పూర్తిస్థాయి ప్రక్షాళన చేయాలన్న దిశగా ఏఐసిసి నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం.

జెండా పండుగకు తిరుపతి సిద్ధం



(తిరుపతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఏడు పదుల జెండా పండుగకు ఏడు కొండల చెంత ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. రాష్ట్ర స్థాయి వేడుకలకు

- ఏర్పాట్లను పర్యవేక్షించిన జీఏడీ కార్యదర్శి శ్రీకాంత్
- పూర్తి స్థాయిలో పరేడ్‌కు సన్నద్ధమైన పోలీస్ యంత్రాంగం

ఆతిథ్యమిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమైంది. శనివారం ఆంధ్రప్రదేశ్ సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, చిత్తూరు జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ప్రొటోకాల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ అశోక్‌బాబు ఏర్పాట్లను పరిశీలించారు. సాయత్రం జీఏడీ కార్యదర్శి శ్రీకాంత్ సాయత్రం అధికారులతో అంతర్గతంగా సమీక్షించారు. చిత్తూరు కలెక్టర్ ప్రద్యుమ్న, ఏపీఎస్పీ ఐజీ మీనా, అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్‌రావు, ఏపీఎస్పీ డీఐజీ విజయకుమార్, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, జేసీ గిరీషా, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరికిరణ్, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, జేసీ 2 చంద్రమౌళి ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్యాలరీల్లో 5,580 మందికి వీలుగా సీట్లు కేటాయించారు. వీటిలో 2,160 వీవీఐపీలు, వీఐపీలకు నిర్దేశించగా, 3,420 విద్యార్థులు, సాధారణ ప్రజానీకానికి కేటాయించారు. ఎ1, ఎ2, బి1, బి2 గ్యాలరీలను వీవీఐపీలు, వీఐపీలకు కేటాయించారు. ముఖ్యమంత్రి వేదిక వద్ద ఏర్పాట్ల బాధ్యతను చిత్తూరు డ్వామా పీడీ కూర్మనాథ్‌కు అప్పగించారు. వీఐపీ గ్యాలరీ బాధ్యతలు డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాశ్‌రెడ్డికి కేటాయించారు. పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు ఆదివారం రాత్రికల్లా పూర్తి కావాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న యంత్రాంగాన్ని ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల నమూనా ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ పరేడ్గను ఏపీఎస్పీ ఐజీ మీనా పర్యవేక్షించారు. పోలీస్ శాఖతో పాటు ఎన్‌సీసీ, సైనిక్‌స్కూలు, రెడ్డక్రాస్ సొసైటీ, స్కౌట్, మాజీ సైనికులు ఎలాంటి తడబాటు లేకుండా కవాతు నిర్వహించారు.

ఉప ఎన్నికల్లో ‘ఉద్యోగి’ ఓటు కీలకం

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నంద్యాల ప్రత్యేక శ్రేణి పురపాలకం కావడంతో ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారు. దాంతో ప్రతిష్ఠాత్మకంగా మారిన ఉప ఎన్నికల్లో ‘ఉద్యోగి’ ఓటు కీలకంగా మారింది. నంద్యాల డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు నంద్యాల పట్టణంలోనే నివాసం ఉంటున్నారు. విద్య, మెద్య తదితర అవసరాల కోసం పక్క ప్రాంతాల్లో పని చేస్తున్నా ఉండేది ఇక్కడే. దాంతో వేలాది ఓట్లు ఈ వర్గంలో ఉన్నాయి. ప్రస్తుతం వీరి ఓట్లు పొందేందుకు ప్రధాన పార్టీలు తమ ప్రయత్నాలను గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారు. నంద్యాల పట్టణంలో అధిక సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతోపాటు బ్యాంకులు, జీవిత బీమా సంస్థల ఉద్యోగులు, రైల్వే, పోలీసు, విద్యుత్తు తదితర కార్పొరేషన్ ఉద్యోగులు ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ తదితర డివిజన్ కార్యాలయాలతోపాటు పురపాలక తదితర పెద్ద శాఖల కార్యాలయాలు ఉన్నాయి. పట్టణంలో 58 ప్రభుత్వ శాఖలతోపాటు 30 బ్యాంకులు, వాటి అనుబంధ శాఖలు 60 వరకు ఉన్నాయి. అలాగే తపాలా శాఖ కార్యాలయాలున్నాయి. వీటిల్లో వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారు. పట్టణం చుట్టుపక్కల 60 కి.మీ. పరిధిలో ఉద్యోగం చేస్తున్నవారు కూడా నంద్యాలలోనే ఉంటున్నారు. 3 వేల మంది వరకు ఉపాధ్యాయులు రోజూ నుంచే వివిధ గ్రామాలు, పట్టణాల్లోని పాఠశాలలకు వెళ్లి వస్తుంటారు. ఇలా 10 వేలకుపైగా ఉద్యోగ కుటుంబాలు ఇక్కడ నివసిస్తుండటంతో వీరి ఓట్లపై తెదేపా, వైకాపాలు ద ష్టి సారించాయి. ఒక్కొక్క ఇంట్లో కనిష్టంగా రెండు నుంచి మూడు ఓట్లు కచ్చితంగా ఉండటంతో మొత్తం మీద ఈ కుటంబాలకు చెందిన 30 వేల ఓట్లు ప్రస్తుత ఉప ఎన్నికల్లో కీలకం కానున్నాయి.

ఉద్యోగుల జాబితా...


ఉద్యోగులు, వారి కుటుంబాల ఓట్లు పొందేందుకు ఏ చిన్న అవకాశాన్ని కూడా తెదేపా, వైకాపాలు వదులుకోవడం లేదు. ఇందుకు వారం రోజుల క్రితం కొంత మంది ఎన్జీవో నాయకులతో ఒక పార్టీ చర్చించింది. ఉద్యోగుల జాబితాను తీసుకుని వారి ఫోను నెంబరులను తీసుకుని ఆ మేరకు తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. మరో పార్టీకి చెందిన చోటా నాయకులు సామాజిక వర్గాల వారీగా అధికారులు, ఉద్యోగుల జాబితాను తీసుకుని వారిని నేరుగా కలుస్తున్నారు. సామాజిక వర్గం పెద్దలను వెంట తీసుకెళ్లి వారి మద్దతు కోరుతున్నారు. గతంలో తమకున్న పరిచయాలను గుర్తు చేసుకుని నేరుగా కలవడం, సన్నిహితులను పంపించడం చేస్తూ మద్దుతు కూడగడుతున్నారు. ఒక ప్రధాన పార్టీ అభ్యర్థి 10 రోజుల క్రితం రాత్రివేళలో ఒక సామాజిక వర్గానికి చెందిన అధికారి ఇంటికి వెళ్లి చర్చలు జరిపి తమ పార్టీకి అనుకూలంగా మార్చుకున్నారు. ఇరు పార్టీల్లో ఉద్యోగుల ఓట్లు పొందడానికి ప్రత్యేక విభాగాలు ఏర్పాటయ్యాయి. వీరు గత వారం రోజులుగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లను పొందడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.

విభాగాల వారీగా ఓట్లు...

పట్టణంలో ఎన్జీవోలు 800, నాలుగో తరగతి ఉద్యోగులు 400, గెజిటెడ్డ ఉద్యోగులు 200, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఒప్పంద బోధనా ఉద్యోగులు 3 వేల మంది, పోలీసు, హోంగార్డులు తదితరులు 600, రైల్వే అధికారులు, వివిధ విభాగం ఉద్యోగులు 600, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 1000, విద్యుత్తు అధికారులు, ఉద్యోగులు 400, తపాలా ఉద్యోగులు 100, బీమా సంస్థల ఉద్యోగులు 100, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 300, టెలికాం ఉద్యోగులు 400 వరకు ఉన్నారు. మొత్తం 2,18,858 మంది ఓటర్లలో 10 వేలకుపైగా వేతన జీవులు ఉండగా, వీరిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యుల ఓట్లు వారికన్న రెట్టింపు స్థాయిలో ఉండటంతో ఉప ఎన్నికల్లో వీరి ప్త్రా కీలకంగా మారింది.

ఎవరి ప్రచారం వారిది...

ఉద్యోగుల్లో కొంత మంది గుట్టుచప్పుడు కాకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. బయట పడితే ఇబ్బందులు తప్పవని తెలుసుకున్న వీరు తమ కార్యక్రమాలను నిశబ్ధంగా కానిస్తున్నారు. తమకు నచ్చిన పార్టీకి తమ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను అందిస్తున్నారు. ఆ తర్వాత వివరాలను బట్టీ ప్రధాన పార్టీలు ఉద్యోగులతో నేరుగాకాని, ఫోన్‌ల ద్వారాగాని మాటామంతి కలువుతున్నారు. క్రితం ఎన్నికల్లో కూడా కొంత మంది ఉద్యోగులు ప్రధాన పార్టీలకు మద్దతుగా పని చేయడంతోపాటు కొంత మంది సస్పెండ్గకు గురయ్యారు. గతంలోలాగా ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ ఉండే అవకాశం లేదు.



సాధారణం ఎన్నికల్లోనైతే ఇతర ప్రాంతాలకు విధులకు వెళ్లాల్సి రావడంతో తమ ఓట్లను తపాలా బ్యాలెట్ ద్వారా అందించేవారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో నంద్యాల డివిజన్‌కు చెందిన ఉద్యోగులను ఎన్నికల విధుల్లో నియమించడం లేదు. ఈ నెల 23న ప్రభుత్వ కార్యాలయాలతోపాటు మిగతా అన్ని సంస్థలకు సెలవు దినంగా ఇప్పటికే ప్రకటించారు. ఉద్యోగులకు అటు సెలవుతోపాటు విధులు ఏమీ లేకపోవడంతో ఓటింగ్‌కు మరింత దగ్గర కానున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున్న తెదేపా, వైకాపాలు ఉద్యోగుల ఓట్లపై గురిపెట్టాయి.

గతంలోని కొసమెరుపులు...

2009లో నంద్యాల పురపాలకకు చెందిన ఉద్యోగి ఒకరు పొదుపు మహిళలను అప్పటి అధికార పార్టీకి మద్దతుగా వారి ప్రచార సభలకు తీసుకుపోతున్న విషయం వెలుగులోకి రావడంతో సస్పెండ్గ అయ్యారు.

2014 ఎన్నికల్లో కర్నూలు డీఏవో శాఖ అధికారి ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరించడంతో సస్పెండ్గ చేశారు.

2014 ఎన్నికల్లో నంద్యాల కేంద్రంగా విద్యాధికారి ఒకరు ఒక పార్టీకి అనుకూలంగా తమ కింద ఉన్న ఉపాధ్యాయులపై ఒత్తిడి చేసి బ్యాలెట్ ఓట్లను 200కుపైగా సేకరించిన విషయం వెలుగు చూసింది.

ఆర్టీసీ అల్ట్రాకు జాతీయ పురస్కారం



అమరావతి, మేజర్‌న్యూస్ః ఏపీఎస్ ఆర్టీసీకి జాతీ య స్థాయి పురస్కారం లభించింది. ఢిల్లీలో నిర్వ హించిన కార్య క్రమంలో సంస్థ ఎండీ మాల కొండయ్య అవార్డు కింద రూ. 2.50 లక్షల నగదు, ట్రోఫీని అందుకున్నారు. ప్రజారవాణాలో నూతన ఆవిష్కరణలు అనే అంశంపై ఏపీఎస్ ఆర్టీయూ అంతర్జాతీయ ప్రదర్శన, సదస్సు ఢిల్లీ లో నిర్వహించింది. మొత్తం 5 విభాగాల్లో పురస్కా రాలు ఇవ్వగా బ్రాండింగ్, మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ విభాగాల్లో ఏపీఎస్ ఆర్టీసీ ప్రతిభ కనబరిచింది. గత ఏడాది ఈ సంస్థ ప్రవేశపెట్టిన అల్ట్రా డీలక్స్ బస్సులకు సీటును వెనక్కి వంచుకొనే అవకాశం ఉంది. దీంతో ప్రయాణికుల నుంచి ఈ బస్సులకు మంచి ఆదరణ లభించింది.

మత మార్పిడికి పాల్పడిన వారిని దళితులుగా గుర్తించరాదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మతమార్పిడికి పాల్పడిన వార్ని దళితులుగా గుర్తించి రిజర్వేషన్లు కల్పించరాదని రాష్ట్ర బీజేపీ నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కోరారు. సోమవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములును కలిసి కొలన్ శంకర్‌రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. మతమార్పిడికి పాల్పడినవారు దళితులుగా రిజర్వేషన్లను పొందడం వల్ల నిజమైన దళితులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు గతంలో కేటాయించిన భూముల్ని వారికే చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శంకర్‌రెడ్డి వినతి పత్రంపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుని నియమితుడైన రాముల్ని, శంకర్‌రెడ్డి శాలువ కప్పి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గడ్డం తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పాలనలో దళితులకు రక్షణ కరువు : చాడా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేరెళ్ల ఘటన జరిగిన నెల తర్వాత మంత్రి కేటీఆర్ వెళ్లడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీఆర్ఎస్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయిన కేటీఆర్‌కు బాధితులను పరామర్శించడానికి సమయం దొరుకలేదా? అని ప్రశ్నించారు. ఈ ఘటనకు బాద్యులైన వారిపై ఎస్పీపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో వందశాతం ఇసుక మాఫియా నడుస్తోందని చాడా వెంకటరెడ్డి ఆరోపించారు.

కార్మికులకిచ్చిన హామీల నిలబెట్టుకోవాలి : సింగరేణి కార్మికులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సింగరేణిలో కనీస వేతనం లేకుండా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేస్తామన్న ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోవాలని కార్మికసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, ప్రతి కార్మికుడికి రెండు ఓట్లు కల్పించాలన్నారు. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలపై సోమవారం శివం రోడ్, ఏటీఐలో కార్మిక సంఘాలతో సింగరేణి యాజమాన్యం చర్చలు నిర్వహించింది. ఒకవైపు సింగరేణి కార్మికసంఘాలతో యజమాన్యం చర్చలు జరుపుతుండగానే, కాంట్రాక్టు కార్మికులు ఒక్కసారిగా నినాదాలు చేస్తూ హాల్ లోకి దూసుకొచ్చారు. సమావేశ మందిరంలో బైఠాయించి యజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

డ్రగ్స్ కేసులో పెద్ద తలకాయల హస్తం

మాజీమంత్రి దానం నాగేందర్



హైదరాబాద్ , మేజర్‌న్యూస్: డ్రగ్స్ కేసుపై ఎక్సైజ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సిట్ బృందం ఎంత హడావిడి చేశారో అంతగా త్వరగా నీరుగార్చారని మాజీ మంత్రి దానం నాగేందర్ ఆరోపించారు. నగరంలో ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం దానం నాగేందర్ మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ కేసులో పెద్ద తలకాయల హస్తముందన్నారు. డ్రగ్స్ కేసులో అసలు మూలాలను వెతికి పట్టుకోవడంలో ఎక్సైజ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ విఫలమయ్యారని ఆయన అన్నారు. డ్రగ్స్‌కేసులో దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. నగరంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న పబ్ కల్చర్ కూడా డ్రగ్స్ వ్యాప్తి ఒక కారణమని నాగేందర్ అన్నారు.


18న వైజాగ్‌లో జాతీయ విద్యుత్ సదస్సు



అమరావతి, మేజర్‌న్యూస్ః విద్యుత్ ఆదాపై జాతీయ స్థాయి సదస్సుకు విశాఖపట్టణం వేదిక కానుంది. 2018-2019 కాలంలో దేశ వ్యాప్తంగా లక్షా ముప్పై రెండు వేల యూనిట్ల విద్యుత్ ఆదా చేయటానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ నెల 18వ తేదీన జరిగే సదస్సులో నిర్ణయిస్తారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖలోని ఎనర్జీ ఎఫిసియన్సీ బ్యూరో(బీఈఈ) నిర్వహించే ఈ కార్యక్రమంలో 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు హాజరవుతారు. విద్యుత్ సమర్ధవంత వినియోగం ద్వారా ఏటా రూ.53 వేల కోట్ల వరకు ఆదా చేసుకోవచ్చని ఏపీ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ సీఈవో చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. ఎల్ఈడీ బల్బుల వాడకం, వ్యవసాయ రంగంలో సమర్ద యాజమాన్యం, ఉజాలా, పారిశ్రామిక రంగంలో మెరుగైన పద్ధతుల అమలు, భవన నిర్మాణంలో ప్రమాణాలను పాటించటం, నాణ్యమైన విద్యుత్ పరికరాల వాడకం వంటి వాటి ఫలితంగా విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చునని తెలిపారు.

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే

వైసీపీ నేత పార్థసారధి



నంద్యాల, మేజర్‌న్యూస్ః సీఎం చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధాలేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పార్థసారథి మండిపడ్డారు. ఎన్నికలు రాగానే హామీలివ్వడం అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం చంద్రబాబు నైజం అని విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రజకులను ఎస్సీల్లో, వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అసత్యపు హామీలతో చంద్రబాబు బలహీన వర్గాల కాళ్లు విరగొడుతున్నారని వాపోయారు. బలహీన వర్గాల కోసం రూ.10 వేల కోట్ల సబ్‌ప్లాన్ ఏమైందని, ఈ మూడున్నరేళ్లలో అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. రజకులను ఎస్సీల్లో చేర్చాలని ఇప్పటికే మా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి హోంమంత్రి రాజ్‌నాథ్‌ను కలిశారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో బంగారం తాకట్టు పెట్టినా రైతులకు రుణాలు ఇవ్వని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

వై.ఎస్.సీఎం కాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ : కేవీపీకి బుద్దా వెంకన్న లేఖ



విజయవాడ, మేజర్‌న్యూస్ః వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి కాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావుకు టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారంనాడు కేవీపీకి ఓ లేఖ రాశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం కాకముందు కేవీపీ ఆర్థిక పరిస్థితి ఏమిటని లేఖలో ప్రశ్నించారు. ఇప్పుడు వేల కోట్లు ఎలా సంపాదించారని ఆయన నిలదీశారు. జగన్ కేసులో సీబీఐ విచారణలో పలువురు కేవీపీ పేరు ప్రస్తావించారని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కేవీపీ పెద్దకుమారుడు ఢిల్లీలో ఉంటున్న ఇంటిఅద్దె నెలకు రూ.4.5 లక్షలని, కేవీపీ రెండో కుమారుడు దుబాయ్‌లో వ్యాపారం పేరుతో రూ.400 కోట్ల పెట్టుబడులు పెట్టి నష్టపోయింది వాస్తవం కాదా అని మరోసారి ప్రశ్నించారు.

సంపాదకీయం
editpage@suryaa.com

“ఈ పర్యటనలో భారత జట్టులో కొందరు సభ్యులు వ్యక్తిగతంగా విశేషంగా రాణించారు. వారిలో ముందుగా చెప్పుకోవలసింది ఓపెనర్ శిఖర్ ధావన్ గురించి. ఈ సీరీస్‌కు తొలుత ఎంపిక చేసిన జట్టులో శిఖర్ ధావన్‌కు చోటు దక్కలేదు. కాని ముందు ఎంపిక చేసిన ఓపెనర్ మురళీ విజయ్ గాయంతో తప్పుకోవలసి రావడంతో చివరి క్షణంలో ధావన్‌కు అవకాశం లభించింది. వాస్తవానికి జట్టులో ముందు చోటు దొరకనందున ధావన్ కుటుంబంతో విహార యాత్రకు వెళ్లాలనుకున్నాడు. కాని అతను తన విహార యాత్రను రద్దు చేసుకుని జట్టులో చేరాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మొదటి టెస్ట్‌లోను, మూడవ టెస్ట్‌లోను అతను సెంచరీలు స్కోర్ చేశాడు. ‘మిస్టర్ డిపెండబుల్’గా గణుతికెక్కిన రాహుల్ ద్రవిడ్ వారసునిగా ‘మిస్టర్ కన్‌సిస్టెంట్’గా రాణిస్తున్న చెతేశ్వర్ పుజారా కూడా రెండు శతకాలు నమోదు చేశాడు. కెప్టెన్ విరాట్ కోహ్లీ, అజింక్య రహానె కూడా చెరి ఒక శతకం సాధించారు. వారందరి కన్నా హార్దిక్ పాండ్యా రూపంలో ఈ సీరీస్ నుంచి భారత్‌కు ఒక ఆణిముత్యం లభించింది. ఆల్ రౌండర్ హార్దిక్ అధికంగా పరుగులు స్కోర్ చేయడమే కాకుండా వికెట్లు తీసి తన సత్తా చాటాడు. అతను ప్రథమ శ్రేణి క్రికెట్‌లో తన తొలి సెంచరీని తాజా టెస్ట్‌లో స్కోర్ చేశాడు. టెస్ట్ జట్టులోకి ఈమధ్యే ప్రవేశించిన స్పిన్నర్ కులదీప్ యాదవ్ బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లో దిగువ శ్రేణిలో చెప్పుకోదగిన రీతిలో రాణించాడు.”

టీమ్ ఇండియా కొత్త చరిత్ర

భారత క్రికెట్ జట్టు జైత్ర యాత్ర అనూహ్య రీతిలో సాగిపోతోంది. ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో అగ్ర స్థానంలో ఉన్న టీమ్ ఇండియా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. తాజాగా శ్రీలంకలో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సీరీస్‌ను విరాట్ కోహ్లీ సారథ్యంలోని భారత జట్టు క్లీన్ స్వీప్ చేసింది. ఈ విజయంతో జట్టు తన నంబర్ వన్ స్థానాన్ని సుదృఢం చేసుకుంది. సోమవారం కాండీలోని పల్లెకెలెలో ముగిసిన మూడవ, అంతిమ టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు ఇన్నింగ్స్ 171 పరుగుల ఆధిక్యంతో శ్రీలంకను చిత్తు చేసింది. శ్రీలంకలో ఆ దేశంపై భారత్ చారిత్రక స్థాయిలో 3-0 క్లీన్ స్వీప్ నమోదు చేసింది. ఇది భారత్‌కు వరుసగా ఎనిమిదవ సీరీస్ విజయం. ఈ సీరీస్ విజయ పరంపరకు రెండు సంవత్సరాల క్రితం శ్రీలంకలోనే నాంది పడడం గమనార్హం. 2015లో శ్రీలంకలో పర్యటించినప్పుడు టీమ్ ఇండియా 2-1తో సీరీస్ గెలుచుకున్నది. తాజా సీరీస్ శ్రీలంక జట్టు అన్ని విషయాలలోను కోహ్లీ సేనకు ఏమాత్రం సాటి రాలేకపోయింది. శ్రీలంక జట్టు సభ్యులలో టెస్ట్ మ్యాచ్ అనుభవం ఉన్నవారు చాలా తక్కువ మందే. అంత మాత్రాన భారత జట్టు విజయాన్ని తీసిపారేయరాదు. ఈ పర్యటనలో భారత జట్టులో కొందరు సభ్యులు వ్యక్తిగతంగా విశేషంగా రాణించారు. వారిలో ముందుగా చెప్పుకోవలసింది ఓపెనర్ శిఖర్ ధావన్ గురించి. ఈ సీరీస్‌కు తొలుత ఎంపిక చేసిన జట్టులో శిఖర్ ధావన్‌కు చోటు దక్కలేదు. కాని ముందు ఎంపిక చేసిన ఓపెనర్ మురళీ విజయ్ గాయంతో తప్పుకోవలసి రావడంతో చివరి క్షణంలో ధావన్‌కు అవకాశం లభించింది. వాస్తవానికి జట్టులో ముందు చోటు దొరకనందున ధావన్ కుటుంబంతో విహార యాత్రకు వెళ్లాలనుకున్నాడు. కాని అతను తన విహార యాత్రను రద్దు చేసుకుని జట్టులో చేరాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మొదటి టెస్ట్‌లోను, మూడవ టెస్ట్‌లోను అతను సెంచరీలు స్కోర్ చేశాడు. ‘మిస్టర్ డిపెండబుల్’గా గణుతికెక్కిన రాహుల్ ద్రవిడ్ వారసునిగా ‘మిస్టర్ కన్‌సిస్టెంట్’గా రాణిస్తున్న చెతేశ్వర్ పుజారా కూడా రెండు శతకాలు నమోదు చేశాడు. కెప్టెన్ విరాట్ కోహ్లీ, అజింక్య రహానె కూడా చెరి ఒక శతకం సాధించారు. వారందరి కన్నా హార్దిక్ పాండ్యా రూపంలో ఈ సీరీస్ నుంచి భారత్‌కు ఒక ఆణిముత్యం లభించింది. ఆల్ రౌండర్ హార్దిక్ అధికంగా పరుగులు స్కోర్ చేయడమే కాకుండా వికెట్లు తీసి తన సత్తా చాటాడు. అతను ప్రథమ శ్రేణి క్రికెట్‌లో తన తొలి సెంచరీని తాజా టెస్ట్‌లో స్కోర్ చేశాడు. టెస్ట్ జట్టులోకి ఈమధ్యే ప్రవేశించిన స్పిన్నర్ కులదీప్ యాదవ్ బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లో దిగువ శ్రేణిలో చెప్పుకోదగిన రీతిలో రాణించాడు. కెప్టెన్ విరాట్ కోహ్లీ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 85 ఏళ్ల తన టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా పరాయి గడ్డపై టెస్ట్ సీరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఫలితంగా కోహ్లీ సేన టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక పేజీని సువర్ణాక్షరాలతో లిఖించింది.


ప్రస్తుతం శ్రీలంకలో పర్యటిస్తున్న భారత జట్టు వరుసగా మూడు టెస్ట్ మ్యాచ్‌లలో గెలుపొందింది. చివరి టెస్టులోనూ ఇన్నింగ్స్ 171 పరుగుల ఆధిక్యంతో శ్రీలంకను చిత్తు చేసింది. 85 ఏళ్ల తన టెస్ట్ చరిత్రలో విదేశాల్లో భారత్ తొలిసారి టెస్టు సీరీస్‌ను క్లీన్ స్వీప్ చేసినందుకు టీమిండియా అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు సాధ్యంకాని దానిని కోహ్లీ చేసి చూపించాడు. అతను విదేశీ గడ్డపై సీరీస్‌ను నెగ్గడమే కాక ఆతిథ్య జట్టును వైట్ వాష్ చేసిన ఘనత సాధించాడు. భారత జట్టుకు సారథ్యం వహించిన హేమాహేమీలు అనదగిన ఆటగాళ్లకు సాధ్యం కాని రికార్డును కోహ్లీ అందుకుని తానేమిటో మరొక మారు నిరూపించాడు. కాగా, శ్రీలంకతో ఐదు వన్‌డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా తొలి వన్‌డే మ్యాచ్ ఈ నెల 20న దంబుల్లాలో జరగనున్నది.

1700లో బ్రిటీష్ వారు క్రికెట్ ఆటను భారత్‌కు తీసుకొనివచ్చారు. 1721లో మొదటి క్రికెట్ మ్యాచ్‌ను ఇక్కడ నిర్వహించారు. 1848లో అప్పటి బొంబాయిలో పార్సీ కమ్యూనిటీ ఓరియెంటల్ క్లబ్‌ను స్థాపించారు. అదే భారతీయులు స్థాపించిన తొలి క్రికెట్ క్లబ్. 1877లో యూరోపియన్లు పార్సీలకు క్రికెట్ మ్యాచ్ ఆడడానికి పిలిచారు. 1912 నాటికి పార్సీలు, హిందువులు, ముస్లిములు, యూరోపియన్లు ప్రతి ఏడాది క్రికెట్ ఆడేవారు. 1900 దశకంలో కొందరు భారతీయులు ఇంగ్లీష్ క్రికెట్ టీమ్‌లో ఆడటానికి ఇంగ్లాండ్ వెళ్లారు. వారిలో ముఖ్యులు రంజిత్ సింహ్ జీ, దులీప్ సింహ్ జీ. వారి పేర్లపై ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ ట్రోఫీలు నిర్వహిస్తున్నారు. 1911లో భారత జట్టు తొలి అధికారిక పర్యటన ఇంగ్లాండ్‌లో జరిపింది. కాని ఇంగ్లీష్ క్రికెట్ టీమ్‌తో కాకుండా ఇంగ్లాండ్‌లోని టీమ్‌లతో ఆడినది. 1926లో ఇంపీరియల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)లో భారతదేశానికి ఆహ్వానం వచ్చింది. 1932లో తొలిసారిగా అధికారిక టెస్ట్ మ్యాచ్ కల్నల్ కఠారి కనకయ్య (సి.కె.) నాయుడు నేతృత్వంలో ఇంగ్లాండ్‌తో ఆడింది. తొలి టెస్ట్ మ్యాచ్ ఆడుతూ భారత జట్టు బలంగా లేకపోవడం వల్ల 158 పరుగులకే కుప్పకూలింది. 1930, 1940 దశకాలలో భారత జట్టు శక్తివంచన లేకుండా కృషి చేసింది. కాని విజయం సాధించలేకపోయింది. టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌కు తొలి విజయం 1952లో ఇంగ్లాండ్‌పై చెన్నైలో లభించింది. ఆ తదుపరి సంవత్సరం పాకిస్తాన్‌పై భారత్ తొలి సీరీస్ విజయం సాధించింది. 1950 దశాబ్దిలో భారత జట్టు మంచి పురోగతి సాధించింది. 1956లో న్యూజీలాండ్‌పై కూడా సీరీస్ విజయం సాధించింది. కాని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లపై దశాబ్దం వరకు కూడా విజయం సాధించలేక పోయింది.

టెస్ట్ క్రికెట్‌లో క్రమంగా అగ్ర స్థానానికి చేరుకున్న భారత్ వన్‌డే, టి20 క్రికెట్ ఫార్మాట్‌లలో కూడా విశేషంగా రాణించింది. 1983లో ప్రపంచ కప్ వన్‌డే చాంపియన్‌షిప్‌ను తొలిసారి సాధించిన భారత్ ఆ తరువాత 2011లో మలి సారి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్నది. టి20 క్రికెట్‌లో కూడా ప్రపంచ కప్‌ను భారత్ ఒకసారి గెలుచుకున్నది. అయితే, పూర్వపు జట్టు సారథుల కన్నా విరాట్ కోహ్లీ సారథిగా నిలకడగా జట్టుకు విజయాలు సాధిస్తున్నాడు. అతను బ్యాట్స్‌మన్‌గా కూడా విశేషంగా రాణిస్తున్నాడు. భారత జట్టుకు తదుపరి దక్షిణాఫ్రికాలో కీలక పరీక్ష ఎదురుకానున్నది. అక్కడా జట్టు విజయాలు నమోదు చేస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

చారిత్రక బాధ్యతలో తెలంగాణ తొలి బీసీ కమిషన్

డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



- తెలంగాణలో అభివృద్ధిలో వెనుకబడ్డ బడుగులు
- సామాజిక న్యాయ స్ఫూర్తితో ముందుకు పోతున్న ప్రభుత్వం
- రాష్ట్ర జనాభాలో 52 శాతం బీసీలే
- బడుగుల అభివృద్ధితోనే బంగారు తెలంగాణ
- గాంధీజీ స్ఫూర్తిగా చేనేత అభివృద్ధి

PONDICHERRY BACKWARD CLASSES AND MINORITIES DEVELOPMENT CORPORATION LTD
GROWTH WITH SOCIAL JUSTICE
PBCMDC
GOVT. OF PONDICHERRY
A GOVT. OF PONDICHERRY UNDERTAKING


తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాలుగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోక అభివృద్ధికి దూరంగా నెట్టివేయబడ్డ వెనకబడిన సామాజిక కులాలు ఎన్నో ఉన్నాయి. అభివృద్ధి చెందని కులాలు ఇప్పటికీ ఆందోళనాకరమైన జీవితాలను గడుపుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సంచార, అత్యంత వెనకబడిన కులాలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇవాళ ఈ వర్గాల జీవన ప్రమాణాలలో మెరుగుదల తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై పడింది. పద్నాలుగేండ్లు అలుపెరుగకుండా పోరాటం చేసి సాధించిన ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేడు ముఖ్యమంత్రిగా, ప్రభుత్వాధినేతగా తెలంగాణ సమాజ పునర్‌నిర్మాణం కోసం అదే పోరాట పంథాలో నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో 52 శాతం జనాభా కలిగిన బీసీల జీవితాల్లో మార్పు తీసుకురాకుండా, ఆ వర్గాలు అభివృద్ధి చెందకుండా సమ సమాజ నిర్మాణం సాధ్యం కాదు. అందువల్ల మెజారిటీ జనాభా అయిన బీసీల జీవితాలను వాస్తవంగా లెక్కగట్టి శాస్త్రీయంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావించింది. సామాజిక న్యాయస్ఫూర్తితో ముందుకు వచ్చింది.

ఈ నేపథ్యంలోనే తెలంగాణ తొలి బీసీ కమిషన్‌ను పునరుద్ధరించారు. ఛైర్మన్, సభ్యులుగా సామాజిక ఉద్యమకారులైన బి.ఎస్.రాములు, డా॥ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా॥ ఆంజనేయగౌడ్, జూలూరు గౌరీశంకర్‌లను ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ నేడు యావత్ బీసీ వర్గాల వాస్తవ జీవన స్థితిగతులను అధ్యయనం చేయాల్సి ఉంది. ఇన్నాళ్లుగా సాగిన నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరికి భిన్నంగా వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి అవకాశాలలో మెరుగుదలతో కూడిన జీవన ప్రమాణాలను కల్పించడానికి నిర్దిష్టమైన, నిర్మాణాత్మకమైన శాస్త్రీయ దృష్టితో తులనాత్మకంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తన సిఫారసులను, నివేదికలను సమర్పించే ఒక బృహత్తరమైన చారిత్రక బాధ్యతను నిర్వర్తించాల్సి ఉంది. మన రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశయాలకు అనుగుణంగా నేడు తెలంగాణ సమాజం అసమానతలకు దూరంగా అన్ని వర్గాలకు సమాన ప్రాతిపదికగా అవకాశాలను రాజ్యాంగ బద్ధంగా కల్పించాల్సి ఉంది. అందుకే ప్రస్తుతం తెలంగాణ సమాజాన్ని నూతన జవసత్వాలతో పునర్‌నిర్మాణం చేసే బృహత్తర కార్యాచరణను తన భుజాలపై వేసుకుని ప్రభుత్వం కృషి చేస్తున్నది. మన రాష్ట్రంలో అత్యధికులు బహు జనులు. ఈ వర్గాల అభివృద్ధిని సంపూర్ణంగా సాధించకుండా రాష్ట్రం అన్ని రంగాలలో ఆశించిన ప్రగతిని ఊహించలేం. అభివృద్ధిలో వీరికి భాగస్వామ్యం కల్పించకుండా బంగారు తెలంగాణ సాధన సాధ్యం కాదని ముఖ్యమంత్రి ఎపుడూ అంటుంటారు. రాష్ట్రంలోని 85 శాతం జనాభాకు సముచిత న్యాయం చేయడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందని భావించడం వలననే 45వేల కోట్ల నిధులు కేటాయింపులు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుతో దేశంలోనే ‘నెంబర్ వన్ సంక్షేమ రాష్ట్రం’గా తెలంగాణ రాష్ట్రాన్ని సింహభాగాన నిలబెట్టడం జరుగుతున్నది. ఇలా చేస్తున్న కృషిలో భాగంగా దేశంలోనే ఒక నూతన భాగ్యోదయంతో ‘తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నమూనా’ ముందుకు వచ్చింది. గ్రామీణ ఉత్పత్తులను, ఉపాధి అవకాశాలను పెంచడానికి సూక్ష్మ పరిశీలనతో ప్రణాళికలు రచించడం జరుగుతున్నది. చరిత్రలో జాతీయోద్యమ కాలం నుండి దశాబ్దాలుగా జరిగిన నష్టాన్ని గమనించి గ్రామీణ నైపుణ్యాలను, ఉపాధి అవకాశాలను పెంచి సంపద సృష్టిని వేగవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో పయనిస్తున్నది. ఎంతో నిపుణతల కలిగిన ఆయా కులవృత్తులు గిట్టుబాటు కాకపోవడాన్ని గమనించి వారి జీవితాలకు భరోసానిస్తూ తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలను, రాయితీలను అందిస్తున్నది. రజక, నాయిబ్రాహ్మణ, విశ్వకర్మ మొదలగు వృత్తులకు అధునాతన యంత్ర పరికరాలను సమకూర్చుడానికి నడుం బిగించింది. కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ అభివృద్ధి, గొర్రెలు, మేకలు, చేపలు పంపిణీ ద్వారా గ్రామం, కుటుంబం స్వయంపోషకంగా ఎదగడానికి కృషి చేస్తున్నది. సమాజ పునర్‌నిర్మాణంలో సామాజిక న్యాయం అందించడంలో విప్లవాత్మకమైన చర్యలతో వడివడిగా అడుగులు వేస్తున్నది.

దేశంలో స్వాతంత్ర్యం తరువాత కుటీర పరిశ్రమలను, ఉపాధి కల్పనను, సంపద సృష్టిని వికేంద్రీకరించాలని గాంధీజీ, డా॥ రామ్‌మనోహర్‌లోహియా వంటి జాతీయోద్యమ నాయకులు బలంగా ప్రచారం చేశారు. చేనేత రాట్నం చేబూని గాంధీజీ చేనేత వస్త్రాలకు బహుళ ప్రచారం తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా చేస్తున్న ప్రయత్నం తెలియంది కాదు. దేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. యావత్ తెలంగాణ సమాజంలో అసమానతలను, వివక్షలను రూపుమాపి బంగారు తెలంగాణ కొసం పరితపిస్తున్నారు. అన్ని వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటున్నారు. కలలు కనాలి... ఆ కలలను సాకారం చేసుకోవాలన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్న మాటలను నిజం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తన కలలు సాకారం చేసుకోవడానికి అంకిత భావంతో ప్రయత్నిస్తున్నది.

ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ‘జి.ఓ.ఎం.ఎస్.నెం.9’ ని విడుదల చేస్తూ నిర్దిష్టమైన ‘టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్’ను సూచిస్తూ బీసీ కమిషన్‌కు ఒక బృహత్తరమైన కార్యాచరణను అప్పగించింది. ఈ దిశగా గడచిన మూడు నెలలుగా బీసీ కమిషన్ ఒక పవిత్ర యజ్ఞంలా తన కార్యాచరణను మొదలు పెట్టింది. మొదటి దశలో 80 వివిధ ప్రభుత్వ శాఖలను సమీక్షించింది. సామాజికవేత్తలు, ఆంత్రోపాలజిస్టులు, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, న్యాయనిపుణులు, నిష్ణాతులు, మేధావులు, ఉద్యమకారులతో దశల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నది. తన అధ్యయనాన్ని వివిధ కేటగిరీలుగా విభజించుకొని కొనసాగిస్తున్నది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగస్తుల వివరాలను బీసీలలోని కులాల వారీగా సేకరిస్తున్నది. విద్యార్థుల వివరాలను, సమాచారాన్ని తెలుసుకుంటున్నది. గిట్టుబాటులేని వృత్తులను నవీకరించడానికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను సూచించడానికి ప్రయత్నాలను మొదలుపెట్టింది. సమాజంలోని అన్ని సామాజిక వర్గాలకు, బీసీలకు మధ్య ఉన్న అంతరాలను తులనాత్మకంగా పరిశీలిస్తున్నది. ఇప్పటివరకు ఎలాంటి రిజర్వేషన్లకు నోచుకోని సంచార కులాల అంశంలో కూడా కమిషన్ తన దృష్టిని సారించింది. ఇన్నాళ్లయినా దామాషా ప్రకారం అభివృద్ధికి నోచుకోని కులాలను అత్యంత వెనుకబడిన వర్గాలను (ఎంబీసీ) ప్రత్యేకంగా గుర్తించి వారికి ఏ విధంగా ప్రగతిపథంలోకి తీసుకురావాలో అనే అంశంలో కమిషన్ సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగుతున్నది.

కులవృత్తులను కాపాడుతున్న తెలంగాణ ప్రభుత్వం



ప్రపంచీకరణ ప్రభావంతో అంతరించిపోయిన కులవృత్తులకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత కల్పిస్తున్నది. ఎన్నో ఏళ్ళుగా తమ జీవనాధారమైన కులవృత్తులపై ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో వేల సంవత్సరాల నుండి గొర్రెలు మేకలు పెంపకం ఒక వృత్తిగా కొనసాగుతుంది. ప్రతి గ్రామంలో ఈ వృత్తిని 80 శాతం పైగా యాదవ గొల్ల కురుమలకు చెందినవారు మాత్రమే ఇందులో కొనసాగుతున్నారు. ఈ కులాలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి యాదవ వ్యక్తికి 75 శాతం సబ్సిడీతో 21 గొర్రెలు పంపిణి చేసే కార్యక్రమం మొదలుపెట్టింది ప్రభుత్వం. ఈ పథకం యాదవులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వం 7,24,890 మంది లబ్దిదారులను గుర్తించింది. వీరికి ఈ రెండేళ్ళ కాలంలో 1.52 కోట్ల గొర్రెలను పంపిణి చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 3,62,445 మందికి గొర్రెలను పంపిణి చేయనుంది. ఈ మొత్తం గొర్రెల పంపిణికి అయ్యే ఖర్చు 9011.12 కోట్లు అవుతున్నాయి. వీటిలో ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించేది 6758.34 కోట్లు కాగా లబ్దిదారులు చెల్లించేవి 2252.78 కోట్ల రూపాయలు. ఒక్కో లబ్దిదారునికి గొర్రెల పేరున ఇచ్చే విలువ 1 లక్ష 25 వేలు. ఇందులో లబ్దిదారుడు 31,250 చెల్లిస్తుండగా ప్రభుత్వం 93,750 భరిస్తుంది. ఈ గొర్రెల పంపిణికి ఇప్పటికీ ప్రభుత్వం ఆయా జిల్లా కేంద్రాలకు 700 కోట్లు విడుదల చేసింది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 1,28,35,761 గొర్రెలు, మేకలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్నటువంటి 1.25 కోట్ల గొర్రెలతో దేశంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉండబోతుంది. దీనిద్వారా ఎంతోమంది ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంది. గొర్రెల పెంపకంతో మాంసాహరం ఉత్పత్తి పెరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్ళే మాంసానకి మార్కెట్‌లో మంచి డిమాండ్ కలిగి ఉన్నది. మొత్తం మాంసం ఎగుమతుల్లో గొర్రెలది 5 శాతం కాగా మేకలది పదిశాతం మాత్రమే. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 2015-16 లో 31.84 టన్నుల గొర్రెల మేకల మాంసం విదేశాలకు వెళ్ళగా 2016-17 లో 238 టన్నులకు చేరింది. దీనిద్వారా సుమారు 8.99 కోట్ల ఆదాయం వచ్చినట్లు భారత వ్యవసాయ, శుద్ధిచేసిన ఆహారుత్పత్తుల ఎగుమతి మండలి తన తాజా నివేదికలో పేర్కొంది.

డాక్టర్ ఎండ్ల నాగేశ్వరరావు 9440194660

ఇంకా దక్కని స్వాతంత్ర్యఫలాలు

- సంబరాలు సరే...సమానత్వమెక్కడ ?
- ఇంకా కులాలు మతాల కుమ్ములాటలు
- తప్పు పాలకులదా....ప్రజలదా ?
- దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్న 30 కోట్ల మంది
- ప్రపంచ బ్యాంక్‌కు దాసోహమంటున్న ప్రభుత్వాలు

తిప్పినేని రామదాసప్ప నాయుడు, 9989818212



జరుపుకుంటున్నట్లుగా..... ఈ యేడు కూడా ఈ రోజు యావత్ దేశ ప్రజలు ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అన్ని ప్రభుత్వ కార్యాలయాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారు. జిల్లా కేంద్రాలనందు, రాష్ట్రాల రాజధానులనందు, దేశ రాజధానినందు పెద్దలు జరిపే ఉత్సవాలు గురించి సరేసరి...! ప్రతి చోట ఆ పరిసర ప్రాంతాలనందు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ‘భారతమాతకు జేజేలు బంగరు భూమికి జేజేలు’ అనే నినాదాలతో హోరెత్తించేవిధంగా ఊరేగింపులు జరపడం కూడా ఆనవాయితీగా జరుగుతూనే వుంది. అయితే....ఈ 70 సంవత్సరాల స్వతంత్రభరతదేశంలో ఇంకా 70 కోట్ల మందికి స్వాతంత్ర ఫలాలు దక్కని విషయం గురించి నేటి పాలకులు, ఉన్నతాధికారులు, మేధావులు ఈ సందర్భంగా ఒక సారి ఆలోచించాల్సి వుంది. భారతదేశ జనాభా 130 కోట్లు అనే విషయం అందరికీ తెలిసిందే. ఇందులో ఇంకా సగానికి పైగా దేశ ప్రజలు వివిధ సమస్యలతో కునారిల్లుతున్నారంటే.... ఇందుకు పాలకులది తప్పా ? చైతన్యవంతులు కాని ప్రజలది తప్పా ? అని యావన్మంది మననం చేసుకోవాలి. అపడెపడో అనాగరిక కాలంలో, రాతియుగంలో కులాలు, మతాలు, వర్గాలు, తెగలు వుండడం అప్పటి కాలపరిస్థితులను బట్టి మామూలేనని సరిపెట్టుకోవడం జరిగింది. శాస్త్రసాంకేతిక ఫలాలు ప్రజల గుప్పెట్లోకి వచ్చాయి. మొత్తం ప్రపంచం ఒక కుగ్రామంలా మారింది. గూగుల్ వ్యవస్థ ద్వారా దేశ ప్రజలలో సరాసరిన 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో అరచేతిలో ప్రపంచం కనబడుతోంది. అయినా.... మనదేశంలో



29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, 29 ప్రధాన పండుగలు, 16 ప్రధాన భాషలు, 15 లఖిత భాషలు, 1600 చిన్న భాషలు, మాండలికాలు, 6400 కులాలు, ఉపకులాలు, 1600 అణగారిన కులాలు, 52 ప్రధాన గిరిజన తెగలు, 6 ప్రధాన మతాలు నేటికీ కొనసాగుతూ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో విధంగా ఆర్థిక అసమానత్వం, అంతరాల తారతమ్యాలు తిష్టవేయడం చాలా బాధాకరం. ప్రజలకొరకు ప్రజలచేత ప్రజలకోసం రూపొందించబడిన ప్రజాస్వామ్యం ధనస్వామ్యంలా మారినందుకే ప్రస్తుత లోకసభలో 442 మంది కోటీశ్వరులు కొనసాగుతున్నారు. ‘రాజ్యం బలవంతుని స్వార్థం’ అనే విధంగా పరిస్థితులు మారినందున 30 కోట్ల మంది ప్రజలు ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన బతుకుతున్నారు. కులాల స్వామ్యం రోజురోజుకూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నందున ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కక్క కులం ఆధిపత్యం కింద ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ‘ఒకే కులం, ఒకే మతం, ఒకే ప్రజ, ఒకే దేశం, ఒకే చట్టం’ అనేవి నెరవేరని నినాదాలుగానే మిగిలిపోతున్నాయి.

చట్టాలు కొంతమందికి చుట్టాలుగా మారినందున అణగారిన వర్గాలకు, అమాయకులకు, నిరుపేదలకు ప్రాథమిక హక్కులు అనేవి అంతరించిపోతున్నాయి. ఇంకా కొన్ని ప్రాంతాలలో అంటరానితనం కొనసాగుతుండటం, దళితులకు ఆలయ ప్రవేశం లేకుండా వ్యవహరిస్తుండటం, మురికివాసుల ప్రజలను అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికల సమయంలో కిరాయి కార్యకర్తలుగా ముసర కోసం వస్తున్న జనాలుగా భావిస్తుండడం చాలా బాధాకరం. 1981లో మురికివాడలనందు 3 కోట్లమంది జీవిస్తుంటే నేడు వారి సంఖ్య 10 కోట్లు పెరగడం మన పాలకుల దమననీతికి నిదర్శనం. భారత వృద్ధిరేటు 8 శాతం స్థిరంగా వుందని ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు 40 కోట్లమంది దరిద్రులకు కరెంటు, మంచినీరు, గ్యాస్, స్వంత ఇళ్లు లేవనే అంశాన్ని తెలుసుకోవాలి. అంబానీ, ఆదానీ, టాటా, బిర్లా వంటి సరాసరి వందమంది కుబేరుల గుప్పెట్లో యావత్ పాలకులు పావులుగా మారడం, ప్రపంచబ్యాంకు ఇస్తున్న అపలతో ప్రభుత్వాలు మనుగడ సాగిస్తూ దాసోహం కావడం మరీ దారుణ పరిణామం. కావున ‘నేటి స్వరాజ్యం కొంతమంది స్వార్థపరులకు భోజ్యం’ అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఇందుకు ప్రజా చైతన్యమే శరణ్యం.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 15

జననాలు
1924: మల్లెమాల సుందర రామిరెడ్డి, ప్రముఖ తెలుగు రచయిత మరియు సినీ నిర్మాత. (మ.2011)
1929: ద్వివేదుల విశాలాక్షి, కథా, నవలా రచయిత్రి
1931: నాగభైరవ కోటేశ్వరరావు, ప్రముఖ కవి, సాహితీవేత్త మరియు సినిమా మాటల రచయిత.
1949: దేవిప్రియ, ప్రముఖ కవి.
మరణాలు
1935: అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రముఖ ఆశుకవి, శతావధాని

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి


అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి (1883 జననం-1935 ఆగస్టు 15) ప్రఖ్యాత ఆశుకవి, శతావధాని. ఇతడు తిరుపతి వెంకటకవుల ప్రోత్సాహముతో ఎంతో కృషిచేసి ఆశు కవిత్వంలో గంటకు వందకు పైగా నిర్దుష్టమైన, రసవంతమైన పద్యా లను చెప్పగలిగే శక్తిని సంపాదించాడు. కొప్పరపు కవులకు ఇతని గురువులైన తిరుపతి వేంకటకవులకు జరిగిన వివాదములో ఇతడు అనేక చోట్ల ఆశుకవితా ప్రదర్శనాలలో పోటీకి నిలిచి విజయం సాధించాడు. ఇతడు అష్ట వధానాలను, శతావధానాలను, ఆశు కవితా ప్రదర్శనలను గార్లపాడు, సికందరాబాదు, గద్వాల, ముక్త్యాల, నెల్లూరు, మొదలైన అనేక చోట్ల ప్రదర్శించాడు. ఇతడు రాయపలు సుబ్బారావు, కాశీ కృష్ణాచార్యులు, పిశుపాటి చిదంబర శాస్త్రి లతో వివిధ సందర్భాలలో జంటగా ఆశుకవిత్వ ప్రదర్శనలు, అవధానాలు చేశాడు.

మల్లెమాల



మల్లెమాల (ఆగష్టు 15, 1924- డిసెంబర్ 11, 2011) ప్రముఖ తెలుగు రచయిత మరియు సినీ నిర్మాత. ఎంఎస్ రెడ్డి పూర్తి పేరు మల్లెమాల సుందర రామిరెడ్డి . ఆయన ఇంటిపేరు మల్లెమాలను కలం పేరుగా మార్చుకొని దాదాపు 5,000 వేలకు పైగా కవితలు, సినీ గేయాలు రచించి సహజ కవిగా ప్రశంసలందుకున్నారు. 1924, ఆగష్టు 15న నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం అలిమిలిలో ఆయన జన్మించారు. మద్రాసులో మొదట ఫోటో స్టుడియోతో వీరి జీవితాన్ని ప్రారంభించారు. ఈయన చెన్నై లో సినిమా థియేటర్ నిర్మించిన తొలి తెలుగు సినీ నిర్మాత. నిర్మాతగా ఆయన తొలి చిత్రం భార్య. శ్రీకృష్ణ విజయం, కోడెనాగు, ఏకలవ్య, పల్నాటి సింహం, అమ్మోరు, ముత్యాల పల్లకి, అంజి, తలంబ్రాలు, అంకుశం, ఆహుతి, అరుంధతి లాంటి చిత్రాలు నిర్మాతగా ఎంఎస్ రెడ్డికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.

నాగభైరవ కోటేశ్వర రావు



నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931- జూన్ 14, 2008) ప్రముఖ కవి, సాహితీవేత్త మరియు సినిమా మాటల రచయిత. సంప్రదాయ ఛందో కవితా రచనలలోనూ, ఇతర విధానాలలోనూ అందె వేసిన చేయి. సమాజం శ్రేయస్సు, అణగారిన వర్గాల పట్ల కరుణ ఇతని రచనలలో కనిపించే ప్రధానాంశాలు. నాగభైరవ కోటేశ్వరరావు ఆగష్టు 15, 19311 వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. నాగభైరవ కోటేశ్వరరావు పెక్కు రచనలు చేశారు. రెండు పుస్తకాలు కాలేజీ స్థాయిలో పాఠ్యపుస్తకాలుగా ఉంచబడ్డాయి. 1988-1992 మధ్యకాలంలో సాహిత్య అకాడమీకి తెలుగు నిపుణునిగా ఉన్నారు. నాగభైరవ కోటేశ్వరరావు సాహితీ వ్యాసంగానికి గుర్తింపుగా తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ పురస్కారం లభించాయి. నాగభైరవ రచనలలో ఐదు సంప్రదాయ ఛందోబద్ధమైన కావ్యాలు. కాని స్వేచ్ఛా కవిత్వంలోనూ రచనలు చేశారు. నవలలు, నాటకాలు కూడా రచించారు. నాగభైరవ రచనలలో సమాజ శ్రేయస్సు, విశ్వ ప్రేమ ప్రముఖంగా కానవచ్చే అంశాలు.



రూ. లక్ష కోట్ల ఆంబీ వ్యాలీ వేలం ప్రారంభం... రూ. 37.39 కోట్ల నుంచి మొదలు

న్యూఢిల్లీ: ముంబై, పుణెల మధ్య సుందరమైన అడవుల మధ్య లోనావాలా ప్రాంతంలో 6,76,211 ఎకరాల విస్తీర్ణంలో సహారా గ్రూప్ అభివృఎద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ హిల్ సిటీ టౌన్ షిప్ ఆంబీ వ్యాలీ వేలం ఈ ఉదయం ప్రారంభమైంది. సహారా గ్రూప్ ప్రజలకు చెల్లించాల్సిన బకాయిల కోసం ఈ వ్యాలీని వేలం వేస్తున్న సంగతి తెలిసిందే. సుమారు రూ. లక్ష కోట్ల విలువైన ఆంబీ వ్యాలీ వేలంలో ప్రారంభ ధర రూ. 37.39 కోట్ల వద్ద ప్రారంభమైంది. ఈ వేలానికి అధికారిక లిక్విడేటర్ గా బాంబే హైకోర్టు వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులో 1.67 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 10,700 కోట్లు) పెట్టుబడిగా పెట్టేందుకు మారిషస్ కు చెందిన ఇన్వెస్టర్ రాయల్ పార్ట్ నర్స్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ ముందుకు రాగా, ఆ సంస్థతో డీల్ కుదుర్చుకుని, ఆ డబ్బును కోర్టుకు కట్టేందుకు తమకు సమయం ఇవ్వాలని సహారా గ్రూప్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అప్పటివరకూ వేలంను నిలిపివేయాలని కోరింది. అయితే, వేలంను ఆపేందుకు అంగీకరించని అత్యున్నత న్యాయస్థానం, షెడ్యూల్ ప్రకారం వేలం కొనసాగుతుందని, అయితే, సెప్టెంబర్ 7న జరిగే తదుపరి విచారణలోగా, చెల్లించాల్సిన రూ. 1,500 కోట్లను సెబీ - సహారా రిఫండ్ ఖాతాలో జమ చేస్తే, అందుకు తగిన ఆదేశాలు ఇస్తామని పేర్కొంది. కాగా, వచ్చే నెల 16 వరకూ ఆంబీ వ్యాలీ వేలం కొనసాగనుంది.



సుంకం పెంచితే ఇండియాకే నష్టం

చెత్త నిర్ణయాలు తీసుకుంటే భారత్‌కు ఇబ్బందే: చైనా

- నిత్యమూ నోరు పారేసుకుంటున్న గ్లోబల్ టైమ్స్
- యాంటీ డంపింగ్ డ్యూటీ విధించాలని చూస్తే కఠిన పరిస్థితిలు
- పెట్టుబడిదారులు ముందుకు రారు
- మేమూ దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించిన చైనా

బీజింగ్: డోక్లాంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డ నేపథ్యంలో భారత్‌పై ప్రతిరోజు విమర్శలు చేస్తోన్న చైనా అధికార పార్టీ పత్రిక గ్లోబల్ టైమ్స్ తాజాగా ఇరుదేశాల వాణిజ్య సంబంధాలపై ఓ కథనం ప్రచురించింది. చెనా నుంచి దిగుమతయ్యే కొన్ని వస్తువులపై యాంటీ డంపింగ్ డ్యూటీలను విధించాలని యోచిస్తోన్న ఇండియాను హెచ్చరించే ప్రయత్నం చేసింది. తమ దేశానికి చెందిన పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టేముందు ఈ అంశాన్ని పరిశీలించాలని తెలిపింది. భారత్ ఇలాంటి చర్యలకు దిగితే భారత్ నుంచి తమదేశానికి దిగుమతి అయ్యే వస్తువులపై కూడా అదనవు సుంకాలు విధిస్తామని చైనా పేర్కొంది. ఈ నిర్ణయాలతో తమకు అంతగా నష్టం ఉండబోదని, ఇండియాకు మాత్రం భారీగా నష్టం ఉంటుందని తెలిపింది. భారత్‌కు వాణిజ్యలోటు పెరుగుతోందని తెలిపింది. తమ దేశ సంస్థలు పెట్టుబడులు పెట్టకపోతే నష్టం భారత్కేనని చెప్పింది. భారత్‌లో జరుగుతున్న చైనా వస్తువుల బహిష్కరణ ప్రచారాన్ని చైనాకు చెందిన మరో మీడియా ప్రస్తావిస్తూ ఇటువంటివి జరిగితే చివరకు భారత్‌కు నష్టం తప్పదని పేర్కొంది. ఇండియన్లకు ఉద్యోగాలు కూడా తగ్గిపోతాయని రాసుకొచ్చింది.



ఉత్తర కొరియా నుంచి ఇనుము దిగుమతులపై చైనా నిషేధం: ఐక్యరాజ్యసమితి ఆంక్షల మేరకు ఉత్తర కొరియా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఇనుము, సముద్ర ఉత్పత్తులపై నిషేధం విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర కొరియా అణు పరీక్షల కార్యక్రమానికి వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న ఒత్తిడి మేరకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

మంగళవారం నుంచి ఇనుము, బొగ్గు, సముద్ర ఆహార పదార్థాలను ఉత్తర కొరియా నుంచి దిగుమతి చేసుకోబోయేది లేదని చైనా తన అధికారిక వెబ్సైట్లో పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ల మధ్య వాగ్యుద్ధం జరిగిన కొద్దిరోజులకే చైనా ఇలాంటి ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తర కొరియా ఆర్థికంగా బలపడటానికి దిగుమతుల ద్వారా చైనా పరోక్షంగా సహాయ పడుతోందని అమెరికా చేసిన ఆరోపణలతో ఐక్యరాజ్యసమితి దిగుమతులపై నిషేధించాలని ఆదేశించింది. ఈ మేరకు త్వరలోనే దిగుమతులు నిలిపివేస్తామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట ఇచ్చిన సంగతి తెలిసిందే.

పాక్‌తో మా బంధం స్టీల్ కంటే దృఢమైనది, తేనె కంటే తియ్యనైనది: చైనా

చైనాలోని కమ్యూనిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకుల్లో ఒకరు, చైనా పొలిట్బ్యూరో కమిటీలో సభ్యుడైన వాంగ్ ప్రస్తుతం పాకిస్థాన్లో పర్యటిస్తున్నారు. ఈ రోజు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఇస్లామాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాక్తో తమ స్నేహాన్ని మధురంగా వర్ణించే ప్రయత్నం చేశారు.

పాక్‌తో తమ అనుబంధం ఉక్కు కంటే దృఢమైనదని, తేనె కంటే తియ్యనైనదని అభివర్ణించారు. పాక్, చైనా పరస్పరం సాయం చేసుకుంటున్నాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. పాక్ అభివృఎద్ధికి చైనా సాయపడుతుందని అన్నారు. చైనా-పాక్ ల మధ్య భారీ స్థాయిలో ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్ ను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

వాణిజ్య యుద్ధం తప్పదు

అమెరికాకు చైనా మీడియా హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా సాంకేతికతను, మేధో సంపత్తిని తమ దేశం చోరీ చేసిందంటూ వాణిజ్య చట్టం 1974లోని సెక్షన్ 301 ప్రకారం డొనాల్డ్ ట్రంప్ విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలిసిందని, ఇదే కనుక జరిగితే ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం తప్పదని చెనా డెలీ పత్రిక హెచ్చరికలు జారీ చేసింది. అగ్రరాజ్యం చర్య చైనా- అమెరికాల మధ్య మరిన్ని ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు ఇప్పటికే నిలకడగా లేవని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయం యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉందని అంతర్జాతీయ వాణిజ్య, ఆర్థిక సహకార సంస్థకు చెందిన అధికారి మై జిన్ యూ చెప్పినట్లు చైనా పత్రిక తన కథనంలో పేర్కొంది. ఇదేగనుక జరిగితే మేధో సంపత్తి హక్కులకు సంబంధించి ఉద్రిక్తతలు పెరుగుతాయని అందులో రాసుకొచ్చింది.

14-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,449.03**
మార్పు (పా)	235.44
మార్పు (శా)	

నిఫ్టీ	
ఆరంభం	9,755.75
గరిష్ఠం	9,818.30
కనిష్ఠం	9,752.10
ముగింపు	**9,794.15**
మార్పు (పా)	83.35
మార్పు (శా)	0.86

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,172.17	+81.62	+0.81
S&P BSE SENSEX Next 50	33,101.55	+720.02	+2.22
S&P BSE 100	10,167.10	+103.94	+1.03
S&P BSE MidCap	15,092.62	+366.35	+2.49

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DLF	181.05	+25.65	+16.51
RCOM	24.10	+3.35	+16.14
SUZLON	17.40	+2.10	+13.73
BEML	1746.30	+193.05	+12.43
PCJEWELLER	329.35	+33.30	+11.25

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	82.70	-4.65	-5.32
CORPBANK	45.75	-1.10	-2.35
ICIL	112.65	-2.65	-2.30
BOSCHLTD	22144.00	-475.90	-2.10
APOLLOHOSP	1192.40	-23.85	-1.96

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
COCHINSHIP	541.55	91.56	1674523
AMARAJABAT	810.65	70.85	879940
SUNPHARMA	472.50	67.29	1473279
SBIN	278.05	55.54	1988533
DLF	181.05	50.75	2908570

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

ఎస్‌బీఐలో 6000 మంది ఉద్యోగులకు ఉద్వాసన



ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) భారీగా తన ఉద్యోగులను తగ్గించుకుంది. స్వచ్ఛంద పదవీ విరమణ పథకం, పదవీ విరమణలతో ఆరు వేలకు మందికి పైగా ఉద్యోగులను ఇంటికి పంపించేసింది. ఈ క్వార్టర్ ప్రారంభంలో 2.80 లక్షలుగా ఉన్న ఎస్‌బీఐ ఉద్యోగులు, క్వార్టర్ ముగిసే నాటికి 2.73 లక్షలకు చేరుకున్నారు. ఈ తగ్గింపు మరింత ఉండనుందని తెలుస్తోంది. పదవీ విరమణలతో 2017-18 ఆర్థిక సంవత్సరంలో సుమారు 15,460 మంది ఉద్యోగులు తగ్గిపోనున్నారని అంచనాలు వెలువడుతున్నాయి. అంతేకాక డిజిటలైజేషన్‌తో పాటు తన అసోసియేట్ బ్యాంకులు తనలో విలీనమైన నేపథ్యంలో 10వేలకు మందికి పైగా ఉద్యోగులను కొత్త ప్రాంతానికి లేదా కొత్త పనివిభాగాలకు కేటాయించేందుకు ఎస్‌బీఐ ప్రణాళికలు రచిస్తోంది. అసోసియేట్ బ్యాంకుల కన్సాలిటేషన్, డిజిటల్ చానళ్లలోకి మారే క్రమంలో దేశంలోనే ఎక్కువమంది ఉద్యోగులను కలిగి ఉన్న ఈ బ్యాంకింగ్ దిగ్గజం ఉద్యోగ వునర్నిర్మాణ ప్రక్రియను చేపట్టింది.

ఎక్కువమొత్తంలో వునర్నిర్మాణం విలీనంతోనే చోటుచేసుకుంటున్నట్టు తెలిసింది. ఒకే స్ట్రీట్‌లో ఎక్కువమొత్తంలో అవుట్‌లెట్లను నిర్మూలిం చేందుకు బ్యాంకు చూస్తోంది. ఆగస్టు 6 నాటికి 594 బ్రాంచులు ఎస్‌బీఐలో విలీనమయ్యాయి. 122 అధికారిక కార్యాలయాలను హేతుబద్ధం చేసింది. దీంతో వార్షికంగా 1,160 కోట్ల రూపాయలను ఎస్‌బీఐకి ఆదా చేసుకోనుంది. ఎస్‌బీఐతో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు లాంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు కూడా తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నాయి. డిజిటల్ లావాదేవీలను పెంచుతూ తమ ఉద్యోగులకు కోత పెడుతున్నాయి. 2016 డిసెంబర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 90,421 మంది ఉద్యోగులుంటే, 2017 మార్చి నాటికి 84,325 మంది ఉద్యోగులున్నారు.

నాడు కసబ్ ఉన్న గదే మాల్యాకు

లండన్ కోర్టుకు చెప్పిన భారత్



న్యూఢిల్లీ: ఇండియాలో బ్యాంకులకు వేల కోట్ల రూపాయలను ఎగ్గొట్టి, బ్రిటన్ పారిపోయిన యూబీ గ్రూప్ మాజీ చైర్మన్ విజయ్ మాల్యాను తిరిగి వెనక్కు రప్పించే ప్రయత్నాల్లో ఉన్న భారత్, ఆయన్ను తెస్తే, ఉంచాల్సిన జైలు గురించిన వివరాలు, అక్కడి సౌకర్యాలు, భద్రతపై లండన్ కోర్టుకు వివరాలు అందించింది. ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలులో 26/11 పేలుళ్ల కీలక దోషి కసబ్ ను ఉంచిన గదిని మాల్యా కోసం సిద్ధం చేశామని, బ్యారక్ 12లో ఏర్పాట్లు చేశామని, మాల్యాకు అవసరమైన భద్రతా ప్రమాణాలను ఈ జైలు కలిగివుందని లండన్ కోర్టుకు కేంద్రం ఓ నివేదికను పంపింది. మాల్యా అప్పగింత కేసుపై ప్రస్తుతం వెస్ట్ మినిస్టర్స్ కోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్రం నివేదికతో ఆయన అప్పగింత మరింత త్వరగా పూర్తవుతుందని అధికారులు భావిస్తున్నారు.

కోలుకున్న స్టాక్ మార్కెట్లు

లాభాల్లో సూచికలు



ముంబై: గత వారంలో భారీ నష్టాలను మూటగట్టుకున్న దేశీయ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకుని సోమవారం నాడు లాభాలను సొంతం చేసుకున్నాయి. ఈ రోజు ట్రేడింగ్ లో సెన్సెక్స్ 235 పాయింట్లకు పైగా లాభం సాధించి 31,449 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 83 పాయింట్లు లాభపడి 9,794 పాయింట్ల వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో టాటా స్టీల్, టాటా పవర్, హిందాల్కో సిప్లా, సన్ ఫార్మా సంస్థల షేర్లు లాభపడ్డాయి. టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, బోష్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం సంస్థల షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. కాగా, అమెరికా, ఉత్తర కొరియా మధ్య ఉద్రిక్త వాతావరణం, డొల్ల కంపెనీలపై చర్యలు చేపట్టేందుకు సెబీ తీసుకున్న నిర్ణయం మొదలైన కారణాలతో గత వారంలో స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.

అమితాబ్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

పనామా పేపర్స్ కేసులో సూపర్‌స్టార్‌పై దృష్టి

న్యూఢిల్లీ: పనామా పేపర్స్‌లో పేరున్న బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్‌పై ఆదాయపన్ను శాఖ దృాఎష్టి కేంద్రీకరించింది. ఆయనతోపాటు అందులో పేర్లున్న మరికొందరి పెద్దల వివరాలు సేకరిస్తోంది. ఇందుకోసం ఉన్నత స్థాయి అధికారులను బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్‌కు పంపింది. కరేబియన్ దీవి అయిన బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ పన్ను ఎగవేతదారులకు స్వర్గధామంగా మారిన ప్రాంతాలలో ఒకటి. పనామా పేపర్స్‌లో పేర్లు బయటకి వచ్చిన 33 మందిపై ఐటీ శాఖ ఇప్పటికే చర్యలకు ఉపక్రమించగా ఇతరులపై దర్యాప్తు ప్రారంభించింది. విచారణను ఆపే ప్రసక్తే లేదని, ఇతర దేశాల నుంచి ఇందుకు సంబంధించిన వివరాలను రాబడుతున్నట్టు ఓ అధికారి తెలిపారు. కాగా, ఇదే కేసులో చిక్కుకుని నవాజ్ షరీఫ్ ప్రధానమంత్రి పదవిని కోల్పోయారు. అమితాబ్ బచ్చన్‌పై వచ్చిన ఆరోపణలపై ఐటీ అధికారులు స్పందిస్తూ.. పనామా పేపర్స్‌లో ప్రస్తావించిన సంస్థలు తనవి కావని అమితాబ్ స్పష్టం చేశారని, ఈ విషయంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మరింత సమాచారం కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) సీనియర్ అధికారిని బ్రిటిష్ వర్జిన్‌కు పంపినట్టు తెలిపారు. అంతేకాక ఇతర దేశాల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నట్టు తెలిపారు. పనామా పేపర్స్ వెల్లడించిన పేర్లలో పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. అయితే బచ్చన్ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపడేశారు.

జియో ఉచిత ఫోన్ బుకింగ్స్ ప్రారంభం

న్యూఢిల్లీ: రిలయన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ముఖేష్ అంబానీ ప్రకటించిన రిలయన్స్ జియో ఉచిత 4జీ ఫీచర్ ఫోన్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆగస్టు 24 నుంచి డెలివరీ కానున్న ఫోన్ల ముందస్తు బుకింగ్స్ ఎంపిక చేసిన రిలయన్స్ స్టోర్లలో ఒకేసారి ప్రారంభమయ్యాయి. దశలవారీగా అన్ని స్టోర్లలోనూ బుకింగ్స్ తీసుకుంటామని సంస్థ వర్గాలు తెలిపాయి. ఈ ఫోన్ కావాలంటే తొలుత రూ. 1500 డిపాజిట్ చేయాల్సి వుంటుందన్న సంగతి తెలిసిందే. ఆపై మూడేళ్ల తరువాత ఆ డబ్బును రిలయన్స్ వెనక్కు ఇచ్చేస్తుంది. ఇక ఈ ఫోన్ బుక్ చేసుకోవాలంటే జియో అధీకృత రిటెయిలర్ వద్దకు వెళ్లి, ఆధార్ కార్డు జిరాక్సును అందించాల్సి వుంటుంది. ఒక ఆధార్ కార్డు నంబర్ తో ఒక ఫోన్ మాత్రమే బుక్ చేసుకోవచ్చు.

అభివృద్ధి బాటలో యుఫ్లెక్స్



న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకింగ్ మెటీరియల్ సంస్థ యుఫ్లెక్స్ ప్రతీఏటా 8 శాతం బోటమ్‌లైన్ గ్రోత్‌ను సాధిస్తూ వస్తోందని సంస్థ వెల్లడించింది. 2017 జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను సంస్థ తాజాగా వెల్లడించింది. ఈ త్రైమాసికంలో నికరలాభం స్థిరంగా కొనసాగి రూ. 93 కోట్లను సముపార్జించింది. గత ఏడాది తొలి త్రైమాసికంలో నికర లాభం రూ. 86 కోట్లుగా నమోదైంది. అలాగే ఇబిఐటిడిఎ 4శాతం ఎగబాకి రూ. 236 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 228 కోట్లు నమోదైంది. ప్రస్తత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ. 1624 కోట్లుగా నమోదు కాగా, గత ఏడాది ఇదే సమయానికి రూ. 1516 కోట్ల ఆదాయం సమకూరింది.

ట్యాప్ మి ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా



విశాఖపట్టణం: జాదూ సర్వీసెస్ ప్రై.లి. (గురుగ్రామ్)కు చెందిన బ్రాండ్ 'ట్యాప్ మి' తాజాగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో నైపుణ్య కార్మికులకు ఉపాధి అవకాశాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. టెక్నీషియన్ల సాంకేతిక, సాఫ్ట్ నైపుణ్యాలను అధికం చేయడంతో పాటుగా వారి ఆర్థిక సుస్థిరతను కాపాడుతున్న ఈ తరహా మొదటి కంపెనీ ఇది. దీని గురించి ట్యాప్ మి సహవ్యవస్థాపకులు స్నేహాంశు గాంధీ మాట్లాడుతూ మేము ఎంటర్‌ప్రెన్యుయర్లను రూపొందిస్తున్నాం. మా భాగస్వాములుగా ఉంటూ మాతో కలసి పని చేస్తున్న నైపుణ్యవంతులైన టెక్నీషియన్లకు మరింత అందుబాటులో ఉండేందుకు వీలైనన్ని మార్గాల గురించి ట్యాప్ మి నిరంతరం ఆలోచిస్తుంటుందని అన్నారు.

కాశ్మీర్‌లో పతంజలి కర్మాగారం

యువతకు ఉద్యోగాలు ఇస్తాం: రాందేవ్ బాబా



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో తమ పతంజలి ఉత్పత్తుల తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పుతామని, అందుకోసం అక్కడ భూమిని సేకరించే పనిలో ఉన్నామని యోగా గురు రాందేవ్ బాబా తెలిపారు. ఆ ఫ్యాక్టరీ ద్వారా అక్కడి యువతకు ఉద్యోగాలు కూడా ఇవ్వనున్నామని అన్నారు. ఉగ్రవాదం గురించి ఆయన మాట్లాడుతూ... యోగా సాధన చేస్తున్నవారు భవిష్యత్తులో ఉగ్రవాదులుగా మారబోరని అన్నారు. యోగా సాధన చేసిన వారు ఉగ్రవాదులుగా మారినట్లు చరిత్రలో లేదని అన్నారు. కశ్మీర్లో చెలరేగుతున్న అల్లర్ల గురించి ఆయన స్పందిస్తూ... అన్ని మతాలలో ఉండే మంచి విషయాలను గురించి చిన్నారులు నేర్చుకోవాలని, అప్పుడే మతసామరస్యం వెల్లివిరుస్తుందని, శాంతి ఏర్పడుతుందని అన్నారు. ఉద్రిక్తతలను పెంచే మనిషి ఆలోచనల తీరుకు యోగా ఒక మంచి చికిత్సలా పనిచేసి కశ్మీర్ వ్యాలీలో యువతను మారుస్తుందని తాను నమ్ముతున్నానని రాందేవ్ బాబా అన్నారు. కశ్మీర్లో పతంజలి ఫ్యాక్టరీని నెలకొల్పడానికి మొత్తం 150 ఎకరాల భూమి కోసం చూస్తున్నామని అన్నారు.


యమహా ఫాసినో మిస్ దివా-2017కు అనూహ్య స్పందన



హైదరాబాద్: యమహా ఫాసినో మిస్ దివా 2017 నాలుగవ ఆడిషన్‌కు హైదరాబాద్ నుంచి అనూహ్య స్పందన లభించింది. అందం, ఫ్యాషన్‌ల మేలికలయికగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ మోడల్ లారాదత్తా మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. హైదరాబాద్ మైండ్ స్పేస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రఖ్యాత మోడల్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, మిస్ సుప్రానేషనల్ 2014 ఆషా బట్‌లతో సహా పలువురు ఫ్యాషన్ ప్యానలిస్టులు ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నిలిచారు. పోటీదారులు ర్యాంప్ వాక్, ఖచ్చితమైన శరీరాకృతి, సంభాషణా నైపుణ్యాలు తదితర పోటీలలో పాల్గొన్నారు.

హెచ్-1బీ డ్రామాలో కొత్త ట్విస్ట్

భారత కంపెనీలపై దుమ్మెత్తి పోస్తున్న టెక్కీలు



న్యూఢిల్లీ: అమెరికా ప్రభుత్వం ఆఫర్ చేస్తున్న హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని భారత కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని, స్వయంగా ఇండియన్ టెక్కీలే దుమ్మెత్తి పోశారు. వీసా విధానాన్ని వాడుకుంటూ కంపెనీలు తమ పబ్బం గడువుకుంటున్నాయని, నివుణులకు మాత్రమే దక్కాల్సిన ఉద్యోగాలు వారి దగ్గరకు చేరడం లేదని ఆరోపించారు. గత నెల 26వ తేదీన యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ విభాగం (యూఎస్ సీఐఎస్) అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు 'నేషనల్ లిజనింగ్ సెషన్'ను నిర్వహించగా, పలువురు అమెరికన్ నిరుద్యోగులు, టెక్నాలజీ కంపెనీలు ఇందులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సెషన్ లో ఎవరు ఏం మాట్లాడారన్న విషయాన్ని, వారి పేర్లను రహస్యంగా ఉంచాల్సి వుండగా, కొన్ని వివరాలు బహిర్గతమయ్యాయి.

వీసాలు యూఎస్ సీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా జారీ చేయబడటం లేదని హెచ్-1బీ, ఎల్ వన్ వీసాలు అనర్హులకు దక్కుతున్నాయని ఓ వ్యక్తి ఆరోపించగా, వీసా ఫీజుల విషయం సహా, ఉద్యోగుల ఎంపికలో ఎంతో ఫ్రాడ్ జరుగుతోందని మరో ఉద్యోగి ఆరోపించారు. ఈ కార్యక్రమానికి 750 మంది వరకూ హాజరు కాగా, 30 మంది తమ అభిప్రాయాలను, తమకు ఎదురైన అనుభవాలను వివరించారు. కొన్ని ఇండియన్ కంపెనీలపై ప్రధానంగా ఫిర్యాదులు వెల్లువెత్తినట్టు తెలుస్తోంది. కాగా, అమెరికాలో వేళ్లూనుకున్న యాంటీ - ఇండియన్ సెంటిమెంట్ కారణంగానే ఈ తరహా వ్యాఖ్యలు వచ్చాయని కొందరు అభిప్రాయపడటం గమనార్హం. ఈ కార్యక్రమంలో భారత కంపెనీలు, భారత్ నుంచి వచ్చి పనిచేస్తున్న హెచ్-1బీ ఉద్యోగులపైనే ఫిర్యాదులు అధికంగా వచ్చినట్టు, యూఎస్ లో ఇమిగ్రేషన్ సేవలందించేందుకు అనుమతులు పొందిన పూర్వీ చౌతానీ వ్యాఖ్యానించారు.


ఘనంగా ఎయిర్‌టెల్ మారథాన్



హైదరాబాద్: హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 7వ దఫా ఎయిర్‌టెల్ హైదరాబాద్ మారథాన్- 2017 ఘనంగా జరిగింది. 500 మంది రన్నర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 5, 10, 16 కిలోమీటర్ల దూరం చొప్పున ఈ మారథాన్ జరిగింది. గచ్చిబౌలి రిలయన్స్ ట్రెండ్స్ దగ్గర ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రజలలో శారీరక శక్తియుక్తులను పెంపొందింపజేసేందుకు హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. సొసైటీ గత 6 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తోంది. ఇదే విధంగా ఆగస్టు 19, 20 తేదీలలో మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సొసైటీ తెలిపింది.

పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

(వెలగపూడి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తయిన పనుల మేరకు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. సోమవారం ఉదయం తన నివాసంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. పనుల విషయంలో అలసత్వాన్ని అస్సలు సహించనని ఆయన అధికారులు, కాంట్రాక్టర్లను ఉద్దేశించి చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరగాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు సాగితేనే చెప్పిన సమయంలోగా పోలవరం ప్రాజెక్టు నుంచి గ్రావిటీతో నీళ్లు ఇవ్వగలుగుతామని చెప్పారు. పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బంది విషయంలో కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడవద్దని చెప్పారు. పోలవరం పనులను సవాల్ గా తీసుకుని పూర్తిచేయడంలోనే ఇంజనీర్ల సమర్థత బయటపడుతుందని అన్నారు. సమావేశంలో జల వనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.




పూర్తి స్థాయిలో టెక్నాలజీలతో డి.జి.పి కార్యాలయం నిర్మాణం

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : దేశంలోనే తక్కువ సమయంలో పూర్తి స్థాయిలో టెక్నాలజీలతో రాష్ట్ర డి.జి.పి కార్యాలయం నిర్మాణమవుతుంది. ఇప్పటి వరకు విజయవాడలో విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర డి.జి.పి .సిబ్బంది మంగళగిరిలో నిర్మించిన నూతన డి.జి.పి. కార్యాలయం నుండి ఈ నెల 16 తేదీ నుంచి పూర్తి స్థాయిలో విధులు నిర్వహణకు సిద్ధమైంది. దేశంలో లేనే తక్కువ కాలంలో పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం జరిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో శాంతి భద్రతల ఆటంకాలు ఏర్పడినప్పుడు ఇక్కడ నుంచే మొనిటరింగ్ చేసేందుకు టెక్నాలజీని వినియెగిస్తున్నారు. ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా డి.జి.పి. కార్యాలయం ప్రారంభించడానికి ఏర్పాటు పూర్తి అయ్యాయి.

స్వాతంత్ర్యోద్యమంలో తెలుగునేల
భాగస్వామ్యం చిరస్మరణీయం

(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : నాడు మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న తెలుగునేల జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య పోరాటంలో కీలకప్రా పోషించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. ఎందరో వీరుల త్యాగాలు, ఆత్మబలిదానంతో, దేశం స్వాతంత్ర్యం సాధించుకుందన్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశవిదేశాల్లోని తెలుగువారికి ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిత్తూరు జిల్లాలో పాలెగాళ్లు క్రీశ 1800లో తిరుగుబాటు చేశారని, 1943లో కర్నూలు జిల్లాలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ప్రతిఘటించి అమరుడయ్యాడని గుర్తుచేశారు. దేశచర్రిలోనే అల్లూరి సీతారామరాజు నేత త్వంలో సాగిన మన్యం అడవిబిడ్డల పోరాటం చిరస్మరణీయమైనదన్నారు. సైమన్ కమిషన్ రాక సందర్భంలో తూటాలకు భయపడక, టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన ధైర్యసాహసాలు కలకాలం స్పూర్తిదాయకమన్నారు. ఆకాశంలో సగర్వంగా రెపరెపలాడుతున్న జాతీయపతాకాన్ని రూపొందిం చింది. తమ రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య అని చెప్పడానికి తామెంతో గర్విస్తున్నామన్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ చిత్తూరు జిల్లా మదనపల్లి బీటీ కళాశాలలో 'జనగణమన' గీతాన్ని 1919లో బెంగాలీ భాష నుంచి ఆంగ్లంలోకి అనువదించారని, ఆ కళాశాల ప్రిన్సిపాల్ భార్య మార్గరెట్ క్యూజిన్స్ స్వర కల్పన చేశారని తెలిపారు. అటువంటి చర్రి ఉన్న చిత్తూరు జిల్లా తిరుపతిలో శ్రీవారి



ఆశీస్సులతో ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి దుస్తులు లేకపోతే స్వాతంత్ర్యానికి అర్థం లేదన్నారు. సంక్షేమ రాజ్య సిద్ధాంతానికి, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర పురోభివృద్ధికి తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత తాము 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్తులోటును అధిగమించామని, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. విద్య, పశుగ్రాస, ఉపాధి, సమాచార, వ్యక్తిగత ఆదాయ భద్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పట్టిసీమను రికార్డు సమయంలో పూర్తిచేసి నదుల అనుసంధానం ద్వారా రెండేళ్లుగా గోదావరి జలాలతో కష్ణాడెల్టాలో పంటలు కాపాడామని గుర్తు చేశారు. ఈ ఏడాది జూన్‌లోనే డెల్టాకు నీరిచ్చామన్నారు. దిగువన డెల్టాకు వచ్చే కష్ణానది నికర జలాలతో రాయలసీమకు నీరిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్టును 2019లో పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. గడిచిన మూడేళ్లలో 11 వేల కిలోమీటర్ల మేర సిసి రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామన్నారు. పేదరికంలేని, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని స ష్టించడం తమ ధ్యేయమని చంద్రబాబు అన్నారు. రూ.16 వేల కోట్ల ఆర్థిక లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రయాణం ప్రారంభమైందని, అయినా తాము రైతు రుణ ఉపశమనం కింద రూ.24 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన విషయాన్ని గుర్తు చేశారు. నెలకు 48 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు.

అహోబిలంలో మంత్రి కొల్లు రవీంద్ర

(ఆళ్లగడ్డ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కర్నూల్ జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ఉన్న అహోబిలం క్షేత్రానికి న్యాయ శాఖ, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేరుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. సోమవారం మంత్రి నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మంత్రి వెంట ఆప్కాబ్ చైర్మన్ పోలిశెట్టి, అహోబిలం వీర భద్రుడు, టీడీపీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు కాపులకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు : ఎమ్మెల్సీ అన్నం సతీష్

(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : టీడీపీతోనే కాపులకు న్యాయం జరుగుతుంది. ఉపముఖ్యమంత్రి పదవి కాపులకు ఇచ్చి సీఎం బాబు కాపులకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో తెలియచేసారు. సీఎం చంద్రబాబు వల్ల కాపు విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. నేడు కాపు విద్యార్థులు విదేశాల్లో చదువుకుంటున్నారంటే అది బాబు ప్రవేశపెట్టిన విదేశీ విద్య దీవెన పథకం వల్లే సాధ్యం అయిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నప్పుడు కాపు నాయకులకు ఈ అంశం గుర్తురాలేదా అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం కాపులకు బాబు చేస్తున్న కషిని అభినందించారన్నారు. ముద్రగడ చర్యల వల్ల కాపువర్గానికి నష్టం. కాపులను బీసీల్లో చేర్చడానికి సీఎం కష్టపడి పనిచేస్తుంటే కొందరు నాయకులు పనికట్టుకొని విమర్శలు చేస్తున్నారు తగదన్నారు.

కాపులను బిసిలో చేర్చడం టీడీపీకే సాధ్యం
నిమ్మకాయల చిన్నరాజప్ప



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కాపులను బిసిల్లో చేర్చడ మనేది తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప అన్నారు. కొందరు స్వలాభం కోసం కాపులను రెచ్చగొడు తున్నారన్నారు. కాపులను బిసిల్లో చేర్చాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన ఆశయమన్నారు. కావుల సంక్షే మానికి కట్టుబడిన వ్యక్తి చంద్రబాబే అన్నారు. కాపులకు మేలు చేసేది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు చినరాజప్ప.

భారతదేశంలో 65 శాతం యువత వుంది : కోడెల

(వెలగపూడి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : భారతదేశం యొక్క బలం యువతేనని దేశంలో 65శాతం మంది యువత ఉందని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివ ద్ధి సంస్థ మరియు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల ముందస్తు శిక్షణా కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెలరోజుల శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం రాబోయ్యే కొన్ని సంవత్సరాల్లో అభివద్ధి చెందిన దేశాల సరసన చేరుతుందనే నమ్మకం యువత వల్లనే వస్తుందన్నారు. దేశంలో 45శాతం కన్న తక్కువ వయస్సు ఉన్న యువ శక్తి 65శాతం ఉందన్నారు. దేశ రక్షణకు ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికా దళాలు ఎనలేని క షి చేస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంపై అవగాహన, స్కిల్స్ పెంచుకుంటే వారి కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అలా కాకుండా చెడు వ్యసనాలకు బానిసలైతే నిరుద్యోగం, పేదరికం తో వారి కుటుంబంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. కాబట్టి యువత చెడు వ్యసనాలు, బద్ధకం వదిలి కష్టపడడం అలవాటు, సమాజంపై అవగాహన, సిల్స్ పెంచుకోవాలని పిలువునిచ్చారు. ఇక్కడ ట్రైనింగ్ తీసుకునే యువకులు ఈ 30రోజులు అనుక్షణం వారి కుటుంబం, దేశం దృష్టిలో పెట్టుకొని కష్టపడాలని అయితే మీ భౌవిష్యత్ మొత్తం సంతోషంగా ఉంటారని పిలువునిచ్చారు. యువత నాకు నా తల్లిదండ్రులు, దేశం ఏంచేసిందనే మనస్థత్వం వదిలిపెట్టి నేను నా తల్లిదండ్రులకు, దేశానికి ఏం చేస్తున్నామన్నది ప్రశ్నించుకుంటే అభివద్ధి చెందుతారని ఆయన అన్నారు. వుట్టేటవ్వుడు ఎవ్వరూ గోప్పవారిగా వుట్టరని వారు పడిన కష్టమే వారిని గోప్పవారిని చేస్తుందన్నారు. ఇక్కడ ట్రైనింగ్ తీసుకొనే యువత ఈ 30రోజులు కష్టపడి ఉద్యోగాలు సంపాదించి మీ తల్లిదండ్రులకు, దేశానికి సేవలందించాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పీకర్‌తో పాటు నరసరావుపేట మున్సిపల్ చైర్మెన్ నాగసరవు సుబ్బరాయ గుప్తా, కాలేజీ యాజమాన్యం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

ఐదేళ్లలో నవభారతం

భారతంలో పేదరికానికి చోటులేదన్నారు. దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్‌తో దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు. పన్నులు చెల్లించడాన్ని ప్రతిఒక్కరూ తమ విధిగా నిర్వర్తించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలువుతో కోటి కుటుంబాలకు పైగా స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకొనేందుకు ముందుకు రావడంతో వంటగ్యాస్‌ను దేశంలో అనేక వంటగదులకు చేరువ చేయగలిగామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నవభారత నిర్మాణానికి ప్రభుత్వాల సంకల్పం ఒక్కటే సరిపోదని, దానికి ప్రజల మద్దతు కూడా ఎంతో అవసరమని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. ప్రజలే అసలైన నవభారత నిర్మాతలని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్, నోట్లరద్దు ప్రక్రియ, జీఎస్టీ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు ప్రజలు అంగీకారం తెలిపారని రాష్ట్రపతి కోవింద్ అన్నారు. సకాలంలో పన్నుల చెల్లించడాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, తద్వారానే నవభారత నిర్మాణం జరుగుతుందని, ఆ మేరకు అందరమూ ప్రతిజ్ఞచేయాల్సిన అవసరం ఉందని కోవింద్ అన్నారు. మహిళలు, దివ్యాంగులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కాగా సాయుధ, పారా మిలటరీ బలగాల సిబ్బందికి 112 గ్యాలంట్రీ అవార్డులు ఇచ్చేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. 5 కీర్తిచక్ర, 17 శౌర్యచక్ర, 85 సేనా పతకాలు, 3 నవ్ సేనా, 2 వాయు సేన పతకాలకు ఆమోదం తెలిపారు.

దూరం పెట్టిన వైఎస్

డిసెంబర్‌లోవు 6354 ఇండ్లను నిర్మిస్తామన్నారు. సెప్టెంబర్‌లో 1776, అక్టోబర్ లో 1872, నవంబర్‌లో 1175, డిసెంబర్‌లో 1560 ఇండ్లను పూర్తి చేస్తామని, సీఎం చంద్రబాబు టైం బౌండ్ కూడా ప్రకటించారు. వైకుంఠం పేరుతో తిరుపతిలో అతి పెద్ద టౌన్ షిప్ నిర్మించి.. తిరుపతిని సుందరనగరంగా, నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు.

ఎన్నికలప్పుడే నిద్రలేచే చంద్రబాబు

ఏ ఒక్క హామీనీ నెరవేర్చకపోగా, కొత్త హామీలిస్తూ నంద్యాల ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆరో రోజు నంద్యాల పట్టణంలో ఆయన పర్యటించారు. స్థానిక గిరినాథ్ సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అక్రమాలు చేసి సంపాదించిన డబ్బుతో 21 మంది ఎమ్మెల్యేలను కొన్న చంద్రబాబు ప్రజలను కూడా కొనేయొచ్చనే అహకారంతో వస్తున్నారని జగన్ మండిపడ్డారు. "గడిచిన మూడేళ్లలో కర్నూలు జిల్లానుకానీ, నంద్యాలనుకానీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు పట్టించుకోలేదు. కానీ ఇవాళ ఇక్కడే మకాం వేశారు. కారణం వైసీపీ అభ్యర్థిని పోటీలో పెట్టినందుకే. ఒకవేళ వైసీపీ పోటీకి దిగకపోయి ఉంటే, ఇన్ని నిధులుకానీ, ఇన్ని శంకుస్థాపనలుగానీ జరిగేవికావు. దీని ద్వారా మనకో విషయం స్పష్టంగా అర్థం అవుతుంది కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకొస్తారు, ఎన్నికల్లో తమ పార్టీని గెలిపిస్తే సీఎం గారు ఇంటికో కేజీ బంగారం, స్విఫ్ట్ కారు ఇస్తామంటారేమో, గడిచిన మూడేళ్లుగా చంద్రబాబుగారు ఇసుక దందా, లిక్కర్ మాఫియా, రాజధాని భూములు.. ఇలా ఏదిపడితే దాంట్లో అక్రమంగా సంపాదించారు. ఆ సొమ్ముతో 21 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారు. ఇప్పుడు నంద్యాలలో గెలుపు కోసం ఇంటికో బంగారమో, ఇంటికో స్విఫ్ట్‌కారో ఇస్తామని అంటారేమో, మనిషికో రూ.5వేలు చేతిలో పెట్టి, జేబులో నుంచి దేవుడి ఫొటో తీసి ఓటు వేయాల్సిందిగా ప్రమాణం చేయించుకుంటున్నారు టీడీపీ నాయకులు. కానీ ఒక్క విషయం మాత్రం నిజం పాపాన్ని గెలిపించాలని కోరేది దెయ్యాలు మాత్రమే, దేవుళ్లు కానే కాదు, సరిగ్గా మూడేళ్ల కిందట 2014, ఆగస్టు 15న ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు కర్నూలులో జాతీయ జెండా ఎగురవేసిన సందర్భంలో ఆయన కర్నూలు జిల్లాకు ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయి.

మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

తెలిసింది. సినీ రంగంలోని 18 ఏళ్లలోపు బాలుడికి కూడా ఇచ్చినట్లు సమాచారం. పబ్బులు, ఈవెంట్లలోనే ఎక్కువగా సరఫరా చేసినట్లు నిందితులు అంగీకరించారు. కొకైన్ కోసం ఫోన్ చేసిన వారికి తన ముఠా సభ్యుడు పంపించే వాడినని అంగీకరించాడు. సినీ నటులతోపాటు కొంతమంది టీవీ సీరియల్స్‌లో పని చేస్తున్న వారికి కూడా డ్రగ్స్ సరఫరా చేశానని వెల్లడించినట్లు తెలిసింది. కొందరు సినీగాయకుల పేర్ల సైతం ఉన్నట్లు సమాచారం. అనతికాలంలో సినీ నటుల విచారణ ముగిసిన తర్వాత బుల్లి తెర నటుల విచారణ చేపట్టే అవకాశాలున్నట్లు సమాచారం. పట్టుబడిన డ్రగ్స్ రాకెట్ నుంచి రూ.10లక్షల విలువెన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ తెలిపారు. ముఠా సభ్యులు గాబ్రియేల్‌తో పాటు నవ్యంత్, అంకిత్ పాండే, ఘనత్‌కుమార్‌రెడ్డిలను అదుపులోకి తీసుకోగా.. మరో సభ్యులు పవన్‌కుమార్‌రెడ్డి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఘటనలు చూడలేదు: మోత్కుపల్లి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేరెళ్ల ఘటనపై టీటీడీపీ నేత మోత్కుపల్లి నర్సింహులు చలించిపోయారు. నేరెళ్లలో కులం పేరుతో దూషిస్తూ దళితులను కొట్టారని, మత్తుమందు ఇచ్చి చితకబాదారని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఘటనలు చూడలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే... సీఎం కేసీఆర్ చరిత్రలో ఇది మాయనిమచ్చ అవుతుందని వ్యాఖ్యానించారు. ఎస్ఐపై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని మోత్కుపల్లి డిమాండ్ చేశారు. ఇసుక దోపిడీ చేస్తుంటే మైనింగ్ మాఫియా అనక ఏమనాలని ప్రశ్నించారు. మైనింగ్ మంత్రిగా కేటీఆర్‌కు బాధ్యత లేదా అని మండిపడ్డారు. విదేశాల్లో వ్యాపారానికి అడ్డుతగులుతున్నారనే.. నేరెళ్లలో దళితులను చితకబాదారని ఆయన ఆరోపించారు. కాగా...ఇటీవల నేరెళ్ల బాధితులు మీడియాతో తమ భాదను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తమకు ప్రాణహాని ఉందని, కాపాడాలని నేరెళ్ల బాధితులు పెంట బానయ్య, కోల హరీశ్, పసుల ఈశ్వర్, గందం గోపాల్, చెప్యాల బాలరాజు, బత్తుల హరీశ్ వేడుకున్నారు. 40 రోజుల తరువాత పరామర్శ కోసం వచ్చిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్‌కు ఇన్ని రోజులూ తమ ఆక్రందనలు వినిపించలేదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నేరెళ్ల ఘటనపై గవర్నర్‌కు అఖిలపక్షం ఫిర్యాదు

- అమాయక దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషం
- వెంటనే జిల్లా ఎస్పీని సస్పెండ్ చేయాలి
- ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలి
- బాధితులకు పరిహారం చెల్లించి, భద్రత కల్పించాలి
- ఇసుక మాఫియాతో కేటీఆర్‌కు సంబంధాలు
- బాధిత కుటుంబాలను పరామర్శించే తీరక స్థానిక ఎమ్మెల్యేకు లేదా?
- మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేశాం
- ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విపక్షాల డిమాండ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిరిసిల్ల రాజన్న జిల్లాలోని నేరెళ్లలో దళితులపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి అఖిలపక్ష నేతలు సోమవారం ఉదయం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసేలా డీజీపీని ఆదేశించాలని నేతలు గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో దళితుల జీవితాలకు విలువ లేకుండా పోయిందని, ఇసుక మాఫియాతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని గవర్నర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరెళ్ల దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిలో ఎస్పీ పాత్ర ఉందని, లారీని తగలబెట్టిన వారిని వదిలేసి అమయాకులను అరెస్ట్ చేశారని వారు గవర్నర్‌కు వివరించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టేలా డీజీపీని ఆదేశించాలని, బాధితులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని, బాధితులకు పరిహారం చెల్లించి భద్రత కల్పించాలని కోరారు. గవర్నర్‌ను కలిసిన వారిలో తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్ అలీ టీడీపీ నేతలు రేవంత్‌రెడ్డి, ఎల్.రమణ, మోత్కుపల్లి నర్సింహులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం రాజ్‌భవన్ బయట నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నేరెళ్ల ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా



సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్ స్పందించిన తీరు సరిగా లేదన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించే సమయం కూడా ఆయనకు లేదా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇప్పటికైనా ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని.. బాధితులకు న్యాయం చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఇసుక మాఫియాతో కేటీఆర్‌కు సంబంధాలున్నాయని ఆరోపించారు. దళితులపై దాడి విషయంలో ఎస్పీని కాపాడుతున్నది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. దాడిలో ఎస్పీ నేరుగా పాల్గొన్నారని వారు వివరించారు. దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలన్నారు. లారీల కాల్చివేతతో సంబంధంలేని ఎనిమిది మంది అమాయకులను అరెస్టు చేశారని తెలిపారు.

జెండా పండుగకు తిరుపతి సిద్ధం

- ఏర్పాట్లను పర్యవేక్షించిన జీఏడీ కార్యదర్శి శ్రీకాంత్
- పూర్తిస్థాయిలో పరేడ్‌కు సన్నద్ధమైన పోలీస్ యంత్రాంగం

(తిరుపతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఏడు పదుల జెండా పండుగకు ఏడు కొండల చెంత ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. రాష్ట్ర స్థాయి వేడుకలకు ఆతిథ్యమిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమైంది. శనివారం ఆంధ్రప్రదేశ్ సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, చిత్తూరు జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ప్రొటోకాల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ అశోక్‌బాబు ఏర్పాట్లను పరిశీలించారు. సాయంత్రం జీఏడీ



కార్యదర్శి శ్రీకాంత్ సాయంత్రం అధికారులతో అంతర్గతంగా సమీక్షించారు. చిత్తూరు కలెక్టర్ ప్రద్యుమ్న, ఏపీఎస్పీ ఐజీ మీనా, అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్‌రావు, ఏపీఎస్పీ డీఐజీ విజయకుమార్, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, జేసీ గిరీషా, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరి కిరణ్, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, జేసీ 2 చంద్రమౌళి ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్యాలరీల్లో 5,580 మందికి వీలుగా సీట్లు కేటాయించారు. వీటిలో 2,160 వీవీఐపీలు, వీఐపీలకు నిర్దేశించగా, 3,420 విద్యార్థులు, సాధారణ ప్రజానీకానికి కేటాయించారు. ఎ1, ఎ2, బి1, బి2 గ్యాలరీలను వీవీఐపీలు, వీఐపీలకు కేటాయించారు. ముఖ్యమంత్రి వేదిక వద్ద ఏర్పాట్ల బాధ్యతను చిత్తూరు డ్వామా పీడీ కూర్మనాథ్‌కు అప్పగించారు. వీఐపీ గ్యాలరీ బాధ్యతలు డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాశ్‌రెడ్డికి కేటాయించారు. పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు ఆదివారం రాత్రికల్లా పూర్తి కావాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న యంత్రాంగాన్ని ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల నమూనా ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ పరేడ్గను ఏపీఎస్పీ ఐజీ మీనా పర్యవేక్షించారు. పోలీస్ శాఖతో పాటు ఎన్‌సీసీ, సైనిక్‌స్కూలు, సొసైటీ, స్కౌట్, మాజీ సైనికులు ఎలాంటి తడబాటు లేకుండా కవాతు నిర్వహించారు.

ఆయుష్షు ఆసుపత్రిని సందర్శించిన సీఎం

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా అల్లవరం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై విజయవాడలోని అయూష్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న ముఖ్యమంత్రి సన్నిహితుడు, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం బి.కొండేపాడుకు చెందిన మేకా వీరవెంకటసత్య వరప్ర సాద్‌ను సోమవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పరామర్శిం చారు. చికిత్స అందిస్తున్న అయూష్ వైద్యుల నుండి వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురై తీవ్రగాయాలతో ఆయూష్ ఆసుపత్రిలో చికిత్స కొరకు చేరిన వరప్రసాద్‌కు ఐ.సి.యూ నందు నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ వైద్య సహాయాన్ని అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని డాక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం



ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వరప్రసాద్‌కి మెరుగైన వైద్యసహాయం వెరే ఏదైన ఆసుపత్రిలో లభిస్తుందని కుటుంబ సభ్యులు భావిస్తే ఆ ఆసుపత్రికి తరలించి వైద్యసహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. వైద్యపరంగా అన్ని విధాల ఆదుకుంటానన్నారు. త్వరలో ఆయన కోలుకోవాలనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య మంత్రి అక్కడ నుండి బయలుదేరి గన్నవరం చెరుకుని అక్కడ నుండి తిరుపతికి వెళ్లారు. ఈ సందర్శన సమయంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వ రరావు, కావు కార్పొరేషన్ చైర్మన్ సి.హెచ్ రామానుజయ, ఎం.వి.వి.ఎస్. వరప్రసాద్ కుటుంబ సభ్యులు, ఆయూష్ ఆసుపత్రికి చెందిన ఎం.డి కోదూరు గోపాలకృష్ణ, చైర్మన్ వై.రమేష్‌బాబు, ఎల్.వి.యస్ రాజశేఖర్, పి.యస్.యస్ చౌదరి, కె.కిషోర్‌బాబు, కె.ఎల్.వి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



వేములవాడ ఆలయంలో భక్తుల రద్దీ

సిరిసిల్ల, మేజర్‌న్యూస్ : వేములవాడ రాజ రాజేశ్వరస్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి లఘు దర్శనం అమలు చేశారు. స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, సాయంత్రం భీమేశ్వరాలయంలో మహా లింగార్చన, కృష్ణాష్టమి సందర్భంగా వైష్ణవ ఆలయంలో ప్రత్యేక పూజలు, సాయంత్రం భీమేశ్వరాలయంలో ప్రదోష పూజ నిర్వహించనున్నారు.

గ్రామ పంచాయతీల పటిష్ఠానికి కృషి : జూపల్లి



నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్ : దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పెద్ద కొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను పటిష్టపరిచేందుకు సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వరంగల్‌పై పట్టు బిగిస్తున్న టిఆర్ఎస్!

- నగరంపై పట్టు కొనసాగించేందుకు టిఆర్ఎస్ ప్రయత్నాలు
- హన్మకొండలో వినయ్, వరంగల్‌లో కొండా దంపతుల హవా
- మేయర్ నరేందర్, కుడా యాదవరెడ్డిలను పట్టించుకోని అధికారులు
- అధికార పార్టీని దీటుగా ఎదుర్కోవాలని స్కెచ్‌లు గీస్తున్న కాంగ్రెస్
- క్యాడర్‌ను పెంచుకునే పనిలో భారతీయ జనతా పార్టీ
- ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని వామపక్షాల నిర్ణయం
- తెలుగుదేశం పార్టీని పట్టించుకోని ముఖ్య నాయకులు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమంలో అగ్రబాగాన నిలిచిన ఓరుగల్లులో పట్టు పెంచుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఇప్పటికే నగరంలో పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పలు మార్లు పర్యటించగా టిటిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సైతం ప్రభుత్వంపై పోరులో పాల్గొన్నారు. అధికార టిఆర్ఎస్ పార్టీ తన బలం పెంచుకునేందుకు రకరకాల ఎత్తులు వేస్తుంది. అందులో బాగంగా వరంగల్ నగరాన్ని ప్రయోగ శాలగా ఎంచుకుంది. రాష్ట్రంలోనే రెండవ పెద్ద నగరంగా ఓరుగల్లుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. హైదరాబాద్ తర్వాత వరంగల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్వయానా ముఖ్యమంత్రి కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. ఈ రోజు నర్సన్న పేట, ఎర్రవల్లి గ్రామాలలో డబుల్ బెడ్‌రూంలు పూర్తయి సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. కానీ అంతకంటే ముందే వరంగల్ నగరంలో వీటిని పూర్తి చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు.

సరిగ్గా ఏడాదిన్నర క్రితం నగర పర్యటనకు అకస్మాత్తుగా వచ్చిన ముఖ్య మంత్రి శివారు ప్రాంతాలలోని మురికి వాడలను సందర్శించారు. దాదాపు ఏడు కాలనీల రూపు రేఖలు మార్చా లని ప్రయత్నించారు. ఆయా కాలనీలలో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. కానీ వామపక్ష పార్టీలు ఆ ప్రక్రియను అడ్డుకోవడంతో ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది. ఏడు కాలనీలకు బదులు మూడు కాలనీ లకు కుదించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు సంకల్పించారు. అయినప్పటికి అనేక అవాంతరాలు ఎదురు కావడంతో పూర్తి కాలేదు. నగర శివార్లను కలుపుకుని ఔటర్‌రింగ్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఖాజీపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జీ కి సమాంతరంగా మరో బ్రిడ్జీని నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేశారు. ఇలా అభివృద్దిని పరుగులు పెట్టించ డం ద్వారా నగరంలో పాగా వేయాలని అధికార పార్టీ స్కెచ్‌లు గీస్తుంది. గ్రేటర్ వరంగల్‌ను ఆనుకుని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అన్ని కూడ టిఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. నగర పరిధిలో రెండు అసెంబ్లీ సెగ్మెంట లోను వరంగల్ పశ్చిమకు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, తూర్పు నియో జక వర్గానికి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిద్దరు మాస్ లీడర్లుగా ప్రజలలో గుర్తింపు ఉన్న వారు కావడం విశేషం. ఇద్దరు నేతలకు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సత్సంబంధాలున్నాయి. ఆ పలుకుబడితో నిధులను తీసుకు రావడంలో పోటీపడుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి టిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

వరంగల్‌లో పాగా వేయాలని కలలు కంటున్న కాంగ్రెస్

ఓరుగల్లు నగరంలో ఎలాగైనా పాగా వేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కలలు కంటుంది. హస్తం పార్టీ అధికారంలో ఉన్నపుడు నగరంలో ఆ పార్టీకి తిరుగు లేకుండా ఉండేది. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో మాజీ మంత్రి బసవరాజ్ సారయ్య ఎదురు లేకుండా నాలుగు సార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాదించారు. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఛైర్మన్‌గా వ్యవహరించిన ఆయన ఇటీవల టిఆర్ ఎస్‌లో చేరారు. మరో ముఖ్య నేత బండా ప్రకాశ్ కూడా పార్టీ వీడారు. దీంతో వరంగల్ నగర కాంగ్రెస్ బాధ్యతలను రాజనాల శ్రీహరి చూసుకుంటున్నారు. కొండా దంపతులను ఎదుర్కొని పార్టీని నిలబెట్టాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. ముస్లిం మైనారిటీ వర్గాలను కలుపుకుంటు ముందుకు సాగిపోతున్నారు. హన్మకొండ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే లేకుండా దాదాపు ముప్పయి సంవత్సరాలు అవుతుంది. పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్న నాయిని రాజేందర్ రెడ్డి ఈ నియోజకవర్గంలో పట్టు పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.

కానీ అధిష్ఠానం ఆయనను కాదని ఎర్రబెల్లి స్వర్ణకు అవకాశాలు ఇస్తుండ దంతో వెనక్కి తగ్గారు. ఇటీవల జరిగిన కార్పోరేషన్ ఎన్నికలలో పార్టీ నగరాధ్యక్షులుగా ఉన్న తాడిశెట్టి విద్యాసాగర్ కాంగ్రెస్‌ను వదిలి టిఆర్ఎస్‌లో చేరారు. ఆయన కార్పోరేటర్‌గా ఎన్నికయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఇక్కడ కేవలం ఒకే ఒక్క డివిజన్‌లో గెలుపొందింది. అయితే ఈ ప్రతికూల పరిస్థితుల మధ్య కాంగ్రెస్ పార్టీ నగరంలో పట్టు పెంచుకునే వ్యూహాలకు పదునుపెట్టింది. పొన్నాల రంగం లోకి దిగారు. స్థానిక ఎమ్మెల్యే లుగా ఉన్న వినయ్‌భాస్కర్, కొండా సురేఖలపై ఉన్న వ్యతిరేకతను ఆసరాగా చేసుకుని పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆయన ప్రణాళికలు రచిస్తునారు.



ప్రజా ఉద్యమాలను నిర్వహించేందుకు వామపక్షాల ప్రయత్నాలు

గతంలో వరంగల్ నగరంలో వామపక్ష పార్టీలకు మంచి ఓటు బ్యాంకు ఉండేది. ఇళ్ల స్థలాలు, నగరంలో మౌళిక సదుపాయాల కల్పనకు ఆ పార్టీలు పోరాటాలు నిర్వహించాయి. కానీ టిఆర్ఎస్ సర్కార్ ఏర్పడిన నాటి నుండి ఉద్యమాలకు దూరంగా ఉంటుండడంతో కాస్తా ఇబ్బందులు ఏర్పాడ్డాయి. అయినప్పటికి నగర శివారు ప్రాంతాలలో ఉనికిని కాపాడుకుంటున్నాయి. ఆయా పార్టీ అధ్వర్యాన ఏర్పాటు చేసిన కాలనీలలలో ఇంకా కమ్యూనిస్టుల హవానే కొనసాగుతుండగా భారతీయ జనతా పార్టీ మేదావి వర్గంలో పట్టు పెంచుకనే వ్యూహంతో ముందుకు సాగుతుంది. తనకున్న ఓటు బ్యాంకును పెంచుకోవడం ద్వారా రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ప్రధాన పార్టీలను దీటుగా ఎదుర్కోవాలని కమలనాథులు ప్రణాళికలు రచిస్తున్నారు. టిడిపి చాలా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుండగా ఆ పార్టీని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వరంగల్ అర్బన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఈగ మల్లేశం తూర్పు నియోజకవర్గంపై దృష్టి కేంద్రీకరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఇక్కడి నుండి పోటీ చేసేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.పశ్చిమ నియోజకవర్గం అనాథగా మారింది. అనిశెట్టి మురళి అర్బన్ అధ్యక్షులుగా కొనసాగిన సమయంలో కాస్తో, కూస్తో క్యాడర్ ఉండేవారు. కానీ ఆయన అధికార పార్టీలోకి జంప్ చేయడంలో ఉన్న నలుగురు చెల్లా చెదురయ్యారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే నగరంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్యే పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.


రెండు కిలోల గంజాయి స్వాధీనం

అక్రమంగా గంజాయి అమ్ముతున్న ఎండి గౌస్ అరెస్టు



సూర్యాపేటక్రైం, మేజర్‌న్యూస్ : సూర్యాపేట పట్టణంలోని అన్నాదురై నగర్‌లోని ఓఇంటిలో గంజాయి అమ్ముతూ యండి గౌస్ పట్టుబడిన సంఘటన సోమవారం చేటుచేసుకుంది. సూర్యాపేట పట్టణ పోలీసు సేష్టన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ సునీతామోహన్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా అబ్బాసియా కాలనీ చెందిన యండి గౌస్ తండ్రి ఇబ్రాహిం, వృత్తి పండ్ల వ్యాపారం అను అతను పట్టణంలోని వరి కుప్పల సూరయ్య ఇంటిలో కిరాయి ఉంటు కిలో గంజాయి రూ. 1000/- చోప్పున విక్రయించుండగా పోలీసులకు నమ్మదగిన సమాచారంతో సూర్యా పేట ఇన్స్‌పెక్టార్ వై. మొగలయ్య, క్రైమ్ ఎస్ఐ డేనియల్‌కుమార్, ఐడిపార్టీ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. వెంకన్న, కానిస్టేబుల్స్ సిహెచ్. శ్రీనివాస్, కరుణాకర్, కృష్ణ, హోమ్‌గార్డ్, డి. రాజు లతో సంయుక్తంగా రంగంలో దిగి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని అతని అరెస్టు చేశారు. గత రెండు నెలలుగా సూర్యాపేటలోని అన్నాదురైనగర్‌లో కిరాయి ఉంటూ అరకు సమీపములోని లోగిలి గ్రామనికి వెళ్ళి నాలుగు కిలోల గంజాయి తీసుకవచ్చి పట్టణనికి చెందిన బండారు రవి, యండి అజీజ్ లకు చేరో కిలో అమ్మినట్లు తెలిపారు. ఇద్ద రము కలసి గత రెండు నెలలుగా గంజా యి అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. ఇట్టి కేసు లో యండి. అజీజ్, బండారు రవి, స్వరూప లను అరెస్టు చేయవలసి ఉందని తెలిపారు. గతములో నల్గొండ లో గంజాయి అమ్మిన కేసులు ఉన్నట్లు తెలిపారు.

కిలో ఉల్లి రూ.22కే విక్రయించాలి : సీఎం ఆదేశం



విజయవాడ, సూర్యబ్యూరో : రైతుబజార్లలో కిలో ఉల్లి రూ.22కే విక్రయించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రతి మేజర్ పంచాయితీల్లో రైతు బజార్ ఏర్పాటు చేయాలని అన్నారు. డ్వాక్రా మహిళల ద్వా రా కూరగాయల సాగు ప్రోత్సహించాలని తెలిపారు. డిమాండ్‌కు తగ్గ సరఫరాతోపాటు ధరలపై నియంత్రణ ఉండాలన్నారు. రైతుబజార్ల వ్యవస్థ, ఉద్యాన శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. అగ్రివాచ్‌పై పూర్తి దృషేంద్రీకరించాలన్నారు.

బాంబును తిన్న గేద - చిద్రమైన అవయవాలు




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నగరంలోని మియాపూర్‌లో చెత్త డంపింగ్ యార్డులో పేలుడు సంభవించింది. చెత్తకుప్ప లోని పేలుడు పదార్థాన్ని ఓ గేదె నమల డంతో పేలుడు సంభ విం చింది. పేలుడు దాటికి గేదె శరీ రం తునా తునకలైంది. గేదె తల 500 మీటర్ల వరకు ఎగిరిపడింది. పెద్దఎత్తున శబ్ధం రావడంతో స్థానికులు భయాం దోళన చెందారు. పేలుడు శబ్దం దాదాపుగా రెండు కిలోమీటర్ల వరకు వినిపిం చిందని వారు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే మియాపూర్ సీఐ హరిశ్చంద్రారెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు. సీఐతోపాటుగా డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగింది. ఇంకా ఏమైె నా పేలుడు పదార్థాలున్నాయా? అసలు పేలుడు పదార్థం ఇక్కడికి ఎలా చేరింది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడు మృతి




నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం ఎర్రసాని గూడెం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడు దుర్మరణం చెందారు. కొత్తగూడెం నుం చి హైదరాబాద్ వైపు వస్తున్న కారు ముం దు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరు మృతి చెందగా..మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు.ఈ దుర్ఘటనలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ కుమారుడు విజయ్ కుమార్, ఆయన అత్తగారు అక్కడికక్కడే మృతి చెందారు. విజయ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ ప్రసూతి ఆస్పత్రితో వైద్యులుగా పనిచేస్తున్నారు. ప్రమాదంలో ఆయన భార్యతోపాటు మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

వరుస సెలవులు... కిటకిటలాడిన రైళ్లు, బస్సులు



విజయవాడ, సూర్య బ్యూరో : వరుస సెలవుల నేపథ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్, బస్టాండు జనసంద్రంగా మారింది. మంగళవారం వరకు వరుస సెలవులు ఉండడంతో ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు, బస్సులు, ప్రత్యేక రైళ్లన్నీ రైళ్లు కిక్కిరిసి నడిచాయి. విజయవాడ నుంచి ఉదయం బయలుదేరు పినాకిని, రత్నాచల్, శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, లింక్, ప్రశాంతి, యశ్వంత్‌పూర్, జన్మభూమి, కష్ణా, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, రాత్రి హౌరా, సికిం ద్రాబాద్ వెళ్లే రైళ్లల్లో, బస్సుల్లో నిల్చునేందుకు కూడా చోటు దొరకకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇక రాత్రి సమయాల్లో నడుస్తున్న రైళ్లు కూడా రద్దీగా ఉన్నాయి.

జంట హత్య కేసులో నిందితుల అరెస్టు!



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : జయశంకర్ జిల్లా మంగపేట మండలం కమలాపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ప్రాంతంలో సంచలనం రేకిత్తించిన ఈ హత్యలకు సంబందించి ఏడుగురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్‌లో ఎఎస్పీ రాహుల్ హెగ్డే ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. న ర్రా శ్రీను, కళ్యాణ్‌లను హత్య చేసిన భూక్యా రాజు, రవి, లచ్చు, రాము, శ్రీకాంత్, దేవేందర్,లను అరెస్టు చేశా మన్నారు. వారం రోజుల క్రితం నిందితులకు సంబంధించిన అమ్మాయిని శ్రీను వేదిస్తున్నాడని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే శ్రీనుతో ఆ అమ్మాయికి వివాహేతర సంబంధం ఉందని స్థానికులు వెల్లడించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేయ లేక పోయారు. కాగా నర్రా శ్రీను భార్య ప్రస్తుతం గర్భవతి కావడంతో వారి కుటుంబ సభ్యులు నిందితులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నారు. హత్యలు జరిగిన వారం రోజులలో నిందితులను పోలీసులు పట్టుకోవడంతో ఉన్నతాధికారులు సిబ్బందిని అభినందించారు.

‘ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కుట్రలు’



కరీంనగర్, మేజర్‌న్యూస్ : చనిపోయిన వారి పేర్లతో కోర్టులో కేసులు వేస్తూ కాంగ్రెస్ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తుందని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హుస్నాబాద్ లోని గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులపైనా కేసులు వేశారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా గౌర వెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. పందిళ్లలో 133/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంత్రులు హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వరదలో కొట్టుకుపోతామనే భయంతోనే ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు.ఉనికి కోసమే కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలు తాపత్రయపడు తున్నా యన్నారు. యూపీ సీఎం నియోజకవర్గంలో 70 మంది చిన్నారులు ఆక్సిజన్ అందక చనిపోతే పట్టించుకోని బీజేపీ.. తెలంగాణలో అధికారంలోకి వస్తా మనడం విడ్డూరం ఉందన్నారు. బీజేపీ ముందు అధికారంలో ఉన్న రాష్ట్రా లను చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. హుస్నాబాద్‌లో ఏ పార్టీ చేయని అభివృద్ధిని మూడేళ్లలోనే చేశామన్నారు. హుస్నాబాద్‌లో 70 ఏళ్లలో 7 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉంటే..మా ప్రభుత్వం 7 నెలల్లో 7 సబ్‌స్టేషన్లను మంజూరు చేసిందన్నారు.

నకిలీ సర్టిఫికెట్ల ముఠా అరెస్ట్



హైదరాబాద్,మేజర్‌న్యూస్: నకిలీ సర్టిఫికెట్లు తయారుచేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో ఓ ప్రైవేట్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ ఉన్నారు. వారి వద్ద నుంచి 430 నకిలీ సర్టిఫికెట్లు, 170 రబ్బర్ స్టాంప్‌లు స్వాధీనం చేసుకున్నారు. 500 నుంచి 700 వరకు నకిలీ సర్టిఫికెట్లను విక్రయించినట్లు అధికారులు గుర్తించారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ నకిలీ సర్టిఫికెట్లను విక్రయిస్తున్న వీరు.. ఒక్కో సర్టిఫికెట్‌కు లక్ష నుంచి 2 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు అధికారుల చెప్పారు. ఈ వ్యవహారంలో ఐదుగురు వ్యక్తుల్ని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన అనంతరం సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి మాట్లాడారు. నిందితుల్లో బీఈడీ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ ఉన్నట్టు తెలిపారు. లచ్చిరెడ్డి అనే వ్యక్తి ఈ నకిలీ ధ్రువీకరణ పత్రాలను దిల్‌సుఖ్‌నగర్‌లో ఫొటోషాప్ నేర్చుకొని తయారు చేసినట్టు పోలీసులు నిర్థారించారు. లచ్చిరెడ్డితో రబ్బర్ స్టాంప్‌లు తయారుచేసే వారు కూడా జత కట్టారని అన్నారు. అతడికి కొందరు ఏజెంట్లు కూడా ఉన్నారని తెలిపారు. అయితే, ఇదో రాకెట్‌లాగా వ్యాపించడంతో నిందితులపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని నగర పోలీస్ కమిషనర్‌కు నివేదించనున్నట్టు ఆయన చెప్పారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిపై పీడీ యాక్టు ప్రయోగిస్తేనే ఇలాంటి వాటికి కళ్లెం వేసినట్లు అవుతుందని అన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్లు కొట్టిన విద్యార్థులు



భానుపురి, మేజర్‌న్యూస్ : శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో సోమవారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో గల శ్రీమేధ, త్రివేణి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉట్లు కొట్టి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి. వీరయ్య , చైర్మన్ యండి. ఫజ్లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండగ

సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద బంజారుల పవిత్ర తీజ్ పండగను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తీజ్ నిమార్జన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాశ్, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయమార్కెట్ ఛైర్మన్ వై. వెంకటేశ్వర్లు వైస్ ఛైర్‌పర్సన్ నేరేళ్ళ లక్ష్మీ, వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,





కౌన్సిలర్స్ కల్లెపల్లి మహేశ్వరి, తహేర్ పాషా, గండూరి రమేష్ వ్యవసాయ డైరెక్టర్‌సల్మామస్తాన్ లు హజరై తీజ్ ఉత్సవంలోపాల్గొని వారు మాట్లాడుతూ పచ్చని పంటలతో పసిరిసిరులు పండాలని, వివాహాలు కావలసిన యువతులకు మంచి వరుడు దొరకాలని నమ్మి 9 రోజుల పాటు బుట్టలలో వరి గింజలు చల్లి పచ్చని మొలకలు రాగాని గిరిజనలు అందరు కలసికట్టుగా తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకొని చివరి రోజు చెరువుల నిమ్మార్జనం చేశారు. ఎంతో పవిత్రంగా చేసుకొనే పండగ తీజ్ పండగ అని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్యాపేటక్రైం, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పడిన సూర్యాపేట జిల్లాలో




స్వాతంత్రదిన్సోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు స్దిం చేశామని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్‌పి పరిమళహణ నూతన్‌తో కలసి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారి నిర్వహించే స్వాతంత దినోత్సవ వేడుకలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ఇంధన మరియు షేడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతకావిష్కరణ చేస్తా రని పేర్కొన్నారు. ఈవేడుకలలో ప్రభుత్వ పథకాల గురించి అమలు చేస్తున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన మరియు విద్యార్థులచే సంస్కృతిక కార్య క్రమాలు, అవార్డుల ప్రధానం మరియు అర్హులైన లబ్దిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడులకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పి. యాదిరెడ్డి, డార్‌డిఏ పిడి కిరణ్‌కుమార్, ఆర్‌డిఓ ఎస్. మోహన్ రావు, మున్సిపల్ కమీషనర్ వి. సురేందర్, ఏఎస్‌పి గంగారాం, డిఎస్‌పి సునితామోహన్, రమణరెడ్డి, సూర్యాపేట తహశీల్దార్ మముద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్

మాజీ మంత్రి డి. శ్రీధర్‌బాబు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : గిరిజన ప్రజలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాజీ మంత్రి డీ. శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్త సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ గిరిజన ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని వెల్లడించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే గిరిజన ప్రజలకు సంబందించి అటవి గ్రామాల మీదుగా రింగ్‌రోడ్డు పనులు ప్రారంభించామని కాటారంలో రెండు వందల కోట్లతో ట్రైనింగ్ యూత్ సెంటర్‌కు నిధులు మంజూరీ చేసి నిర్వహన పనులు చేపట్టామని అన్నారు. ఈ రోజు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ హయంలో మంజూరీ అయిన నిధులతో రోడ్లు భవనాలు ప్రారంభించుకుంటూ మేము అభివృద్ధి చేస్తున్నామంటూ డప్పులు కొట్టుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాందీ కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. కేంద్రం నుంచి ఎస్సీ, ఎస్టీలకు సంబందించి ఏడున్నర శాతం నిధులు రాష్ట్రానికి వస్తాయని ఆ సొమ్మును ఏ విధంగా ఖర్చు చేస్తున్నారని చెప్పాల్సిన భాద్యత ప్రభుత్వానికి ఉందని ప్రశ్నించారు. అదే విధంగా నూతనంగా ఏర్పడిన జయశంకర్ జిల్లాలో నూతనంగా విదుల్లోకి వచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓలు ముందుగా ఈ ప్రాంతంపై అవగాహన పెంచుకొని ఈ ప్రాంత ప్రజల స్థితిగతులను ఇక్కడ నివసించే ప్రజల జీవన విదానంపై అవగాహన పెంచుకొని తమ విధులు నిర్వహించాలని ఈ సభాముఖంగా తెలుపుతున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ చొక్కయ్య దొర, మాజీ ఎమ్మెల్యే వీర య్య, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ సిటి అధ్యక్షులు శ్రీనివాస్, మహదేవ్‌పూర్ సర్పంచ్ కోట రాజబాబు, నాయకుడు తిరుపతి, శ్రీనివాస్, సమ్మయ్యదొర, రాములునాయక్, ఎర్రయ్య, మహిళా నాయకురాలు రాణీబాయి, గీతాబాయి, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.



పోలవరం ప్రాజెక్టుపై కె.వి.పి. రామచంద్రరావు కపట ప్రేమ : మంత్రి దేవినేని ఉమా

విజయవాడ, సూర్య బ్యూరో : జలయజ్ఞంలో దోపిడి చేసిన మూటలు ఢిల్లీకి మోసినందుకు మొదటిసారి కె.వి.పి రామచంద్రరావుకు రాజ్యసభ సభ్యత్వం వచ్చిందని రెండోసారి రాజ్యసభ సీటు పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలపై తీసుకున్న నిర్ణయాన్ని తొక్కిపట్టి రాష్ట్రపతికి పంపా మని చెప్పడంలో వచ్చిందని జలవనరుశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక జలవనరులశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుపై కె.వి.పి రామచంద్రరావు కపట ప్రేమను ఒలకబోస్తున్నారన్నారు. ఢిల్లీ వేదికగా కపట నాటకాలకు తెరలేపి రాజ్యసభలో పోలవరం ప్రాజెక్టుపై పశ్నలు మీద ప్రశ్నలు వేస్తు న్నారన్నారు. ఇది చాలదన్నట్లు నిస్సుగ్గుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఉత్తరాలు మీద ఉత్తరాలు రాస్తున్నారన్నారు. ఇలా పక్క రాష్ట్రా లైన తమిళనాడు, కర్నాటకలలో చేస్తే రోడ్డు మీద కూడా తిరగని య్యరన్నారు. ఢిల్లీకి మూటలు మోయడంలో దిట్ట అయిన నిన్ను జగన్ అక్రమాస్తుల కేసులో ఎ1 నిందితుడు జగన్, ఎ2 నిందితుడిగా విజయసాయిరెడ్డి, ఎ3 నిందితుడిగా కె.వి.పిని పెట్టాలని కోరారు. పోలవరం ఆథారిటీ ద్వారా ఆర్థిక శాఖకు, నాబార్డ్‌కి 3,600 కోట్ల పనులు చేసినవి పంపామన్నారు. 7 ముంపు మండలాలను పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయకుండానే జూన్ 2 కు ముందే మన భూభాగంలో కలపడం వల్ల పోలవరం కల సాకరమైందన్నారు. మంగళవారం మధ్యాహ్నం పురుషోత్తమపట్నం రెండు పంపుల ద్వారా లెఫ్ట్ కెనాల్‌కు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు.



దోచుకున్నోడికి దోచుకున్నంత?

- **అభివృద్ధి పనుల పేరుతో అన్నవరం సత్తెన్న ఖజానాకు గండి?**
- **గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. కోటి 70 లక్షల పనులకు పాలక మండలి ఆమోదముద్ర**
- **రెగ్యులర్ ఈవో లేకపోవడంతో ఇదే మంచి సమయం అనుకుంటున్న అధికారులు**
- **అన్నవరం దేవస్థానంపై శీతకన్ను వేసిన దేవాదాయ శాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శి**




అన్నవరం, మేజర్‌న్యూస్ : అదో ఆధ్యాత్మిక కేంద్రం.. ఆహ్లాదకర వాతావరణంతో కూడిన ఆలయం.. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని ఆలయం.. ఏటా రూ. 120 కోట్ల ఆదాయం కలిగి ఇంతటి ప్రాముఖ్యత సంతరించుకున్న అన్నవరం దేవస్థానంకు ఒక ఐఎఎస్ స్థాయి అధికారిని నియమించాలి. కానీ ఇక్కడ పరిపాలన సాగిస్తున్నది కేవలం అసిస్టెంటు కమిషనర్ స్థాయి అధికారి. ఇంతకీ విషయమేంటంటే నెల రోజుల కిందట ఇక్కడ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి ఉండేవారు. ఆయనకి విజయనగరం జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ హోదా కల్పిస్తూ దేవాదాయ శాఖ బదిలీ చేసింది. దీంతో ఆయన ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన తరువాత రెగ్యులర్ ఈవోను నియమించాల్సిన దేవాదాయ శాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శిలు కాలం వెల్లబుచ్చుతూ తమ వర్గానికే చెందిన ఏసీ స్థాయి అధికారికి పూర్తి బాధ్యతలు అప్పగించారు. మొదట్లో చెక్ పవర్ లేకుండా నియమించిన దేవాదాయశాఖ ఉన్నతాధికారులు తరువాత చెక్‌పవర్‌ను కూడా ఇచ్చేశారు. ఇదే అదనుగా చూసిన ఏసీ స్థాయి అధికారి ఇక సత్తెన్న ఖజానాకు గండి వేయాలనే ఆలోచనలో పడ్డారు. దేవస్థానం కొండపై ఎక్కడ పడితే అక్కడ వ్రతపురోహితుల దగ్గర నుంచి అర్చకుల వరకు భక్తులను నిలువునా దోచేస్తున్నారు. అయినా పట్టించుకున్న పాపాన పోలేదు. విభాగాల వారీగా తమ వాటాలను నెలసరి మామూళ్ల రూపంలో చెల్లించేయాలంటూ ఉన్నతాధికారులు హుకుం జారీ చేయడం పలు వురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అదే విధంగా రెగ్యులర్ ఈవో ఉన్న హయాం లోనే గతంలో ఏన్నడూ లేనంతగా ఒకే సారి రూ. కోటి 70 లక్షల పనులు చేపట్టేందుకు పాలక మండలి ఆమోదముద్ర కోసం ఎజెండాలను తయారుచేసి సిద్ధం చేశారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా ఇప్పుడు అభివద్ధి పనుల పేరుతో పనులను చేపట్టి సత్యదేవుడి సొమ్ముకు ఎగనామం పెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. రూపాయి ఖర్చు అయ్యే పనులకు పదిరూపాయలు ఖర్చు చేసి అధికారుల ఖజానాను నింపుకునేందుకు సిద్ధమవుతున్నారు. అభివద్ధి పనుల పేరుతో నిర్మాణాలు చేపట్టాలనుకున్న అంశాలను ఒక్కసారి పరిశీలిస్తే... అన్నవరం కొండపైన వనదుర్గ,కొండదిగువన కనకదుర్గ ఆలయాలతో పాటు ప్రసాదం కౌంటర్,తొలిపావంచాలకు రంగులు వేయుటకు రూ.7లక్షలు, సత్యగిరిపై ఆగమ పాఠశాల ప్రాంగణంలో విద్యుద్దీకరణ పనులు చేసేందుకు రూ. 60 లక్షలు, కొండపైన పవర్‌హౌస్ నందు పాతపేనల్ బోర్డు స్థానంలో కొత్త పేనల్ బోర్డు ఏర్పాటు చేయడానికి రూ.14 లక్షలు, కొండదిగువన పవర్‌హౌస్ నందు పాతపేనల్ బోర్డు స్థానంలో కొత్త పేనల్‌బోర్డు ఏర్పాటు చేయడానికి రూ.13లక్షలు, కొండపైన స్వామివారి ప్రధాన ఆలయం వెనుక గల లిఫ్ట్ దగ్గర ఉన్న శయనమందిరం ఎదురుగా జీఐ ప్రొఫైల్ షీట్ షెడ్డు ఏర్పాటు చేయడానికి రూ.2.75లక్షలు, ప్రకాష్‌సదన్ కాటేజీనందు టాయిలె ట్లు కేవలం మరమ్మతులు చేయడానికి రూ.7 లక్షల 65 వేలు, కొండదిగువన గోశాల లోపల పక్కన షెడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, అక్కడే బయట పక్కన షెడ్డు నిర్మాణానికి మరో రూ.10 లక్షలు, కొండపైన బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి రూ.35 లక్షల 49 వేలు, మోటారు మరియు పంపు సెట్లు నిర్వహణ చేసేందుకు సంవత్సరానికి రూ.4లక్షల15వేలు, కొండదిగువన ఉన్న జూనియర్ కళాశాల నందు పురుషుల కొరకు టాయిలెట్లు నిర్మించేందుకు రూ.6 లక్షలు అంచనాలుగా తయారు చేసి పాలకమండలి ఆమోదముద్ర వేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో సత్యదేవుడి సొమ్మును ఖర్చుచేసి తమ ఖజానాలను నింపుకునే ప్రయత్నంలో దేవస్థానం ఉన్నతాధి కారులు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై దేవాదాయశాఖ మరోసారి పునరాలో చించాలని స్థానికులు కోరుతున్నారు.

మొబైల్ టాస్క్‌ఫోర్స్ వాహనాలు ప్రారంభం



విజయవాడ, సూర్య బ్యూరో : ఇతర రాష్ట్రాలకు అనధికారకంగా ఇసుక రవాణాను అరికట్టడం, ధరల నియంత్రణపై జిల్లాలో మొబైల్ టాస్క్‌ఫోర్స్ వాహనాలను ఏర్పాటు చేసి గట్టి నిఘాను వుంచామని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మొబైల్ టాస్క్‌ఫోర్స్ వాహనాలను జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా చేయడంతోపాటు అనధికార ఇసుక తవ్వకాలు, రవాణా, ఆధిక ధరలకు విక్రయించడం వంటి వాటిపై నిఘాను ఉంచామన్నారు. ప్రతి మొబైల్ టాస్క్‌ఫోర్స్ వాహనంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ స్థాయి పోలీస్ అధికారి, రెవెన్యూశాఖకు చెందిన డిప్యూటి తాహశిల్దార్, రవాణాశాఖకు చెందిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు టీమ్‌గా ఉంటారన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నూతన ఇసుక పాలసీ ఆధారంగా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా కేవలం ఇసుక తవ్వకం, లోడింగ్ మరియు అన్‌లోడింగ్, రవాణా చార్జీలను మాత్రమే నామమాత్రంగా వసూలు చేసేలా జిల్లా స్థాయి కమీటి నిర్ణయం తీసుకుందన్నారు. పూర్తి పారదర్శకంగా మీసేవా కేంద్రాలలో నిర్ణయించిన నామమాత్రపు రుసుములను చెల్లించి పొంద వచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతంతో పాటు విజయవాడ ఆర్.డి.వో ఎస్.హరిష్, గనులశాఖ సహాయ సంచాలకులు కె. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పది రూపాయల నాణేలను తిరస్కరిస్తే చర్యలు



కలెక్టర్ బి. లక్ష్మీకాంతం

విజయవాడ, సూర్య బ్యూరో : పది రూపాయల నాణెములను ప్రజల నుండి తీసుకునేందుకు వర్తక, వ్యాపార సంస్థలు, చిల్లర దుకాణములు, ఆటో డ్రైవర్లు నిరాకరిస్తున్నట్లు జిల్లా యం త్రాంగం దృష్టికి వచ్చిందని, దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫె రెన్ ద్వారా అన్ని బ్యాంకర్లతో చర్చించి ప్రజల నుండి పది రూపాయల నాణె ములు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అన్ని బ్యాంకు బ్రాంచిలకు ఆదేశాలు జారీచేసి నాణెములు చలామణిలో ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్తక వాణిజ్య సంస్థలకు సంబందించిన యాజమాన్యం పది రూపాయల నాణెములు ప్రజల నుండి స్వీకరించాలని కలెక్టరు ఆదేశించారు. బ్యాంకులు, వర్తక వ్యాపార సంస్థలు, చిల్లర దుకాణములు, ఆటో డ్రైవర్లు పది రూపాయల నాణెములను తీసుకునేందుకు తిరస్కరిస్తే స్థానిక మండల తహశీల్దార్లలకు ఫిర్యాదు చేయాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని కలెక్టరు హెచ్చరించారు.

విజయవాలో కాపుల ఆత్మీయ సమ్మేళనం



విజయవాడ, సూర్య బ్యూరో: నగరంలోని వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో డిప్యూటీ సీఎం నిమ్మకాయల చిన్నరాజప్ప ఆధ్వర్యంలో కావుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి కావు సామాజిక వర్గానికి చెందిన యువత పెద్దయెత్తున తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నిమ్మకాయల చిన రాజప్ప, కళా వెంకట్రావు, కావు సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యా, ఉద్యోగాల్లో కావులకు రిజర్వేషన్ కల్పన అంశంపై ఈ సమా వేశంలో చర్చించారు. కావు రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో కావులకు రిజర్వేషన్లు తీసేశారని, కావుల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నవారు మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. చదువుకునే రోజుల నుంచే సామాజిక న్యాయం గురించి ఆలోచించానని చెప్పారు. కావుల మనోభావాలను అర్థం చేసుకున్నానని, వీలైనంత త్వరలో మంజునాథ కమిషన్ నివేదిక వస్తుందని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కావాలని కావులు కోరుతున్నారని, బీసీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కావు భవనాన్ని నిర్మిస్తామని, వీలైనంత త్వరలో కావు రిజర్వేషన్ల సమస్య పరిష్కరిస్తామన్నారు. కావులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా చంద్రబాబు భరోసా ఇచ్చారు. "నోరు పారేసుకుంటే విశ్వసనీయత రాదు. నా బాధ్యత గురించి ఎవరూ చెప్పాల్సిన అవసరంలేదు. కావు రిజర్వేషన్లపై జగన్ టీడీపీని విమర్శించడం సిగ్గుచేటు. వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో కావు రిజర్వేషన్లను ప్రస్తావించలేదు. వైసీపీ ప్లీనరీలోనూ కావుల రిజర్వేషన్ల ఊసేలేదు అని చంద్రబాబు ఆరోపించారు.

సిటీ కేబుల్ ఎండీ పొట్లూరి ఇంటికి వెళ్లిన చంద్రబాబు...

సిటీ కేబుల్ ఎండీ పొట్లూరి సాయిబాబు కుమార్తె మేఘన, కౌశల్ దంపతులను ఏపీ సీఎం చంద్రబాబు ఆశీర్వదించారు. సాయిబాబు ఇంటికి స్వయంగా వెళ్లిన చంద్రబాబు నూతన దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. రెండు రోజుల క్రితమే వారి వివాహం జరిగింది. ఆ రోజు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీగా ఉండడంతో పెళ్లికి హాజరుకాలేదు. పెళ్లికుమారుడు కౌశల్ మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి కుమారుడు. చంద్రబాబు వెంట మంత్రి దేవినేని ఉమా, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులున్నారు

జనసేన ఆధ్వర్యంలో
400 అడుగుల భారీ త్రివర్ణ పతాక ప్రదర్శన



విజయవాడ, సూర్య బ్యూరో : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యకర్త, అగ్రిగోల్డ్ బాధితుల కో ఆర్డినేటర్ పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో 400 అడుగుల భారీ త్రివర్ణ పతాకాన్ని నగరంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం యువత నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను స్మరించుకోవడంతోపాటు దేశ రక్షణకై చిరునవ్వుతో ప్రాణాలర్పిస్తున్న సైనికుల త్యాగాలను ఈ దేశ యువత ఎప్పుడూ కొనియాడు తూనే వుంటుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా చేనేత వస్త్రా లను కొనుగోలు చేస్తామని ప్రతిఒక్కరు ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. తద్వారా కొంత మేర అయినా విదేశీ ఉత్పత్తుల అమ్మకాలను నిలువరించే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్, హరీష్ కుమార్, చినబాబు, నాగోతి సాయి తదితరులు పాల్గొన్నారు.

కాపులను ప్రభావితం చేసేందుకు

చంద్రబాబు ప్రభుత్వం మరో వంచనకు దిగింది

ఎపి కాంగ్రెస్ కమిటీ ఎన్. రఘువీరారెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో : నంద్యాలలో ఉప ఎన్నికలు, గత నెల 26 నుంచి ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపథ్యంలో కావులను ప్రభావితం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరో వంచనకు దిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టన్ ఎన్.రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఎపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మంజు నాథ్ కమిషన్ నివేదిక ఏమి అయ్యింది. కమిషన్ ఎటువంటి సిపార్సులు చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. ఏ ప్రతిపాదికన చంద్రబాబు ఇలాంటి వాగ్దానాలు చేస్తు న్నారని ప్రశ్నించారు. మంజునాథ్ కమిషన్ నివేదిక ఎప్పటిలోగా పూర్తి అవుతుం దో స్పష్టం చేయాలని కోరారు.

రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చి పార్లమెంట్ ఆమోదం ద్వారా కావులకు రాజ్యాంగ భద్రత కల్పించాల్సి ఉండగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పరిధిలో తానే కావులకు న్యాయం చేస్తున్నట్లుగా.. మంజునాథ్ కమిషన్ నివేదిక రాకుండానే కావులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అని చెప్పడం కావులను మరోసారి మోసం చేయడమే అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం ఉన్న రిజర్వేషన్‌పై సిలింగ్‌ను పెంచాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న బీసీలను ఎటువంటి కష్టం, నష్టం లేకుండా బీసీలకు రిజర్వేషన్ పెంచాలని, కొత్తగా కావులకు రిజర్వేషన్ ఇవ్వాలనేదే కాంగ్రెస్ విధానమన్నారు. అదేవిధంగా కావుల రిజర్వేషన్ అంశంపై బిజెపి, ఎన్‌డిఏ తన అభిప్రాయం స్పష్టం చేయాలని డిమాండ్గ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే 14 కులాలను బిసిల జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం గత ఆగస్టు 1994 తేదీన జీవో జారీ చేసిందని ఆ జీవో చట్టబద్దమైందని రాష్ట్ర హైకోర్టు వుల్‌బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. గత మూడేళ్ళుగా కావులకు తెలుగుదేశం ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. కావులను అణిచివేస్తున్నారని అన్నారు. కావు అయితే అవు అనే నినాదంతో నిర్బందం అమలు చేస్తున్నారన్నారు. ముద్రగడ పద్మనాభంపై నిర్బందం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

15 నుంచి సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర స్థాయిలో ఉద్యా నరంగంలో జరుగుతున్న ప్రాసెసింగ్, ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ప్రోత్సహించేందుకు మొట్టమొదటి సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో వేదికగా నిలుస్తుందని ఉద్యాన వన శాఖ కమీషనర్ చిరంజీవి చౌదరి చెప్పారు. సోమవారం విజయవాడలోని సిదార్థ కాలేజ్ ఆఫ్ టెల్ మేనేజ్‌మెంట్ అవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సేంద్రీయ పంటల ఉత్పత్తి, మార్కెటింగ్ మరియు నర్సరీ యాజమాన్యం ఉత్పత్తుల ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సి.ఐ.ఐ, ఐకోవా (ఐ.సి.సి. ఓ.ఏ) ల సౌజన్యంతో మొట్టమొదటి సేంద్రియ మరియు నర్సరీ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఎక్స్‌పోని ఆగష్టు 15న ఆర్థిక శాఖ మంత్రి యన మల రామ కృష్ణుడు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు ప్రారంభి స్తారన్నారు. సెంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో ద్వారా ఉద్యానరంగంలోని ప్రోసెస్సింగ్స్, ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలను ఒకే వేదికపై తీసుకురావడమైందన్నారు. ఆగష్టు 15న ప్రారంభమై 18 వరకు సిదార్థ కాలేజ్ ఆఫ్ టెల్ మేనేజ్‌మెంట్ అవరణలో నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ మూడు రోజులలో ఒకరోజు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు చెప్పారు. కడియం నర్సరీకి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, నేషనల్ లెవల్‌లో ఐ.సి.ఎ.ఆర్ క్రింద రాష్ట్రం నుంచి 5 ఎకరాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిందు మరియు తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహిస్తుందని, 2017-18 లో 2,06,700 హెక్టార్ల లక్ష్యంగా నిర్ణయించామన్నారు.



శ్రీవారి సేవలో ప్రముఖులు

సూర్య ప్రత్యేకప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సోమవారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. వీరిలో ఎపి మంత్రులు గంటా శ్రీనివాసరావు, పత్తిపాటి పుల్లారావు, తమిళనాడు మంత్రి సెల్వి కేరాజ్, మాజీ ఐఏ ఎల్.వి. సుబ్రమణ్యం, ఎపిడి డిజి ఆర్.పి.ఠాగూర్, పోలీస్ టెక్నికల్ దామోదరం, ఢిల్లీ ఐజి సెండ్, రైల్వే అదనవు డిజి కె.ఆర్.ఎం కిషోర్‌కుమార్, తదితరులు ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించు కున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా టిటిడి అధికా రులు తీర్థప్రసాదాలు అందజేశారు.





కాకినాడలో 'కమల' దళం ఇదే


- టిడిపి పొత్తుతో 9 చోట్ల బిజెపి పోటీ
- బి-ఫారాలు అందుకున్న అభ్యర్థులు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో టిడిపి, బిజెపికి పొత్తు కుదరడంతో అప్పటివరకు అభ్యర్థుల జాబితాను ఎట్టకేలకు విడుదల చేశారు. సోమవారం దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నేత స్వగృహంలో కార్పొరేటర్ అభ్యర్థులతో మాట్లాడి 9 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. 4వ డివిజన్‌కు తోట నాగలక్ష్మి, 5వ డివిజన్‌కు నల్లబిల్లి సుజాత, 9వ డివిజన్‌కు యెనిమిరెడ్డి మాలకొండయ్య, 29వ డివిజన్‌కు చిట్నీడి శ్రీనివాస్, 35వ డివిజన్‌కు కొండాబత్తుల ప్రసాదరావు, 36వ డివిజన్‌కు సాలాగ్రామ లక్ష్మీప్రసన్న, 39వ డివిజన్‌కు బీర కృష్ణప్రియ, 41వ డివిజన్‌కు గోడి సత్యవతి, 47వ డివిజన్‌కు జి.పద్మలను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి రవిబాబు ఆమోదంతో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజ మండ్రి శాసనసభ్యులు ఆకుల సత్యనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, నగర అధ్యక్షులు పెద్దిరెడ్డి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'దేశం' పక్షానే నంద్యాల ఆర్యవైశ్యులు


- **జగన్ నిలబడినా ఓడిస్తాం**
- **వైఎస్ జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది**
- **రెచ్చగొట్టే మాటలకు నంద్యాల ప్రజలు తలొగ్గరు**
- **ఓడిపోతారనే భయంతో సీఎంపై అనవసర వ్యాఖ్యలు**
- **జగన్‌ను గెలిపిస్తే నంద్యాల మరో ఫ్యాక్షన్ గడ్డగా మారుతోంది**
- **భూమా బ్రహ్మనందరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి**
- **భూమా ఆశయాలు నెరవేరుస్తాం**
- **నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం విస్తృతంగా పర్యటించిన మంత్రి శిద్ధా రాఘవరావు, అఖిలప్రియ**



నంద్యాల, మేజర్‌న్యూస్ : తెలుగు దేశం పార్టీ పక్షాన నంద్యాల ఆర్యవైశ్యులు ఉన్నారని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. సోమవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న నంద్యాల అభివృద్ధికి ప్రజలు నీరాజస్తుందన్నారు. అభివృద్ధి తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమౌతోందన్నారు. భూమా గెలుపుపై సందేహం లేదన్నారు. 12 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నంద్యాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రోడ్ల విస్తరణ కార్యక్రమం ప్రజాభీష్టం మేరకే చేస్తున్నామన్నారు. సమస్యను అధిగమించి అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు అధికారంలో ఉండాలన్నారు. ప్రతి పక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సంస్కారం అనిపించుకోదన్నారు. ఈ సమావేశంలో ఫిల్మ్, టివి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అంబికా కృష్ణ, కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కాలువలో పడి ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

శోకసముద్రంలో వాకతిప్ప గ్రామం



కాకినాడ, సూర్య ప్రతినిధి : వాకతిప్ప గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పంపన దుర్గా భాను(15), కొప్పిశెట్టి మోసే(15) యండపల్లి గ్రామంలో మరో ఇద్దరు స్నేహితులతో ప్రైవేటుకు వెళుతుండగా మధ్యలో యండపల్లి గ్రామంలోవున్న కళింగల భూమి చెరువులో ఇద్దరు విద్యార్థులు సరదా కోసం వెళ్ళి ఈతకొడుతుండగా తోడుగా వెళ్ళిన మరో ఇద్దరు విద్యార్థులు గట్టుపై ఉండడంతో కాలువలో ఈతకొడుతున్న ఇద్దరు విద్యార్థులకు ఊపిరి అందకపోవడంతో లోతుకు వెళ్లడంవల్ల అక్కడికక్కడే ఇద్దరు విద్యార్థులకు ఊపిరి ఆగిపోయింది.



ఈ విషయం తెలుసుకున్న వాకతిప్ప గ్రామం శోక సముద్రంలో మునిగింది. పదవ తరగతి పూర్తి చేసుకుని విద్యార్థులను ఎంతో ఉన్నత స్థాయికి పంపేందుకు వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశపెట్టుకున్నా ఆశ కన్నీరు మున్నీరయ్యింది. కుటుంబ సభ్యులే కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా ఎంతో బాధా శోకంలో మిగిలారు.





మగవారితో స్నేహం ఇలా ఉండాలి



అడవారి మాటలకు అర్థాలే వేరులే.. ముందుగా అమ్మాయిల మనసులో ఏముందో తెలుసుకోవడం కన్నా..సముద్రంలోతు తెలుసుకొవడమే చాలా ఈజీ. ఎందుకంటే అమ్మాయిల మనసులో చోటు సంపాధించడం అంతకష్టమేమి కాదంటారు లవ్ ఎక్స్‌పర్ట్స్.

మీకు ఎలాంటి బాయ్‌ఫ్రెండ్ అంటే ఇష్టం? ఈ ప్రశ్నను దేశంలోని మెట్రో నగరాల్లోని నవతరం అమ్మాయిలను అడిగినప్పుడు చాలా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఎక్కువ మంది తమకు హాట్‌గా కనిపించే అబ్బాయిలే నచ్చుతారని తెలియజేశారు. ఇలా సిటీ గాళ్స్ వారికి ఎలాంటి లక్షణాలున్న బాయ్‌ఫ్రెండ్స్ నచ్చుతారో, ఎలాంటి క్వాలిటీస్‌ను ఇష్టపడుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం... బాయ్ ఫ్రెండ్స్‌లో విషయంలోని గర్ల్ ఫ్రెండ్స్ తరచూ ఫిర్యాదు చేసే విషయాల గురించి తెలుసుకుందామా...

తన కుటుంబాన్ని కలవకుండా బాయ్ ఫ్రెండ్ పోస్ట్ పోనే చేస్తూ ఉంటే గర్ల్ ఫ్రెండ్ కుటుంబాన్ని కలవకుండా ఉండేందుకు ఏదైనా కారణం చూపిస్తూ ఆలస్యం చెయ్యడాన్ని గర్ల్ ఫ్రెండ్స్ ఇష్టపడరు. వారి కుటుంబాన్ని కలిస్తే తమ రిలేషన్ షిప్ కి మౌనంగా అంగీకారం తెలిపినట్లు అని అబ్బాయిలు భావిస్తారు. అమ్మాయిలు తమ ఎంతగానో ఇష్టపడే కుటుంబాన్ని తన బాయ్ ఫ్రెండ్ కి చూపించడంలో ఎంత ఆసక్తికనబరుస్తారో అబ్బాయిలు అర్థం చేసుకోలేరు.

స్నేహితులతో మందు కొట్టడం స్నేహితులతో పీకల్లోతు మందు పార్టీలో నిమగ్నమయిపోయి కనీసం గర్ల్ ఫ్రెండ్ పక్కనుంది అన్న విషయం పట్టించుకోని అబ్బాయిలంటే అమ్మాయిలకు కొంత చిరాకు. ఇంట్లో తాగడం ఒక వైపైతే, నలుగురి మధ్యలో తాగి తమ బాయ్ ఫ్రెండ్ అభాసు పాలవడం అమ్మాయిలకు నచ్చదు.

రహస్యంగా అశ్లీల శృంగారాలను చూడడం అశ్లీల శృంగారాన్ని వీక్షిస్తున్న తన బాయ్ ఫ్రెండ్ ని గమనించిన అమ్మాయికి అతనంటే చిరాకు ఏర్పడుతుంది. వారు తమకి తగిన వారు అవునా కాదా అనే సందేహంలో పడతారు. అమ్మాయిలకు అభద్రతాభావం కలిగించే ఇటువంటి పనులకు అబ్బాయిలు దూరంగా ఉంటే మంచిది.

అమ్మాయిలకు తిరిగి ఫోన్ చెయ్యడం అబ్బాయిలలో అమ్మాయిలకు నచ్చని అతి ముఖ్యమైన అలవాటు తమ ఫోన్స్‌కి సరైన స్పందన లేకపోవడం. అబ్బాయిలు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు.

షాపింగ్‌కి వేల్లినప్పుడు సహనంగా ఉండకపోవడం అబ్బాయిలతో కంటే అమ్మాయిలతో నే అమ్మాయిలు షాపింగ్‌కి వెళ్లడానికి ఒక కారణముంది. అబ్బాయిలు ట్రయల్ రూం అవతల చాలా సేపటి వరకు ఎదురు చూడడాన్ని విసుక్కుంటారు. అమ్మాయిలకు డ్రెస్ సూట్ అయిందా లేదా ఏ డ్రెస్ సూట్ అవుతుంది అని చెప్పడాన్ని ఇష్టపడరు. ఈ అలవాటు అమ్మాయిలకు నచ్చదు.

పెద్ద కొట్లాట తరువాత కూడా శారీరక సంబంధం కోరటం అమ్మాయిలకి శారీరక సంబంధం ఎమోషన్ తో కూడుకున్నది. అబ్బాయిలు మాత్రం పెద్ద గోడవైనా అవి పక్కన పెట్టేసి శారీరక సంబంధం కోరతారు. ఈ విషయం అమ్మాయిలను బాగా ఇబ్బంది పెట్టే అంశం.





దంత రక్షణే దేహ రక్షణ

దంత రక్షణే దేహ రక్షణ సాధారణంగా ప్రతి మానవుడు తన ఆరోగ్యం పట్ల కాస్తో కూస్తో శ్రద్ధ వహిస్తూనే ఉంటాడు. ముఖ్యంగా సౌందర్య పోషణకు ఎక్కువ శ్రద్ధ తీసుకుంటుంటాడు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవడంతో మరింత శక్తివంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటాడు. శరీరంలోని ప్రతి భాగం పట్ల ఎంతో జాగ్రత్తలుపడుతుంటాడు.

శిరోజాలకూ అంతే ప్రాధాన్యమిస్తాడు. మన దేహ అంతర్భాగాలు ఆరోగ్యం ఉండాలంటే వాటికి మించిన పరిశుభ్రంగా ఉంచుకోవాలసిన దంతాలపట్ల మాత్రం పెద్దగా శ్రద్ధ చూపడు. ఇది దాదాపు ప్రతి మనవుడి నైజం. దంత పరిరక్షణ లేకపోతే జీర్ణవ్యవస్థ పరిశుభ్రంగా ఉండదన్న కనీస జ్ఞాన్ని విస్మరిస్తుంటాడు. దంత క్షయం ద్వారా వచ్చే వ్యాధుల గురించి సరైన అవగాహన లేక వాటిపట్ల ఏమరపాటుగా ఉంటాడు. గుండె, ఊపిరితుత్తులలాగానే దంతాలను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత ఉందనే విషయాన్ని ప్రతి మనిషీ గుర్తించాలని తెలిపేందుకే ఈ వ్యాసం.

దంత రక్షణే దేహ రక్షణదంతాలు ఆరోగ్యంగా ఉండడాఇకి నిరోధక చర్యలు తీసుకోవడం చిగుళ్లలో కాల్షియం చేరే సమయం నుంచే ఆరంభం కావాలి. పాల పళ్లలో ఎనామిల్ చేరడం శిశువు గర్భంలో ఉన్నప్పుడే ఆరంభం అవుతుంది. తలి రొమ్ము చీకేటప్పుడు దౌడలకు లభించే వ్యాయామం దౌడలు సక్రమంగా రూపొందేందుకు తోడ్పడుతుంది. దౌడలు, పేలేట్ అడ్డంగా విస్తరించడానికి ఆ విధమైన వ్యాయామం చాలా అవసరం. ముఖ కవళికలు అందంగా రూపొందడానికి కూడా తల్లి రొమ్ము చీకడం తోడ్పడుతుంది. అంతే కాక ఊపిరితిత్తులు బలపడడానికీ దోహదపడుతుంది. శిశుప్రాయంలో వచ్చే చాలా జబ్బులను నిరోధించే రక్షక జీవ కణాలు తల్లి పాల ద్వారానే శిశువుకు లభిస్తాయి.

దంత సంరక్షణకు కొన్ని సూత్రాలు :

పళ్ల మీద పాచి బాగా గారకట్టుకుపోవడం, చిగుళ్లు వాచి ఎర్రబడడం, చిగుళ్ల వెంబడి రక్తం కారటం మొదలైనవన్నీ చిగుళ్ల రోగ లక్షణం. దంతాల మీద పాచి తీయించుకుం టుండాలి.

తమలపాకులు నమల డం, నోటిలో పొగాకు పెట్టుకోవడం, పొగత్రా గడం మొదలైన వాటి వల్ల చిగుళ్ల రోగాలను తీవ్రతరం చేస్తాయి. అవి కాన్సర్‌కు కూడా దారితీస్తాయి.

పచ్చికాయలు, పళ్లు తింటే దంతాలకు ఆరోగ్యం.కొంత మందితో మాట్లాడటానికి ఇష్ట పడ తాం, మరికొంత మం దిని చూస్తేనే చిరాకు వస్తుంది. ఎందుకంటే కొందరు నోటి దుర్వా సన సర్వ సాధా రణంగా అందరూ ఎదుర్కొనే సమస్య. అసలు నోటి దుర్వాసన ఎందుకు వస్తుంది? మన ఆహా రపు అలవాట్లు అందుకు కారణమా, మరింకేదైనా సమస్య కావచ్చా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో... 1.మన నోటి లోని పలు బ్యాక్టీరియా విడుదల చేసే వాయువులు దంతాలు, చిగుళ్లూ, నాలుక పై ఒక పూతగా ఏర్పడి నోటి దుర్వాసనకు కారణం కావచ్చు. 2. సాధారణంగా పళ్ల సందుల్లో ఇరుక్కున్న ఆహార పదార్థాలు వల్ల నోటి దుర్వాసన సమస్య తలెత్తుతుంది.అలాగే కట్టుడు పళ్లూ ఉంటే వాటిని సరైన రీతిలో శుభ్రపరచకపోయినా ఈ దుర్వాసన సమస్య వస్తుంది. పళ్లూ తోముకుంటె నోటి దుర్వాసన పోతుందనుకుంటే పొరపాటు. పళ్లూ శుభ్రంగా తోముకున్న కేవలం 60శాతం అదీ కూడా దంతాలపై భాగం మాత్రమే శుభ్రపడుతుంది. 3. ఇక పొగ తాగే వారిలో నోటి దుర్వాసన సమస్య అధికంగా ఉంటుంది. 4. తరచూ నోటితో గాలి పీల్చే వారిలో నోటి దుర్వాసన సమస్య ఎక్కువగా ఉంటుంది. అలాగే వెల్లుల్లి, ఉల్లి వంటి ఘాటైన పదార్థాలు, కాఫీ సేవనం కూడా నోటినుంచి చెడు వాసనను వచ్చేలా చేస్తాయి. 5. ఏదైనా చిగుళ్ల వ్యాధి లేదా దంత సమస్య వస్తొందన్న సూచనగా నోటినుంచి చెడు వాసన వచ్చే ప్రమాదం ఉంది. 6. సైనసైటిస్, బ్రాంకైటిస్, డయాబెటిస్, కాలేయ, మూత్రపిండ వ్యాధులు లేదా ముక్కు, గొంతు, ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్స్ వంటి ఆరోగ్య సమస్యలు కుడా నోటి నుంచి చెడు వాసనన వచ్చేలా చేయవచ్చు. 7. నోరు పొడిబారడం, వైద్య పరిభాషలో దీనినే క్సీరో స్టొమియా అంటారు. దినివల్ల నోటిలో లాలాజలం సరైనంత అందక అతిగా బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసనకు కారణం అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, మెనోపాజ్ దశలో ఉన్న స్త్రీలలోనూ, పలు మందులు వాడే వారికీ ఈ క్సీరోస్టొమియా సమస్య వచ్చే అవకాశం ఉంది. నోటి దుర్వాసనకు దూరంగా ఉండాలంటె ఏం చెయ్యాలి? అసలు ఈ సమస్య ఉందో లేదో ఎలా తెలుసుకోవాలి? నోటి దుర్వాసన సమస్య తెలుసుకోవడానికి ఓ చిన్న పరీక్ష చేసుకోవాలి. ముంజేతి మడమ కింది భాగాన్ని నాలుకతో తాకి ఆరాక ఒకసారి వాసన చూడండి.ఆ వాసన కంపుగా అనిపిస్తే మీరు నోటి దుర్వాసన బారినపడినట్లె! దంతాల మధ్యలో అంటే పళ్ల సందుల్లోకి వెళ్లే బ్రష్‌లను వాడడం లేదా డెంటల్ ఫ్లాస్ వాడడం వలన పళ్ల సందుల్లో ఇరుక్కున్న ఆహారపదార్థాలను శుభ్రం చేసుకోవడానికి వీలవుతుంది. అలాగే నాలుక బద్దని వాడడం మరవద్దు. ఒకవేళ నోరు బాగా పొడిబారుతోంది అనిపిస్తే షుగర్ ఫ్రీ చూయింగ్ గం ను నములుతూ పొడి బారడాన్ని తగ్గిచుకునే ప్రయత్నం చేయాలి. ఇలాంటి సాధారణ జాగ్రత్తలు తీసుకున్నాకా కూడా నొటి దుర్వాసన సమస్య వేధిస్తుంటే దంత వైద్యులని సంప్రదించి వారి సూచనలు సలహాలు పాటించండి.





నిత్య వస్తువులతోనే అందం.. ఆరోగ్యం



అందం అంటే ఎంతో మంది బ్యూటీపార్ల్ అని తెగ పోతుంటారు. వాటి కంటే సింపుల్‌గా మనం వాడే నిత్య వస్తువులతోనే చక్కగా అందంగా ఉండటం చాలా సులువు.

పసుపు: పసుపును ఒక మొక్క తాలూకు వేళ్ల నుంచి తీస్తారు. పసుపుకొమ్ములుగా పేర్కొనే ఆ మొక్కల వేళ్లను పొడిగా మార్చి సౌందర్య సాధనంగా ఉపయోగిస్తారు. వంటలోనూ పసుపు వాడతారు. తెలుగువారి ఎన్నో సాంస్కృతిక ఉత్సవాల్లో కాళ్లకు పసుపు రాసుకునే సంప్రదాయం ఉంది. ఇది కీటక వినాశనిగా పనిచేస్తుంది. దానితోపాటు ముఖానికి కూడా సౌందర్యసాధనంగా పసుపు రాసుకుంటారు. అందువల్ల ముఖానికి మెరుగైన ఛాయ వస్తుంది.

చందనం: సౌందర్య సాధనాలను ఆరో గ్యకరమైన రీతిలో వేడుక లకు ఉపయోగించడం మన సంస్కృతిలో అంతర్భాగంగా మారింది. చందనాన్ని ఒక పరిమళ ద్ర వ్యం గా



ఉపయోగించడంతో పాటు చలువచేసే సాధనంగా వాడతారు. సంప్రదాయంగా చందనం చెక్కను రాతి మీద అరగదీసి గంధాన్ని తయారుచేసి వాడతారు.ఇటీవల ఈ చందనాన్ని ముఖానికి రాసుకునే పౌడర్లలో, పెర్‌ఫ్యూమ్స్‌లో, సబ్బుల్లో ఉపయోగిస్తున్నారు.

గోరింటాకు: ఇటీవల మెహందీ పేరిట ప్రాచుర్యం పొందిన ఆకు నుంచి తీసే ఈ ఉత్పాదనను సౌందర్య సాధనంగా ఎప్పటినుంచో మన సంస్కృతిలో ఉపయోగిస్తున్నారు. ఇది రంగును ఇచ్చే కలరింగ్ ఏజెంట్‌గా మాత్రమేగాక... చల్లదనాన్ని ఇచ్చే సౌందర్యసాధనంగా పేరుపొందింది. ఇటీవల దీన్ని తలకు వేసే రంగుల్లో ఉపయోగిస్తున్నారు.

సాంబ్రాణి: ఇది కొన్ని రసాయనాలతో పాటు కొన్ని మొక్కల బెరడుల నుంచి తీసే మిశ్రమం. సుగంధ పరిమళ సాధనమే అయినా చిన్నపిల్లల్లో ఆరోగ్యం కోసం దీన్ని ఉపయోగిస్తారు. ప్రతిరోజూ చంటిపిల్లల స్నానం తర్వాత సాంబ్రాణిని నిప్పులపై వేస్తారు. అందులోంచి వచ్చే పొగ క్రిమిసంహారిణిగా పనిచేస్తుంది.

కొబ్బరినూనె: ఇది ముదిరిన కొబ్బరి నుంచి తీసే నూనె. శుభ్రమైన ఈ నూనెను మన సంస్కృతిలో తలకు రాయ డం ఒక ఆనవాయితీ. తలకు రాసే ఎన్నో నూనెల కంటే అది శ్రేష్ఠమైనదని నమ్మకం.


శనగపిండి: ముఖానికి ఉన్న జిడ్డును తొలగించ డానికి దీన్ని ఒక ప్యాక్‌లా వేసుకోవడం ఎప్పటి నుంచో అనుసరిస్తున్న పద్ధతి. దీన్ని పసుపు, పాలు, వెన్న, తేనె వంటి వాటితో కలిపి మిశ్రమంలా ముఖానికి రాసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన రీతిలో మేని ఛాయ మెరుగవుతుందన్నది విశ్వాసం.



మన సినిమాలలో దేశభక్తి



తెలుగు సినీ పరిశ్రమ 1931 నుండి ఇప్పటివరకు దేశభక్తి కథా వస్తువుగా తీసిన సినిమాల గురించి పరిశోధిస్తే.. ఇన్నేళ్ల కాలంలో, ఇన్నివేల సినిమాలలో పట్టుమని పది సినిమాలు కూడా దేశభక్తి చిత్రాలు లేకపోవడం, రాకపోవడం తెలుగు ప్రేక్షకుల దౌర్భాగ్యం అని, వారందరికీ సిగ్గుచేటనిపిస్తుంది. బాలీవుడ్‌లో, కోలీవుడ్‌లో, మాలీవుడ్‌లలో ఆఖరికి భోజ్‌పురిలో కూడా కనీసం 25 నుండి 250 చిత్రాలు దేశభక్తి కథా సినిమాలుగా వచ్చాయి. ఎన్నెన్నో జోనర్‌లలో సినిమాలను సృష్టించిన తెలుగు సినీ రంగం దేశభక్తి జోనర్‌లో ఇంత ఘోరంగా చిట్టచివరి స్థానంలో ఉండడం ఏ వెలుగులకు సంకేతం? ఏ ప్రమాణాలకు ప్రతీక? ఏ విలువలకు ఉదాహరణ? ఏ సామాజిక ప్రయోజనానికి సంకేతం? ఏ సాంస్కృతిక చెతన్యానికి ప్రతిబింబం?



స్వాతంత్ర సమర కాలంలో దేశభక్తి సినిమాలు ఓ ప్రత్యేకత చాటుకున్నాయి. వందేమా తరం, మాలపిల్ల, పెద్దమనుషులు, రెతే రాజు వంటి సామాజిక అంశాల చిత్రాల వెల్లువ అప్పట్లో ఉండేది. కాలక్రమేణా తగ్గుతూ వచ్చింది. కృష్ణ, ఎన్‌టీఆర్, కృష్ణం రాజు వంటి అగ్రశ్రేణి నాయకులు అల్లూరి సీతారామరాజు, సర్ధార్ పాపారాయుడు, తాండ్రపాపారాయుడు వంటి చారిత్రక దేశభక్తి సినిమాలకు ఊపిరిలూదారు. అయితే ఈ సినిమాల తరహాలో కేవలం వేళ్లమీద మాత్రమే వచ్చాయి. అందులో మెప్పించిన సినిమాలు కూడా చాలా తక్కువే. కేవలం 40 ఏళ్ళ చరిత్ర, వందలోపు సినిమా ట్రాక్ రికార్డు వున్న తెలంగాణ సినిమా దేశభక్తి సినిమాల విషయంలో తన వంతు భక్తిని ప్రదర్శించింది.

మొదటినుండి తెలుగు సినీరంగం దృష్టి, లక్ష్యం కమర్షియల్ సక్సెస్సే. అందుకే సగటు ప్రేక్షకుల మనోదౌర్బల్యాలతో ఆడుకునే సినిమాలపై చూపించాల్సిన ఆసక్తిని, పరిశ్రమ సామాజిక ప్రయోజనాత్మకమైన దేశభక్తి సినిమాలపై చూపలేదు. అప్పుడప్పుడు దేశభక్తి ఇతివృత్తంతో సినిమాలు తీసినా, వాటిలో కూడా వినో దానికి అగ్రస్థానం ఇచ్చారు. మరోవైపు నానాతప్పుల తడక లతో తీసిన కొన్ని దేశభక్తి సినిమాలు ఫ్లాప్ కావడంతో, ఇక మరే నిర్మాత, దర్శకుడు ఆ వైపుగా చూడలేకపోతున్నారు. వీటికితోడు స్వాతంత్ర్య ఉద్య మం గురించిన అవగాహన మాత్రం లేని నవతం యువత ఇప్పుడు దేశభక్తి సినిమాలు అంతగా రుచించకపోవచ్చు అనే నమ్మకంతో ఉన్నారు. యువత బాలీవు డ్‌లో రంగ్‌దె బసంతి వంటి దేశక్తి సినిమాలను ఎందరు విరగబడి చూశారు అని ప్రశ్నించు

> స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం- స్పూర్తి- : మనదేశం (1949), సర్దార్ పాపారాయుడు (1980), సుభాష్‌చంద్రబోస్ (2005), రాజన్న (2012). 2.జాతీయ నాయకుల జీవనగా ,దలు- అల్లూరి సీతారామరాజు (1974), ఆంధ్రకేసరి (1983), తాండ్ర పాపారాయుడు (1980), 3.జాతీయ నాయకుల ఆశయ సాధన – బొబ్బిలివులి (1982), రేపటి పౌరులు (1980), మేజర్ చంద్రకాంత్ (1993), శంకర్‌దాదా జిందాబాద్ (2007), మహాత్మా (2009). 4.జాతి నిర్మాణ విలువలు – మరోప్రపంచం, రుద్రవీణ (1988), ఠాగూర్, స్టాలిన్ (2006).


కుంటే లోపం, సమస్య దేశభక్తి సబ్జెక్ట్‌లో లేదు. టాలీవుడ్‌లోని దర్శక నిర్మాతలు, నటులలో మాత్రమే ఉందని తెలుస్తోంది. ప్రేక్షకుడు కావలసిన అన్ని ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండి దేశభక్తి సినిమాలను కొంచెం మనసుపెట్టి తీస్తే ఆ సినిమాలు హిట్ చేయడానికి సిద్ధంగానే ఉంటారని గతంలో రుజువైంది. తెలుగు సినీ రంగంలో అత్యంత విస్మరించిన కథగా ఉన్న దేశభక్తి సినిమాలను శ్రద్ధగా పరిశోధన చేసి, సమకాన స్పృహతో తీస్తే అటు సామాజిక బాధ్యత, ఇటు కమర్షియల్ విజయం రెండూ సాధ్యమే! అని చెప్పక తప్పదు.


దేశభక్తి సినిమాల గురించి మాట్లాడుకునే ముందు, అసలు దేశభక్తి అంటే ఏమిటో చూద్దాం! కళలలో నవరసాలు ఉన్నట్లు మన సినిమాలో అందరూ మాట్లాడే ఎమోషన్‌లాగే దేశభక్తి కూడా ఒక బలమైన ఎమోషన్. కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, రొమాన్స్‌లలాగే దేశభక్తి కూడా ఒక భావోద్వేగమే! అయితే ఇది, ఒక మనిషికి తాను పుట్టి, నివశి స్తున్న నేలమీద ఉండే ఆత్మీయ అనుబంధం. ఆ నేలమీద ఉన్న సంస్కృతి సంప్రదాయాలు, వ్యవహారాలతో మనిషికి ఉండే ఆధ్యాత్మిక బంధమే దేశభక్తి. మరోమాటలో తన అస్తిత్వాన్ని మొత్తంగా తన దేశంతో మమేకం చేయడమే దేశభక్తి. ఈ విధమైన అంశాల ఆధారంగా అల్లుకున్న కథలతో తెరకెక్కిన సినిమాలే దేశభక్తి సినిమాలు. ఈ అంశం సినిమాలపై హాలీవుడ్, ఫ్రెంచ్, ఇటాలియన్, జర్మన్ సినీ నిర్వచనాలు వేరుగా ఉన్నాయి. ఆ కోణంలో పరిశీలిస్తే భారతీయ సినిమాల దృాఎక్కోణంలో దేశభక్తి సినిమాలకు ప్రత్యేక లక్షణా లున్నాయి. ఇప్పటివరకూ వచ్చిన తెలుగు సినిమాలలో ఆ లక్షణాలను అన్వయిస్తే ఇలా వుంటాయి.

స్వాతంత్ర్యోద్యమ నేపథ్యం- స్పూర్తి- : మనదేశం (1949), సర్దార్ పాపారాయుడు (1980), సుభాష్‌చంద్రబోస్ (2005), రాజన్న (2012). 2.జాతీయ నాయకుల జీవనగా ,దలు- అల్లూరి సీతారామరాజు (1974), ఆంధ్రకేసరి (1983), తాండ్ర పాపారాయుడు (1980), 3.జాతీయ నాయకుల ఆశయ సాధన – బొబ్బిలి వులి (1982), రేపటి పౌరులు (1980), మేజర్ చంద్రకాంత్ (1993), శంకర్‌దాదా జిందాబాద్ (2007), మహాత్మా (2009). 4.జాతి నిర్మాణ విలువలు – మరోప్రపంచం, రుద్రవీణ (1988), ఠాగూర్, స్టాలిన్ (2006).

అప్పుడప్పుడు దేశభక్తి ఇతివృత్తంతో సినిమాలు తీసినా, వాటిలో కూడా వినో దానికి అగ్రస్థానం ఇచ్చారు. మరో వెపు నానాతప్పుల తడకలతో తీసిన కొన్ని దేశభక్తి సినిమాలు ఫ్లాప్ కావడంతో, ఇక మరే నిర్మాతా దర్శకుడు ఆ వైపుగా చూడలేక పోతున్నారు. వీటికితోడు స్వాత్రంత్య ఉద్యమం గురించిన అవగాహన మాత్రం లేని నవతరం యువత ఇప్పుడు దేశభక్తి సినిమాలు అంతగా రుచించక పోవచ్చు అనే నమ్మకంతో ఉన్నారు. యువత బాలీవుడ్‌లో రంగ్‌దె బసంతి వంటి దేశక్తి సినిమాలను ఎందరు విరగబడి చూశారు అని ప్రశ్నించు కుంటే లోపం, సమస్య దేశభక్తి సబ్జెక్ట్‌లో లేదు. టాలీ వుడ్‌లోని దర్శక నిర్మాతలు, నటులలో మాత్రమే ఉందని తెలుస్తోంది. ప్రేక్షకుడు కావలసిన అన్ని ఎలిమెంట్స్ వుష్కలంగా ఉండి దేశభక్తి సినిమా లను కొంచెం మనసుపెట్టి తీస్తే ఆ సినిమాలు హిట్ చేయడానికి సిద్ధంగానే ఉంటారని గతంలో రుజువెంది.

> **టాలీవుడ్‌లోని దర్శక నిర్మాతలు, నటులలో మాత్రమే ఉందని తెలుస్తోంది. ప్రేక్షకుడు కావలసిన అన్ని ఎలిమెంట్స్ వుష్కలంగా ఉండి దేశభక్తి సినిమాలను కొంచెం మనసుపెట్టి తీస్తే ఆ సినిమాలు హిట్ చేయడానికి సిద్ధంగానే ఉంటారని గతంలో రుజువెంది. తెలుగు సినీ రంగంలో అత్యంత విస్మరించిన కథగా ఉన్న దేశభక్తి సినిమాలను శ్రద్ధగా పరిశోధన చేసి, సమకాలీన స్పృహతో తీస్తే అటు సామాజిక బాధ్యత, ఇటు కమర్షియల్ విజయం రెండూ సాధ్యమే! అని చెప్పక తప్పదు.**











నా దృష్టిలో అది కూడా దేశభక్తే

యాక్షన్ కింగ్ అర్జున్

గత 36 ఏళ్లుగా వివిధ భాషల్లో నటుడుగా, హీరో గా రాణించిన యాక్షన్ కింగ్ అర్జున్ మొదటి సారి లై చిత్రం తో విలన్ గా మారాడు. నితిన్, మేఘ ఆకాష్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని హను రాఘవ పూడి దర్శకత్వం వహించాడు, గత శుక్రవారం విడుదలై డ్యూయల్ రెస్పాన్స్ తో ముందుకు నడుస్తున్న సందర్భం ఒక వైవు, ఆగష్టు 15 న యాక్షన్ కింగ్ పుట్టిన రోజు మరో వైవు ఉండడం తో ఈ యాక్షన్ హీరో మీడియాతో ముచ్చటించారు.. ఆవిశేషాలేంటో ఇప్పుడు చూద్దాం...



లై సినిమా ఎక్సపీరియన్సు: చాలా బాగుంది. దర్శకుడు హను చెప్పిన లైన్ నచ్చుడం, నా పాత్ర డిజైన్ చేసుకున్న తీరు నచ్చుడం తోనే సినిమా చేసాను. మంచి రెస్పాన్స్ వస్తోంది.. చాలా డైమెన్షన్స్ ఉన్న పాత్రను చేశారని అందరూ అప్రిసియేట్ చేస్తున్నారు. హీరోగా వచ్చినప్పుడు ఎంత అభినందించారో విలన్‌గా వచ్చినప్పుడు కూడా అంతే అభినందిస్తున్నారు.

లై సినిమా ఎక్స పీరియన్సు: చాలా బాగుంది. దర్శకుడు హను చెప్పిన లైన్ నచ్చుడం, నా పాత్ర డిజైన్ చేసుకున్న తీరు నచ్చుడంతోనే సినిమా చేసాను. మంచి రెస్పాన్స్ వస్తోంది.. చాలా డైమెన్షన్స్ ఉన్న పాత్రను చేశారని అందరూ అప్రిసియేట్ చేస్తున్నారు. హీరోగా వచ్చినప్పుడు ఎంత అభినందించారో విలన్‌గా వచ్చినప్పుడు కూడా అంతే అభినందిస్తున్నారు.

విలన్ పాత్ర చేయాడానికి కారణం: హాలీవుడ్‌లో ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది హీరోలు విలన్ రోల్ చేసే కల్చర్. ఇప్పుడు ఇక్కడ మొదలయ్యింది అంతే..

1980 సంవత్సరంలో మా పల్లెలో గోపాలుడు చిత్రంతో తెలుగు ప్రేక్షుకులకు పరిచయం అయిన నేను ఇప్పటివరకు నిర్విరామంగా 150 చిత్రాలను పూర్తి చేసి 151 వ చిత్రంగా లై సినిమా లో నటించాను. దాదావు 36 సంవత్సరాలు ఎన్నో భాషల్లో మరెన్నో పాత్రల్లో నటించాను ఒక్క విలన్ పాత్ర తప్పించి, అందులోనూ మంచి స్టైలిష్ విలనిజం ఉన్న పాత్ర, నితిన్‌తో నేను శ్రీ ఆంజనేయం సినిమా చేసాను తనంటే నాకు ఇష్టం కూడా ఉండడంతో నటించడానికి అంగీకరించాను. ఒక యాక్టర్ అన్నీ పాత్రలు చేయాలన్నదే నా ఫీలింగ్.

మీ సినిమా లకు కూడా చేయని ప్రమోషన్ లై చిత్రానికి చేయడానికి కారణం: అదేం లేదు.. ఏ సినిమా కైనా ప్రమోషన్ అనేది ముఖ్యం.. సినిమా చేసేదే ప్రేక్షకుల మెప్పుకోసం కదా... కొత్త కాన్సెప్ట్ తో వచ్చిన చిత్రం అందరికీ రీచ్ అయ్యేలా చూడాలన్నదే కారణం.

రాజకీయాల్లోకి వస్తారా: రియల్ పొలిటిషన్స్ ను చూస్తే నాకు భయం వేస్తుంది, వారి లాగా స్పాంటినిటీగా మాట్లాడటం నా చేత కాదు, దానికి ఎంతో అనుభవం కావాలి అది నాకు లేదు, మంచి పనులు, సేవలు చేయాలంటే పాలిటిక్స్ ఒకటే దారి కాదుగా, సినిమా లలో నటిస్తూ కూడా చేయొచ్చుగా సేవలు.

డైరెక్షన్ చేస్తున్నారా: అవునండి.. నా కూతురు సౌందర్యతో తెలుగు కన్నడ భాషల్లో ఒక సినిమా చేస్తున్నా త్వరలో పూర్తి వివరాలు తెలియ చేయడానికి మీ ముందుకు వస్తాను.

అమ్మాయిని సినిమా ఫీల్డ్ కు తీసుకురావడానికి కారణం: అమ్మాయి అయినా అబ్బాయి అయినా నటించాలనే శ్రద్ధ ఉంటె రావచ్చుగా.. మొదట్లో కొందరు అమ్మయిని ఈ సినీ పరిశ్రమలోకి ఎందుకు అని అడిగారు, కానీ ఏ ప్రొఫషన్ లో అయినా సమస్యలు సర్వసాధారణం, అది మనం మలచుకునే దాన్ని బట్టించి ఉంటుంది. 36 ఏళ్లుగా కొనసాగుతున్న నా సినీ రంగం లోనికి నేనే నా కూతుర్ని పంపక పోతే బయటి వారు ఎలా పంపిస్తారు. అయినా నా కూతురికి నా సపోర్ట్, బ్యాక్ గ్రౌండ్ ఉంటాయి గా సో సమస్య లేదు.

మీ ఇష్టమైన విలన్ ఎవరు: చాలా మందే ఉన్నారు. ఇది చెప్పడానికే బాగా ఆలోచించాలి అయినా ఎస్వీ రంగా రావు గారంటే ఇష్టం.

మీ దృష్టిలో దేశభక్తి అంటే: (నవ్వుతూ) ఆగష్టు 15 న జన్మించాను కనుకే దేశభక్తి ఎక్కువ అని అనుకోకండి.. ఏ రోజు పుట్టినా నాకు అదే భక్తి ఉంటుంది. నా రైట్ హ్యాండ్ పై ఉన్న జెండా టాటూనే దానికి నిదర్శనం, బోర్డర్ లో ఏకే 47 గన్ తో నిలబడితేనే దేశభక్తి అంటే ఎలా ఆకలితో ఉన్న వాడికి అన్నం పెట్టినా, మన పక్కవాడికి సహాయం చేసినా నా దృాఎష్టిలో అది దేశభక్తే. అంటూ ముగించారు.



నేనేరాజు నేనే మంత్రి సక్సెస్ మీట్

రానా, కాజల్, కేథరిన్ హీరో హీరోయిన్లుగా సురేష్ ప్రొడక్షన్స్, బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందుతున్న చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి'. ఆగష్టు 11న సినిమా విడుదల అయ్యి అందరి ప్రశంసలు అందుకుంటున్న సందర్భంగా ఇటీవల చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసి తమ ఆనందాన్ని మీడియా తో పంచుకున్నారు. ఎరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ సినిమా దర్శకుడు తేజ సినిమాకు సంబంధించిన అన్ని విభాగాల్లో పని చేయడంలో సమర్ధుడు. రానాను ఏ కోణంలో చూసిన మంచి నటుడే కనపడుతున్నాడు. భార్యను ప్రేమించడం కూడా ఓలవ్‌స్టోరీ అని ప్రూవ్ చేసిన సినిమాయే ఇది అన్నారు. తరువాత అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ సినిమాకు తగిన విధంగా మ్యూజిక్‌ను అందించాను. తేజగారి ద్వారానే నేను తెలుగు చిత్రసీమలోకి పరిచ యం అయ్యాను. జోగేంద్ర క్యారెక్టర్ రానా జీవించాడు. అందరం ప్రాణం పెట్టి వర్క్ చేశాం అందుకే ఇంత విజయం దక్కిందని తెలిపారు. లక్ష్మిభూపాల్ మాట్లాడుతూ రానా డైలాగ్స్ చెబుతుంటే నోరు తెరుకుని చూస్తుండిపోయాను అన్నారు. రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఫార్వర్డ్‌గా ఆలోచించి సీన్స్ పెడుతుంటాను. నేను బేసిక్‌గా అగ్రెసివ్ కాబట్టి, హీరోను కూడా అగ్రెసివ్‌గా చూపెడతాను. మార్నింగ్, మధ్యానం షోస్ చూసే ఆడియెన్స్ కంటే ఈవెనింగ్ వచ్చే ఆడియెన్స్ రియల్ ఆడియెన్స్. పదేళ్ళ డిజాస్టర్స్ చేసిన నాకు హిట్ మూవీస్ చేయగలనని తెలిసింది. ఈ సినిమాకు హీరో వెంకటేష్‌గారే తొలి ఆడియెన్. సినిమా చూసిన ఆయన రాత్రి ఫోన్ చేసి సినిమా అంతా మళ్లీ గుర్తుకు వస్తోంది. సినిమా చాలా బావుంది. రానాకు హిట్ సినిమా ఇస్తున్నందుకు థాంక్స్ అన్నారు. ఇకపై హిట్ సినిమాలే తీయడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను అన్నారు చిత్ర దర్శకుడు తేజ. అనంతరం రానాదగ్గుబాటి మాట్లాడుతూ వచ్చిన మంచి కలెక్షన్స్‌చూసి ఆశ్చర్యపోయాను.రెగ్యులర్ సినిమాకు భిన్నంగా రూపొందిన సినిమా ఇది. తేజగారు, లక్ష్మి భూపాల్, పరుచూరి బ్రదర్స్, అనూప్ సహా అందరూ తమ వంతు సపోర్ట్ చేశారు. కాజల్ చేసిన 50వ సినిమా ఇది. భార్యభర్తల మధ్య ప్రేమ కథను ఇలా చేయడం కొత్తగా అనిపించింది. తెలుగు ఆడియెన్స్ మాత్రమే కొత్త సిని మాలను చూసి ఎంకరేజ్ చేస్తారు. ఈ ఏడాది బాహుబలి2, ఘాజీ, ఇప్పుడు నేనే రాజు నేనే మంత్రి సినిమాతో సక్సెస్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియచేసారు.

ఓయ్ నిన్నే ఆడియో విడుదుల చసిన మంత్రి తలసాని

భరత్, సృష్టి హీరో హీరోయిన్లుగా ఎస్.వి.కె.సినిమా బ్యానర్ పై వంశీకృష్ణ శ్రీనివాస్ నిర్మాత్‌గా, సత్య చల్లకోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఓయ్..నిన్నే'. శేఖర్ చంద్ర సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం ఇటీవల హైద్రాబాద్‌లో జరిగింది. తలసాని శ్రీనివాస్‌యాదవ్, అనిల్‌రావిపూడి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కోనవెంకట్, చంద్రసిద్ధార్ధ్, కృష్ణచైతన్య, భరత్, సృష్టి, శేఖర్‌చంద్ర, రామజోగయ్య శాస్త్రి, డైరెక్టర్ శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిగ్ సీడీ, ఆడియో సీడీలను కోన వెంకట్ విడుదల చేశారు. తొలి సీడీని అనిల్ రావిపూడి అందుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ తరుణంలో కొత్త నటీనటులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.



సూర్య
హైదరాబాద్
మంగళవారం
15 ఆగస్టు 2017



రష్యా కమెండో ఆపరేషన్: 25 మంది జిహాదీలు హతం

దమాస్కస్ : ఐఎస్ఐఎస్ జిహాదీ ఉగ్రవాదులపై రష్యా విరుచుకుపడింది. సిరియా నుంచి ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులను పూర్తిగా తరిమికొట్టేందుకు సంకీర్ణ సేనలు నడుం బిగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు పట్టణాలను ఐఎస్ఐఎస్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇంకా ఉగ్రవాదులు అక్కడక్కడ ప్రతిఘటిస్తున్నారు. ఈ క్రమంలో మధ్య సిరియాలో రష్యా యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల సాయంతో జరిగిన కమెండో ఆపరేషన్‌లో 25 మంది ఇస్లామిక్ స్టేట్ (ఐ.ఎస్.)కు చెందిన జిహాదీ ఉగ్రవాదులను హతమార్చారు. సంకీర్ణ సేనల సహకారంతో హోమ్స్ స్టేట్‌లో సిరియా సైనికులు ఈ దాడులు నిర్వహించారు. వారికి సాయంగా రష్యా రంగంలోకి దిగింది. ఈ దాడుల సందర్భంగా జరిగిన ప్రతి దాడుల్లో ఇరువురు సైనికులు కూడా ప్రాణాలు కోల్పోవడం విశేషం. హోమ్స్ స్టేటలో సుమారు 90,000 చ.కి.మీ. విస్తీర్ణంలో బదియా ఎడారి ప్రాంతం విస్తరించి ఉంటుంది. ఈ ప్రాంతాన్ని 2015లో ఐఎస్ఐఎస్ తీవ్రవాదులు తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. తిరిగి వాటిని స్వాధీనం చేసుకునేందుకు సంకీర్ణ సేనలు తీవ్రంగా పోరాడుతున్నాయి.

గోరఖ్‌పూర్ విషాదం: హీరో డాక్టర్ ఖాన్‌పై వేటు

- ఓ వైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు ఖాన్ ప్రైవేట్ క్లినిక్
- 'గోరఖ్‌పూర్'పై విచారణకు సుప్రీం నో
- విచారణను తాము స్వయంగా చేపట్టాల్సిన అవసరం లేదు
- పాప చనిపోయినా వైద్యం చేశారని కన్నీరు పెట్టుకున్న తండ్రి



గోరఖ్‌పూర్ : సొంత డబ్బులతో మూడు ఆక్సిజన్ సిలిండర్లు కొనుగోలు చేసి హీరోగా మారిన గోరఖ్‌పూర్‌లోని బాబా రాఘవ్ దాస్ (బీఆర్డీ) మెడికల్ కాలేజ్ వైద్యుడు డాక్టర్ కఫీల్ ఖాన్‌పై అధికారులు వేటు వేశారు. ఎన్సెఫిలైటిస్ (మెందడు వాపు సంబంధిత) వార్డుకు నోడల్ ఆఫీసర్‌గా ఉన్న ఆయనను తొలగించారు. ఆసుపత్రికి లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా ఆగిపోవడంతో సొంత డబ్బులు వెచ్చించి మూడు సిలిండర్లు కొనుగోలు చేసిన డాక్టర్ ఖాన్ సోషల్ మీడియాలో హీరోగా మారారు. ఆయనపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి. అయితే, అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. ఆసుపత్రిలో సరిపడా ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయని, బయట నుంచి కొనుగోలు చేసి తీసుకు రావాల్సిన అవసరమే లేదని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కేకే గుప్తా పేర్కొన్నారు. ఈ నెల 10న రాత్రి ఆసుపత్రిలో 52 సిలిండర్లు ఉన్నాయని, అటువంటప్పుడు బయట నుంచి మూడు సిలిండర్లు కొనుగోలు చేసి ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందన్న విషయం అర్థం కావడం లేదని అన్నారు. ఆయన అలా ఎందుకు చేశారన్నది తెలియడం లేదని, మెడికల్ కళాశాల అతడిని హీరోగా అభివర్ణించడం లేదని తేల్చి చెప్పారు. అదంతా మీడియా సృష్టేనని అన్నారు. కాగా, డాక్టర్ ఖాన్ ఓ వైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు చట్టవిరుద్ధంగా ప్రైవేట్ క్లినిక్‌ను నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. తనను నోడల్ ఆఫీసర్ పోస్ట్ నుంచి తప్పించడంపై ఖాన్ మాట్లాడుతూ, తనకు వ్యతిరేకంగా ఏదో కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆపదలో ఉన్న చిన్నారులకు సాయం చేయాలనే సిలిండర్లు కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్డీ మెడికల్ కళాశాలలో చిన్నారులు పెద్ద సంఖ్యలో చనిపోతుండడంపై సు మోటోగా విచారణ చేపట్టలేమని సుప్రీం కోర్టు సోమవారం స్పష్టం చేసింది. చిన్నారుల మరణాలపై సిట్‌ను ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని పలువురు ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు దాఖలు చేయగా, కేసు విచారణను తాము స్వయంగా చేపట్టాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిటిషనర్లు యూపీ హైకోర్టును ఆశ్రయించవచ్చని, అక్కడే వారి పిటిషన్లు విచారించి, న్యాయమూర్తులు తగు చర్యలు ప్రకటిస్తారన్న నమ్మకం ఉందని పేర్కొంది. సిట్ దర్యాప్తునకు ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని తెలిపింది. కాగా, ఆక్సిజన్ సరఫరా నిలిచిపోవడంతోనే చిన్నారుల మరణాలు సంభవించాయని చెప్పడం వాస్తవ విరుద్ధమని ప్రభుత్వం స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్డీ ఆసుపత్రిలో జరిగిన దారుణ ఘటనపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక వారం రోజుల వ్యవధిలో 72 మంది చిన్నారులు మృత్యువాత పడ్డ ఘటనపై మీడియాకు మరిన్ని విషయాలు తెలుస్తున్నాయి. ఆ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక పిల్లలు చనిపోతే ఆ విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపడంలోనూ వైద్యులు దారుణంగా ప్రవర్తించారు. తన పాపను కోల్పోయిన ఓ తండ్రి తాజాగా మీడియాతో మాట్లాడుతూ పలు వివరాలు తెలిపి కన్నీరు పెట్టుకున్నాడు. ఆ ఆసుపత్రికి తన కూతురు ఖుషీని ఈ నెల 10న తీసుకువచ్చానని, ఆక్సిజన్ అందక పాప చనిపోయిందని అన్నాడు. ఆ ఆసుపత్రి సిబ్బంది మాత్రం తన పాప మృతి చెందినట్లు తమకు చెప్పలేదని అన్నాడు. అంత మంది ఒకేసారి చనిపోయారని చెబితే ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వస్తాయని ఆసుపత్రి సిబ్బంది ఇలా ప్రవర్తించారని అన్నారు. తన పాపకు ఆక్సిజన్ పెట్టి ఒక్కసారిగా నిలిపివేసి, అంబు పంప్ ఇచ్చి చేతితో నొక్కుతూ ఆక్సిజన్ అందేలా చూసుకోమని చెప్పి వైద్యులు అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపాడు. అయితే, ఆమె శరీరమంతా చల్లగా మారిపోయిందని తాను గ్రహించినట్లు తెలిపాడు. ఆసుపత్రి సిబ్బంది ఎన్నడూ ఉండదంతో చనిపోయిన తన పాపకు వైద్యం చేస్తున్నట్లు వైద్యులు నటించారని అన్నారు. తన కూతురు 6 గంటలకు చనిపోతే, ఆసుపత్రి నుంచి అందరూ వెళ్లిపోయిన తరువాత 10 గంటలకు ఆమె చనిపోయినట్లు తెలిపారని ఆ తండ్రి చెప్పాడు. తన కూతురిని డాక్టర్ చేయాలనుకున్నట్లు తన ఆశలన్నీ నీరు గారిపోయానని అన్నాడు. మరి కొంత మంది తల్లిదండ్రులతో కూడా వైద్యులు ఇలాగే ప్రవర్తించినట్లు తెలిసింది.




యాసిన్ యాతూను మట్టుబెట్టారు



శ్రీనగర్ : కాశ్మీర్‌లోని సోఫియాన్ జిల్లాలోని ఓ గ్రామంలో రెండు రోజుల పాటు సాగిన ఎన్‌కౌంటర్‌లో హిజ్బుల్ ముజాహిదీన్ ఆపరేషనల్ కమాండర్, జకీర్ మూసా వారసుడు యాసిన్ యాతూ అలియాస్ ఘజ్ నవీ మరణం తరువాత, సైనికుల నెక్ట్స్ టార్గెట్ గా మరో కీలక కమాండర్ రియాజ్ నైకూ నిలిచాడు. ఏడాది క్రితం బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్ తరువాత కీలక హిజ్బుల్ నేతలను వరుసగా మట్టుపెడుతూ వస్తున్న భారత సైన్యం ఇప్పుడు రియాజ్ కోసం వల పన్నుతోంది. కాగా, శనివారం (12న) యాసిన్‌తో పాటు అతనికి సెక్యూరిటీగా ఉన్న ఉమర్ అనే మిలిటెంట్, ఇర్ఫాన్ అనే మరో మిలిటెంట్ ఓ గ్రామంలోకి వచ్చారన్న సమాచారంతో భారీ ఎత్తున బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్న వేళ జరిగిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్న టాప్ మిలిటెంట్ ఖాసిమ్ ఫక్తూ ఓ ప్రకటన విడుదల చేస్తూ, యాసిన్ మృతితో లోయలో తాము చేస్తున్న పోరాటానికి ఎంతో నష్టం చేకూరిందని అన్నాడు.

'భారత్ - చైనా అన్నదమ్ములు'



న్యూఢిల్లీ : భారత్, చైనా దేశాలు అన్నదమ్ముల్లా జీవించాలని, ఒకరిపై ఒకరు గెలవలేరని, ఇరు దేశాలు ఎప్పుడూ సోదర భావంతో మెలగాల్సి ఉంటుందని బౌద్ధుల ఆధ్యాత్మికవేత్త దలైలామా అన్నారు. 'హిందీ-చినీ భాయ్ భాయ్' అని ఆయన నొక్కి చెప్పారు. 'ప్రస్తుతం ఉన్న వివాద పరిస్థితుల్లో భారత్‌గానీ, చైనాగానీ ఒకర్ని మరొకరు ఓడించడం సాధ్యం కాదు. రెండు దేశాలు మిలిటరీపరంగా చాలా బలంగా ఉన్నాయి' అని ఆయన తెలిపారు. సరిహద్దుకు సంబంధించి ఇరు దేశాల మధ్య కొన్ని వివాదాలు ఉండవచ్చని దలైలామా అంటూ, అలాంటి వాటిని పట్టించుకోవద్దని పిలుపు ఇచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, '1951లో టిబెట్ స్వాతంత్ర్యం విషయంలో టిబెట్ స్థానిక ప్రభుత్వానికి, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఇవాళ అత్యధిక బౌద్ధ మతస్థులు ఉన్న దేశంగా చైనా మారింది. నా కంటే ముందు దలైలామాగా ఉన్న వ్యక్తి టిబెట్ ఆధ్యాత్మిక, రాజకీయ వ్యవహారాలు రెండూ చూసుకునేవారు. నేను 2011లో రాజకీయాన్ని పూర్తిగా వదిలేశాను' అని చెప్పారు. ఇప్పటికీ చైనాలో ఉన్న బౌద్ధులు భారత్‌లోని నలందలో బుద్ధిజం బోధించిన విధానాలనే పాటిస్తున్నారని దలైలామా చెబుతూ, వారందరికీ భారత్‌లో బౌద్ధ క్షేత్రాలు సందర్శించే సదుపాయం కల్పించాలని కోరారు.

నేతలను సస్పెండ్ చేసిన జేడీయూ



పాట్నా : బీహార్ జనతా దళ్ (యు) పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. ఆర్జేడీ నేతలకు అవినీతి మసి అంటుకోవడంతో ఆ పార్టీతో తెగతెంపులు చేసుకుని బయటకు వచ్చేసి, బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జేడీయూలోని కొం దరు నేతలు తమ పార్టీ అధిష్ఠానంపై మండిపడుతున్నారు. దీంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ జేడీయూ తమ పార్టీకి చెం దిన 21 మంది నేతలపై వేటు వేసింది. సస్పెండ్ అయిన వారిలో జేడీయూ కీల క నేతలు ఉన్నారు. మాజీ మంత్రి రామాయి రామ్, మాజీ ఎంపీ అర్జున్ రాయ్, మాజీ ఎమ్మెల్యే రాజ్ కిశోర్ సిన్హా కూడా ఉన్నారు. ఇటీవలే జేడీయూ రాజ్యసభ పక్ష నేత పదవి నుంచి శరద్ యాదవ్‌ను కూడా ఆ పార్టీ తొలగించిన విషయం తెలిసిందే.

ఢిల్లీలో భవంతిపై నుంచి పడి మరణించిన మాజీ మంత్రి కుమారుడు



న్యూఢిల్లీ : మణిపూర్ విద్యా శాఖ మాజీ మంత్రి ఎం ఒకేంద్రు కుమారుడు 19 ఏళ్ల సిద్ధార్థ అనుమానాస్పద స్థితిలో ఢిల్లీలోని ఓ రెస్టారెంట్ రెండో అంతస్తు నుంచి కిందపడి మరణించాడు. పోలీసులు వెల్లడించిన మరిన్ని వివరాల ప్రకారం, సిద్ధార్థ, తన స్నేహితులతో కలసి సఫ్దర్‌గంజ్ ప్రాంతంలో ఉంటూ చదువుకుంటున్నాడు. ఓ రెస్టారెంట్ టెర్రస్‌పై నుంచి ఓ యువకుడు పడిపోయాడని వచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన పోలీసులు ఘటన స్థలికి వెళ్లి అతన్ని సిద్ధార్థగా గుర్తించారు. తీవ్రగాయాలతో ఉన్న అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ మరణించాడు. అతని కారు డ్రైవర్ రెస్టారెంట్ వద్ద దించి వెళ్లినట్టు పోలీసు వర్గాలు గుర్తించాయి. ఆపై మద్యం తాగిన ఆయన టెర్రస్‌పైకి ఎక్కి, అక్కడి నుంచి గోడ మీదుగా పక్కనే ఉన్న మరో రెస్టారెంట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, వెయిటర్ వారించిన వేళ వాగ్వాదం జరిగింది. ఆపై సిద్ధార్థ రెండు భవనాల మధ్య ఉన్న రెయిలింగ్‌ను దాటబోయి కిందపడగా, అక్కడే ఉన్న పూల కుండీలు అతని తలకు బలంగా తగిలాయి. ఈ విషయంలో సీసీటీవీ ఫుటేజ్‌లన్నీ పరిశీలిస్తున్నట్టు పోలీసు వర్గాలు వెల్లడించగా, సిద్ధార్థ చెల్లెలు మాత్రం విచారణ తప్పుదారి పడుతోందని ఆరోపించారు. ఈ మృతి వెనక ఉన్న మిస్టరీని ఛేదిస్తామని పోలీసు వర్గాలు చెప్పాయి.

ఆ పోలీస్ అధికారి 'పోకిరి'



హాంగ్ కాంగ్ : టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'పోకిరి' సినిమా గుర్తు ఉందా? అందులో ఐపీఎస్ అధికారి అయిన హీరో 'పోకిరి' వేషాలు వేసే వ్యక్తిగా, గ్యాంగ్‌స్టర్‌గా అండర్ కవర్ ఆపరేషన్ చేసి, గ్యాంగ్‌స్టర్‌లను అంతమొందిస్తాడు. అచ్చం అలాగే హాంగ్ కాంగ్‌కు చెందిన పోలీసు అధికారి ఒకరు 11 నెలల పాటు అండర్ కవర్‌లో ఉండి, 299 మంది గ్యాంగ్‌స్టర్‌లను పట్టించాడు. హాంగ్ కాంగ్‌లో గ్యాంగ్‌స్టర్‌ల ఆగడాలు మితిమీరిపోతుండడంతో పోలీసులు, ట్రైనింగ్‌లో ఉండే అధికారులు కొత్తగా విధుల్లో చేరిన వారికి చాలెంజింగ్ విధులు అప్పగిస్తుంటారు. అందులో భాగంగా ఒక అధికారి అండర్ కవర్ ఆపరేషన్‌కు తెర తీశారు. తనను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు 13 కేజీల బరువు తగ్గారు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అందర్నీ వదులుకున్నారు. చాలా కష్టపడి గ్యాంగ్‌స్టర్‌గా మారాడు. కేవలం 11 నెలల కాలంలో తాను వెవరు అన్నది తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటూ 299 మందిని పోలీసులకు పట్టించాడు. గ్యాంగ్‌స్టర్‌గా మారిన మొదట్లో చాలా మంది అతనిని నమ్మేవారు కాదు. దీంతో అతనికి కఠినమైన పరీక్షలు పెట్టేవారట. అలాగే అండర్ కవర్ ఆపరేషన్ నేపథ్యంతో తెరకెక్కిన 'ఇన్‌ఫెర్నల్ అఫైర్స్' సినిమాలోని పాటలు పాడుతూ ఇతని ముఖ కవళికలు గమనించేవారట. ఇలా ప్రతిక్షణం ప్రాణంతో చెలగాటమాడుతూ ఆయన 11 నెలల పాటు పని చేశారు. ఇంత వరకు హాంగ్ కాంగ్ చరిత్రలోనే అత్యంత భయంకరమైన అండర్ కవర్ ఆపరేషన్ అదేనని అతని సహచరులు చెబుతున్నారు. సాధారణంగా అండర్ కవర్ ఆపరేషన్ అంటే 6 నెలలకు మించి జరగదని, అయితే అతని విషయంలో 11 నెలల కొనసాగింపునకు అవకాశం ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన సెలవులో ఉన్నారని, ఆయన భద్రత నేపథ్యంలో అతనికి ప్రభుత్వం తుపాకీ అందజేసిందని వారు చెబుతున్నారు. సెలవు పూర్తి చేసుకుని రాగానే అతనికి పదోన్నతి ఉంటుందని వారు చెబుతున్నారు.

'ఉత్తర కొరియా కన్నా పాక్ ప్రమాదకరం'

వాషింగ్టన్ : అమెరికాపై అణు బాంబులు వేస్తామని నిత్యమూ బెదరిస్తున్న ఉత్తర కొరియా కన్నా పాకిస్తాన్ ప్రమాదకరమని యుఎస్ అత్యున్నతాధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. 'సీబీఎస్ న్యూస్'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సీఐఏ డైరెక్టర్ మైక్ పాంపియో కీలక వ్యాఖ్యలు చేస్తూ, ఉత్తర కొరియా దాడి చేసినా దాని ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని, అయితే, పదేళ్ల క్రితం ఆ దేశపు బలంతో పోలిస్తే మాత్రం కొరియా ఇప్పుడు బలపడిందని అన్నారు.

ఉత్తర కొరియా విషయంలో ట్రంప్ ప్రభు త్వం ఎంతో సంయమనాన్ని పాటిస్తోందని చెప్పిన పాంపియో కొరియా ముందడుగు వేసినా, అమెరికాకు ఉన్న శక్తి ముందు ఆ దేశం ఏమీ చేయలేదన్న సంగతి దేశ ప్రజలకు తెలుసునని అన్నారు. ఈ ప్రమాదం నుంచి అమెరికాను ఎలా కాపాడుకోవాలో రక్షణ శాఖకు, ఇంటలిజెన్స్ విభాగానికీ బాగా తెలుసునని తెలిపారు. అమెరికాను బెదరించాలన్న ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ కోరిక తీరబోదని, తమ దేశం ఎన్నడూ భయపడదని తెలిపారు. ఆ దేశం వద్ద అమెరికా ప్రధాన భూభాగాన్ని చేరగలిగే శక్తి ఉన్న క్షిపణులు ఎంత మాత్రమూ లేవని, గువామ్‌ను ఎలా రక్షించుకోవాలో తమకు తెలుసునని అన్నారు.

ఆన్‌లైన్ మోసంతో రూ. 2 కోట్లు నష్టం



ముంబయి : ముంబయికి చెందిన 72 ఏళ్ల వ్యక్తి నుంచి ఆన్‌లైన్ మోసం ద్వారా దాదాపు రూ. 2 కోట్లను నైజీరియన్ ముఠా కాజేసింది. ఫేస్‌బుక్ ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌లో పెట్టుబడి పెడితే లాభాలు పొందవచ్చని మాయ మాటలు చెప్పి, రూ. 1.97 కోట్లను కాజేసింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, నైజీరియన్ ముఠా ముంబయిలోని వివిధ బ్యాంకుల్లో నకిలీ పాన్ నంబర్ ఉపయోగించి 108 అకౌంట్లను తెరచినట్లు విచారణలో తేలింది. ఈ అకౌంట్లన్నింటినీ పోలీసులు మూసివేయించారు. ఇక రూ. 2 కోట్ల విషయంలో ఢిల్లీకి చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీళ్ల అకౌంట్ల నుంచి విత్‌డ్రా చేసిన రూ. 1.97 కోట్లను తిరిగి సీనియర్ సిటిజన్ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అలాగే ముంబయిలో నకిలీ పాన్ కార్డులు తయారుచేసే నయానగర్‌కు చెందిన వ్యక్తి మహ్మద్ ఆరిఫ్ షేఖ్‌ను కూడా వారు అదుపులోకి తీసుకున్నారు. అమెరికా ఆర్మీలో పని చేసి రిటైర్ అయి ఆఫ్ఘనిస్తాన్‌లో కంపెనీలు పెడుతున్నామని, అందులో డబ్బులు పెట్టుబడి పెడితే మరిన్ని లాభాలు వస్తాయని ఫేస్‌బుక్ ద్వారా వ్యక్తులను ట్రాప్ చేసి పెద్ద మొత్తంలో ఈ నైజీరియన్ ముఠా డబ్బు కాజేస్తోందని పోలీసులు తెలియజేశారు.

జలుబుకు విరుగుడు టీ, రెడ్ వైన్, నేరేడు పళ్లు

వాషింగ్టన్ : జలుబు అనేది ఎలాంటి వారినైనా చికాకు పెడుతూ బాధిస్తుంటుంది. ఊపిరి తీసుకోవడంలో ఏర్పడే ఇబ్బందితో పాటు ముక్కు నుంచి కారే నీరు తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. దీనికి తోడు కొందర్ని తుమ్ములు కూడా బాధిస్తుంటాయి. ఆస్తమా రోగులను జలుబు మరింత ఇక్కట్ల పాలు చేస్తుంది. అయితే, జలుబును అడ్డుకోవడంలో తేనీరు (టీ), రెడ్ వైన్, నేరేడు పళ్లు చక్కగా పని చేస్తాయని అమెరికాలోని వాషింగ్టన్ యూనివర్సిటీ పరిశోధకులు తెలిపారు. ఎలుక పిల్లలపై జరిపిన తాజా అధ్యయనంలో వీటిలో లభించే ఓ సమ్మేళనం రోగ నిరోధక శక్తి మెరుగుకు తోడ్పడుతుందని నిర్ధారణ అయింది.

హెల్మెట్లు, సీటు బెల్టులు ధరించని ఫలితం.. రోజుకు 43 మంది దుర్మరణం



న్యూఢిల్లీ : డ్రైవింగ్‌లో హెల్మెట్లు ధరించండి, సీటు బెల్టులు పెట్టుకోండి అని పోలీసులు నెత్తీ నోరు బాదుకుని చెబుతున్నప్పటికీ చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. ఫలితంగా విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. రవాణా మంత్రిత్వశాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత ఏడాది హెల్మెట్లు, సీటు బెల్టులు ధరించకుండా ప్రయాణించిన వారిలో రోజుకు 43 మంది చొప్పున ప్రమాదాలకు గురై మృతి చెందారు. వీరిలో హెల్మెట్లు ధరించని 28 మంది ద్విచక్ర వాహనదారులు, 15 మంది సీటు బెల్టు ధరించని ఫోర్‌వీలర్ ప్రయాణికులు ఉన్నారు. ఇదే ఏడాది రోజుకు 100 ప్రమాదాలు జరుగుతుండగా అందులో 31 మంది ప్రాణాలు కోల్పోయారు. 2005లో రోడ్డు ప్రమాదాల్లో ఈ విధంగా ప్రతి వంద మందిలో 21.6 మంది మరణించగా 2015 నాటికి అది 29.1 మందికి చేరుకుంది. కాగా, రవాణా, పోలీస్ శాఖలు తొలిసారి హెల్మెట్లు ధరించకుండా మృతి చెందిన వారి వివరాలు సేకరించాయి. ఈ మేరకు రాష్ట్రాలు కేంద్రానికి నివేదిక పంపాయి. ఇందులో ప్రతి ఐదుగురు బైకర్లలో ఒకరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండగా వారి మరణానికి కారణం హెల్మెట్ ధరించకపోవడమే అని తేలిందని తమ నివేదికలో పేర్కొన్నాయి. మొత్తంగా రోడ్డు ప్రమాదాల్లో 10,135 మృత్యువాత పడినట్టు వివరించాయి. ఈ జాబితాలో ఉత్తర ప్రదేశ్ 3,818 మరణాలతో తొలి స్థానంలో ఉండగా ఆ తరువాత 1,946 మందితో తమిళనాడు రెండో స్థానంలో, 1,113 మరణాలతో మహారాష్ట్ర ఆ తరువాతి స్థానంలో నిలిచాయి. మరో వైపు హిట్ అండ్ రన్ కేసులు కూడా పెరిగాయి. 2015లో హిట్ అండ్ రన్ కేసుల్లో 20,709 మంది మృతి చెందగా 2016లో ఆ సంఖ్య 22,962 మందికి చేరుకుంది. వారిలో ఎక్కువ మంది యువతేనని ఇంటర్నేషనల్ రోడ్ ఫెడరేషన్‌కు చెందిన కేకే కాపిలా ఆవేదన వ్యక్తం చేశారు.

బుర్కినా ఫాసోలో చెలరేగిన ఉగ్రవాదులు



ఒగడేగవు : ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు బుర్కినా ఫాసోలోని ఓ టర్కిష్ రెస్టారెంట్‌పై కాల్పులు జరిపారు. కనీసం 17 మంది మరణించినట్టు అధికారులు వెల్లడించారు. రెస్టారెంట్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరపడం గత రెండేళ్లలో ఇది రెండో సారి. కాల్పులు ఘటన తెలిసిన వెంటనే భద్రతా దళాలు రెస్టారెంట్‌ను చుట్టుముట్టాయి. సోమవారం తెల్లవారు జాము వరకు ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య కాల్పులు కొనసాగాయి. అయితే, కాల్పుల ఘటనకు ఇప్పటి వరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు. ఉగ్రవాదుల కాల్పుల్లో 17 మంది మరణించగా మరి 8 మంది తీవ్రంగా గాయపడినట్టు సమాచార శాఖ మంత్రి రెమి డంజినో తెలిపారు. మరణించిన వారంతా వివిధ దేశాలకు చెందిన వారని వివరించారు. వారిలో ఓ ఫ్రెంచ్ జాతీయుడు కూడా ఉన్నట్టు తెలిపారు. పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న బుర్కినా ఫాసో ప్రపంచంలోని అతి పేద దేశాల్లో ఒకటి.

కార్తీ చిదంబరం విషయంలో సుప్రీం కోర్టు జోక్యం



న్యూఢిల్లీ : కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం అవినీతికి పాల్పడిన కేసుల్లో సీబీఐ జారీ చేసిన 'లుకౌట్' నోటీసుపై మద్రాసు హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ విషయంపై తీర్పు కోరుతూ కేంద్రం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు సీబీఐ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మద్రాసు హైకోర్టు స్టే విధించడం వల్ల విచారణల్లో అవకతవకలు ఏర్పడవచ్చని, కార్తీ చిదంబరం దేశం వదిలి వెళ్లిపోయే అవకాశం ఉందని సీబీఐ పిటిషన్‌లో పేర్కొంది. అవినీతి కేసుల విషయంలో సీబీఐ ఇప్పటికి రెండు సార్లు కార్తీ చిదంబరానికి నోటీసులు జారీ చేసింది. మొదటి నోటీసు జారీ చేసినప్పుడు తాను విదేశాల్లో ఉన్నట్లు కార్తీ చెప్పుకొచ్చాడు. ఇక రెండో నోటీసుకు కూడా కార్తీ ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదు. దీంతో సీబీఐ కార్తీని దేశం వదిలివెళ్లకుండా చేసేందుకు అన్ని విమానాశ్రయాలకు కార్తీని ప్రయాణం చేయకుండా అడ్డుకోవలసిందని ఆదేశాలు జారీ చేస్తూ అతనిపై లుకౌట్ నోటీసు జారీ చేసింది. ఈ నోటీసుపై స్టే కోరుతూ కార్తీ మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. మద్రాసు హైకోర్టు కార్తీకి అనుకూలంగా ఆదేశాలు ఇచ్చింది. ఇలా ఏదో ఒక విధంగా విచారణను వాయిదా వేయడానికి కార్తీ ప్రయత్నిస్తున్నట్లు సీబీఐ తెలిపింది.

సోనియా సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాహుల్ గాంధీని నేడో రేపో నియమిస్తారని ప్రచారం జరుగుతున్న వేళ, ఆయన కన్నా, ప్రియాంక గాంధీ అయితే బాగుంటుందని సోనియా అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఆమె కొందరు సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్టు సమాచారం.

- నేడు రేపో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం
- రాహుల్ కన్నా, ప్రియాంక అయితే బాగుంటుంది
- మన్మోహన్ తదితర పెద్దల ముందు సోనియా వెల్లడి
- అంతా కల్పిత కట్టుకథ: ప్రియాంక గాంధీ

క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం కాగా, మన్మోహన్ సింగ్ తదితర పెద్దల ముందు సోనియా స్వయంగా ప్రియాంక పేరు ఎత్తినట్టు తెలుస్తోంది. ప్రియాంక ప్రస్తావన ఆమె నోటి నుంచి రాగా, సీనియర్ నేతలు ఆశ్చర్యపోయారని, తుది నిర్ణయం తీసుకోకున్నా, రాహుల్ కన్నా ప్రియాంక గాంధీ అయితే, పార్టీకి మేలు కలుగుతుందన్న అభిప్రాయం ఆమెలో వ్యక్తమైందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఇక పార్టీ కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని చా లా కాలంగా భావిస్తున్న సోనియా మరి ఒకటి రెండు నెలల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకంపై తుది నిర్ణయాన్ని తీసుకోవచ్చని తెలుస్తోంది. కాగా, ప్రియాంక ప్రస్తావనను ఆమె మామూలుగానే తీసుకువచ్చారని, ఆమె మనసులో మాత్రం ఏదో బలంగానే ఉందని తమకు అనిపించిందని, ఈ ఎత్తుగడ వెనుక ఎంతో ఆలోచనను ఆమె చేసి ఉండవచ్చని సీడబ్ల్యూసీ సభ్యుడు ఒకరు వ్యాఖ్యానిం చడం గమనార్హం. ఎన్నో సంవత్సరాలుగా ప్రియాంకకు పార్టీలో కీలక పదవిని ఇవ్వాలని డిమాండ్ వస్తున్న సంగతి తెలిసిందే. కానీ, ప్రియాంక మాత్రం రాజకీయాల పరంగా తన తల్లి, సోదరుడి నియోజకవర్గాలైన అమేథి, రాయ్ బరేలీలపైనే దృష్టి సారించి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమించాలని పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నిర్ణయించుకున్నట్టు వచ్చిన వార్తలను ప్రియాంక గాంధీ ఖండించారు. ఈ మేరకు ప్రియాంక పర్సన ల్ అసిస్టెంట్ పి. సహాయ్, మీడియాతో మాట్లాడుతూ, ఈ వార్తలు కల్పితమని, వాస్తవం కాదని తేల్చి చెప్పారు. అటువంటి నిర్ణయమేదీ తీసుకోలేదని స్పష్టం చేశారు. కాగా, ఇటీవలి సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ గాంధీ బదులు ప్రియాంకను పార్టీకి అధ్యక్షురాలిగా చేయాలన్న తమ మనసులోని ఆలోచనను సీనియర్ల ముందు సోనియా బయటపెట్టారని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

అమెరికా, ఉత్తర కొరియా మధ్య మాటల యుద్ధం

ప్యాంగ్‌యాంగ్ : అమెరికా, ఉత్తర కొరియా మధ్య మాటల తూటాలు పేలుతున్న సంగతి తెలిసిందే. సవాళ్లు, ప్రతి సవాళ్లతో రెండు దేశాల నేతలు ఆందోళనలు పెంచుకుంటూ పోతున్నారు. ఈ నేపథ్యంలో ఫసిఫిక్ మహాసముద్రంలోని గువామ్ దీవిపై క్షిపణి దాడి చేస్తామని ఉత్తర కొరియా స్పష్టంగా ప్రకటించగానే ప్రపంచ పటం నుంచి ఉత్తర కొరియాను లేకుండా చేసేస్తామని అమెరికా ప్రతి హెచ్చరిక చేసింది. ఈ మేరకు తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని, తమ ఆయుధాల్లో మందుగుండు సామగ్రి నింపి ఉంచామని అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఉత్తర కొరియా టీవీ చానెల్ ఒకటి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ట్రంప్ హెచ్చరికలను కిమ్ జాంగ్ ఉన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపింది. అందుకే మరో క్షిపణి ప్రయోగానికి రంగం సిద్ధం చేసినట్టు తెలిపింది.

నా.. ప్రదర్శన ఘనత ధోనీదే : పాండ్యా



క్యాండీ : శతక సాధనలో 90 పరుగుల వద్ద ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ఉండేందుకు టీమిండియా మాజీ సారథి ధోనీ ఇచ్చిన సలహాలే కారణమని యువ ఆటగాడు హార్దిక్ పాండ్యా అన్నాడు. మూడో టెస్టులో పాండ్యా 96 బంతుల్లో 108 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. మ్యాచ్ విజయం తర్వాత పాండ్యా మీడియాతో మాట్లాడాడు. తాను ప్రశాంతంగా ఉండేందుకు ధోనీ సలహాలు ఉపయోగపడ్డాయన్నాడు. నా జీవితంలో తొలిసారి 90 పరుగుల వద్ద ఉద్వేగానికి గురికాలేదు. ఇంతకు ముందు చేసిన శతకాలైతే నాకు గుర్తులేవు. బ్యాటింగ్‌కు దిగిన తర్వాత నేను భిన్నమైన మనస్తత్వంతో ఉంటా. వ్యక్తిగత పరుగులు, గుర్తింపు కోసం ఆరాటపడను. జట్టును ఎప్పుడూ మెరుగైన స్థితిలో ఉంచాలన్నది మహి భాయ్ నుంచి నేర్చుకున్నా. స్కోర్‌బోర్డు చూసి పరిస్థితికి తగ్గట్టు ఆడాలని ధోనీ సూచించాడు. ఇప్పుడు నాకు అదే ఉపయోగపడుతోంది అని పాండ్యా చెప్పాడు. ఎవరైనా తనను దిగ్గజాలతో పోల్చినప్పుడు సంతోషంగా ఉంటుందన్నాడు. ప్రస్తుతానికి తన అదృష్టంతా క్రికెట్ ఆడడం పైనే ఉందన్నాడు. కపిల్‌దేవ్ రికార్డుల్లో 10 శాతం సాధించినా తన జీవితాంతం ఆనందంగా గడిపేస్తానని పేర్కొన్నాడు.

శ్రీలంకపై స్వీప్

- మూడు రోజులకే ముగిసిన మూడో టెస్టు
- అదరగొట్టిన భారత బౌలర్లు, శ్రీలంక చిత్తు
- ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో భారత్ విజయం
- మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్ 3-0తో కైవసం
- విదేశీ గడ్డపై తొలి క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా
- వన్డేలకు ముందు టీమిండియాకు ఆత్మ విశ్వాసం



*క్యాండీ : శ్రీలంక పర్యటనలో భాగంగా జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో టీమిండియా విజయం పరిపూర్ణమైంది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉండగానే మూడో టెస్టును ముగించిన భారత్ **3-0**తో సీరీస్‌ను కైవసం చేసుకుంది. సొంతగడ్డపై కనీసం పోటీ కూడా ఇవ్వకుండా బ్యాట్లెత్తేసిన శ్రీలంక సీరీస్ వైట్‌వెష్ చేసుకుంది. కాగా ఇప్పటికే టెస్టు సీరీస్ పూర్తి కావడంతో ఆతిథ్య శ్రీలంక పరాజయాల పరంపర జాబితాలో మరో ఓటమి వచ్చి చేరింది. మరోవైపు ఎన్నడూ లేని విధంగా పరాయి గడ్డపై టీమిండియాకు తొలి క్లీన్‌స్వీప్ లభించినట్లైంది. దీంతో లంకేయులపై వరుసగా ఇన్నింగ్స్ తేడాతో రెండో టెస్టులను గెలుచుకున్న భారత్ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ వంటి అన్ని విభాగాల్లో సమష్టిగా రాణించిన కోహ్లీసేన టెస్టు సీరీస్ అందించిన సమరోత్సాహంతో పరిమిత ఓవర్ల సీరీస్‌కు సన్నద్ధమైంది.*

పేస్.. స్పిన్‌తో వణికించిన భారత్

లంకేయులను భారత బౌలర్లు పదునైన బౌలింగ్‌తో వణికించారు. చురకత్తుల్లాంటి బంతులు విసురుతూ... ఓ వైపు స్పిన్.. మరో వైపు పేస్‌తో దాడి చేశారు. దీంతో ఫాలోఆన్‌లో ఓవర్‌నైట్ స్కోరు 19/1తో మూడో రోజు, సోమవారం బరిలోకి దిగిన ప్రత్యర్థి శ్రీలంక 181 పరుగులకే కుప్పకూలింది. నైట్ వాచ్‌మెన్‌గా క్రీజ్‌లో ఉన్న కరుణరత్నె (16)ను అశ్విన్ 26 పరుగుల వద్ద ఔట్ చేయగా... వుష్ఫకుమార్ (1)ను ఉమేశ్, కుశాల్ మెండిస్ (12)ను షమి ఎక్కువ సేపు నిలవనీయకుండా పెవీలియన్‌కు చేర్చారు. ఈ క్రమంలో 34/9తో పీకల్లోతు కష్టాల్లో ఉన్న శ్రీలంకను ఆ జట్టు సారథి దినేశ్ చండిమాల్ (36; 89 బంతుల్లో 4 ఫోర్లు), ఏంజెలో మాథ్యూస్ (35; 96 బంతుల్లో 2 ఫోర్లు 1 సిక్స్) వికెట్ పడకుండా కాపాడారు. 65 పరుగుల భాగస్వామ్యం అందించారు. చండిమాల్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ జోడీని కుల్‌దీప్ విడదీశాడు. ఆ తర్వాత మాథ్యూస్‌ను అశ్విన్ ఎల్బీ చేయడంతో లంక పతనం మరింత వేగం పుంజుకొంది. పెరీరా (8), సండకాన్ (8) వెంటవెంటనే వికెట్లు కోల్పోయినా... డిక్వెలా (41; 52 బంతుల్లో 5 ఫోర్లు) ఆఖర్లో మెరుపులు మెరిపించాడు. అతణ్ని ఉమేశ్ ఔట్ చేశాడు. లహిరు కుమార (10)ని అశ్విన్ బోల్తా కొట్టించడంతో లంక కథ ముగిసింది. అశ్విన్ (4/68), మహ్మద్ షమి (3/32), ఉమేశ్ యాదవ్ (2/1) కుల్‌దీప్ (1/56) బౌలింగ్‌లో రాణించారు. హార్దిక్ పాండ్యా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, శిఖర్ ధవన్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యారు.

గబ్బర్‌కు కొత్తపేరు!

టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్‌కు సహచరులంతా కలిసి కొత్తపేరు పెట్టారు. యువ ఆటగాళ్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్. శ్రీలంకతో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ ధావన్ 123 బంతుల్లో 119 పరుగులు చేసి అదరగొట్టాడు. రెండు చేతులతో విజయ చిహ్నం చూపించి సంబరాలు చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా శతకం చేసినప్పుడు, కేఎల్ రాహుల్ మైదానం నుంచి బయటకు వస్తున్నప్పుడు అతడినే అనుసరించారు. విక్టరీ చిహ్నంతో సంబరాలు చేసుకున్నారు.

ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు శిఖర్ దూకుడైన ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తూ ట్వీట్లు పెట్టారు. అందులో బిగ్ డ్యాడీ డి అంటూ ధవన్‌ను కొత్త ముద్దుపేరుతో సంబోధించారు. అతడికి ఇంతకు ముందే గబ్బర్, జాట్ జీ అనే పేర్లున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో పాండ్యా 86 బంతుల్లోనే శతకం సాధించగా కేఎల్ రాహుల్ 85 పరుగులు చేశాడు.

లాభం పాండ్యానే

అరంగేట్రం టెస్టు సీరిస్‌లో హార్దిక్ పాండ్యా ప్రదర్శన అతిపెద్ద సానుకూల అంశమని టీమిండియా సారథి విరాట్ కోహ్లీ అన్నాడు. శ్రీలంకతో మూడో టెస్టులో పాండ్యా 96 బంతుల్లోనే శతకం (108) సాధించిన సంగతి తెలిసిందే. 3-0తో క్వీన్‌స్వీప్ చేసిన ఈ సిరీస్‌లో పాండ్యా దూకుడు అమోఘమని కోహ్లీ ప్రశంసించాడు. రెగ్యులర్ ఆటగాళ్లు బాగా ఆడారు. ఐతే హార్దిక్ జట్టులో చేరడం, సిరీస్‌లో అతడు రాణించిన విధానం మాకు అతిపెద్ద సానుకూల అంశం. బౌలింగ్‌లో పాండ్యా చూపిన పట్టుదల, బ్యాటింగ్‌లో పరిణతి జట్టు సమతూకం పెంచింది.. లాభించింది అని కోహ్లీ అన్నాడు.

రెండో ఇన్నింగ్స్‌లోనూ లంక పరిస్థితి సేమ్ సీన్

భారత్-శ్రీలంక మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌ను తలపిస్తూ వరుసగా వికెట్లు కోల్పోతోంది. 19/1 ఓవర్‌నైట్ స్కోరుతో మూడోరోజు ఆట ప్రారంభించిన శ్రీలంక 24 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్లు కోల్పోయి 41 పరుగులు చేసింది. మూడోరోజు తొలి సెషన్‌లో కేవలం 22 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయింది. కరుణరత్నె(16), తరంగ (7), వుష్పకుమార్ (1), మెండిస్ (12) విఫలమయ్యారు. భారత బౌలర్లలో మహ్మద్ షమి 2, అశ్విన్ 1, ఉమేష్ యాదవ్ 1 వికెట్ తీశారు. ఇన్నింగ్స్ పరాజయం తప్పించుకోవాలంటే శ్రీలంక ఇంకా 311 పరుగులు చేయాల్సి ఉంది.

విరాట్ సేన 'తొలి' చరిత్ర

క్యాండీ : విరాట్ కోహ్లి నేతృత్వంలోని భారత క్రికెట్ జట్టు కొత్త చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో జరిగిన చివరిదైన మూడో టెస్టులో భారత జట్టు ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. తద్వారా విదేశీ గడ్డపై మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసి తొలి భారత జట్టుగా విరాట్ సేన నిలిచింది. తన 85 ఏళ్ల సుదీర్ఘ టెస్టు క్రికెట్ ప్రస్థానంలో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్ ను స్వదేశంలో మాత్రమే క్లీన్ స్వీప్ చేసిన భారత జట్టు.. తాజాగా 'తొలి' విదేశీ వైట్ వాష్ ఘనతను సాధించి సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. తన రెండో ఇన్నింగ్స్‌లో భాగంగా 19/1 ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు సోమవారం ఆటను ఆరంభించిన లంకేయులు ఆరంభంలోనే మూడు కీలక వికెట్లను చేజార్చుకుని కష్టాల్లో పడ్డారు. ఓవర్ నైట్ ఆటగాళ్లు కరుణరత్నే (16), వుష్పకుమార (1) స్వల్ప విరామాల్లో పెవిలియన్ చేరగా, ఆపై సెకండ్ డౌన్ ఆటగాడు కుశాల్ మెండిస్ (12) సైతం పెవిలియన్ చేరాడు. అశ్విన్ బౌలింగ్ లో కరుణరత్నే అవుట్ కాగా, వుష్పకుమార, మెండిస్ లను మొహ్మద్ షమీ అవుట్ చేసి మంచి బ్రేక్ ఇచ్చాడు. ఈ తరుణంలో లంకకు మాథ్యూస్-చండిమాల్ మరమ్మ త్తులు చేశారు. వీరిద్దరూ 65 పరుగులు భాగస్వామ్యాన్ని నమోదు చేసి భారత బౌలర్లకు పరీక్షగా నిలిచారు. అయితే లంచ్ బ్రేక్ తరువాత చండిమాల్ (36)ను భారత జట్టు పెవిలియన్‌కు పంపింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో చండిమాల్ ఐదో వికెట్‌గా అవుటయ్యాడు. ఇక అటు తరువాత లంక మాథ్యూస్ (35), దిల్రువాన్ పెరీరా (8)ల వికెట్లను కొద్దిపాటి వ్యవధిలో కోల్పోయింది. దాంతో 138 పరుగులకే ఏడు వికెట్లను కోల్పోయిన లంక కాసేపు పోరాడినప్పటికీ భారీ ఓటమిని తప్పించుకోలేకపోయింది. లంకేయులు 74.3 ఓవర్లలో181 పరుగులకే తన రెండో ఇన్నింగ్స్ ముగించి భారీ ఓటమిని మూటగట్టుకున్నారు. భారత బౌలర్లలో అశ్విన్ నాలుగు వికెట్లు సాధించగా,షమీ మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. ఇక ఉమేశ్ యాదవ్‌కు రెండు వికెట్లు లభించగా, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ తీశాడు.

స్కోరు వివరాలు – *భారత్ తొలి ఇన్నింగ్స్ : **122.3 ఓవర్లలో ఆలౌట్. 487.***

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : దిముత్ కరుణరత్నే సి సాహా బి షమీ 4, ఉపుల్ తరంగా సి సాహా బి షమీ 5, కుసాల్ మెండీస్ రనౌట్ 18, దినేష్ ఛండీమల్ సి రాహుల్ బి అశ్విన్ 48, ఏంజిలో మ్యాథ్యూస్ ఎల్బీడబ్ల్యు బి హార్దిక్ పాండ్యా 0, నిరోషన్ డిక్‌వెల్లా స్టంప్ సాహా బి కుల్‌దీప్ యాదవ్ 29, దిల్‌రుమాన్ పెరెరా సి హార్దిక్ పాండ్యా బి కుల్‌దీప్ యాదవ్ 0, మలిందా పుష్పకుమార బి కుల్‌దీప్ యాదవ్ 10, లక్షన్ సండన్ సి ధావన్ బి అశ్విన్ 10, విశ్వ ఫెర్నాండో బి కుల్‌దీప్ యాదవ్ 0, లాహిరు కుమార నాటౌట్ 0. ***అదనం-11. మొత్తం : (37.4 ఓవర్లలో ఆలౌట్) 135.***

వికెట్ల పతనం : 1-14 ఉపుల్ తరంగా, 2-23 దిముత్ కరుణరత్నే, 3-38 కుశాల్ మెండీస్, 4-38 ఏంజిలో మ్యాథ్యూస్,5-101 నిరోషన్ డిక్‌విల్లా, 6-107 దిల్‌రువాన్ పెరెరా, 7-125 దినేష్ ఛండీమల్, 8-125 మిలిందా పుష్పకుమార, 9-135 విశ్వ ఫెర్నాండో, 10-135 లక్మల్ సండన్.

బౌలింగ్ : మహ్మద్ షమీ 6.5-1-17-2, ఉమేష్‌యాదవ్ 3.1-0-23-0, హార్దిక్ పాండ్యా 6-1-28-1, కుల్‌దీప్ యాదవ్ 13-2-40-4, రవిచంద్రన్ అశ్విన్ 8.4-2-22-2.

శ్రీలంక రెండో ఇన్నింగ్స్ : దిముత్ కరుణరత్నే సి అజింక్యా రహానే బి రవిచంద్రన్ అశ్విన్ 16, ఉపుల్ తరంగా బి ఉమేష్‌యాదవ్ 7, మలింద పుష్పకుమార సి వృద్ధిమాన్ సాహా, బి మహ్మద్ షమీ 1, కౌసల్ మెండీస్ ఎల్బీడబ్ల్యు బి షమి 12, దినేష్ ఛండీమల్ సి పుజారా బి కుల్‌దీప్ యాదవ్ 36, ఏంజిలో మ్యాథ్యూస్ ఎల్బీడబ్ల్యు బి రవించంద్రన్ అశ్విన్ 35, నిరోషన్ డిక్‌వెల్లా సి రహానే బి ఉమేష్ యాదవ్ 41, దిల్‌రువాన్ పెరెరా సి హార్ధిక్ పేటల్ బి అశ్విన్ 8, లక్షన్ సండకన్ సి సాహా బి శమి 8, విశ్వ ఫెర్నాండో నాటౌట్ 4, లహిరు కుమారా బి అశ్విన్ 4. ***అదనం-3. మొత్తం : (74.3 ఓవర్లలో ఆలౌట్) 181.***

వికెట్ల పతనం : 1-15 ఉపుల్ తరంగా, 2-26 రిముత్ కరుణరత్నే, 3-34 పుష్పకుమార్, 4-39 కుషాల్ మెండీస్, 5-104 దినేష్ ఛండీమల్, 6-118 ఏంజిలో మ్యాథ్యూస్, 7-138 దిల్‌రువాన్ పెరెరా, 8-166 లక్ష్మన్ సందకన్, 9-168 నిరోషన్ డిక్‌వెల్లా, 10-181 లాహిరు కుమార.

బౌలింగ్ : మహ్మద్ షమీ 15-6-32-3, రవిచంద్రన్ అశ్విన్ 28.3-6-68-4, ఉమేష్‌యాదవ్ 13-5-21-2, కుల్‌దీప్ యాదవ్ 17-4-56-1, హార్దిక్ పాండ్యా 1-0-2-0.)

'ధోనికి గ్యారెంటీ లేదు'



న్యూఢిల్లీ : నిరాశాజనకమైన పర్ఫార్మెన్స్‌తో భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ త్వరలో భారీ మూల్యం చెల్లించుకోబోతున్నారా?. బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్ఎస్‌కే ప్రసాద్ సోమవారం సాయంత్రం ప్రెస్ మీట్‌లో చెప్పిన విషయాలు దీన్నే ధ్రువీకరిస్తున్నాయి. 2019లో జరగనున్న ప్రపంచకప్‌ను దృౄష్టిలో ఉంచుకుని వచ్చే నాలుగు ఐదు నెలల్లో ఆటగాళ్లను ఎంపిక చేసుకుంటామని చెప్పారు.
భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌లలో వారినే ఆడిస్తూ రొటేట్ చేస్తామని తెలిపారు. తద్వారా ప్రపంచకప్‌కు పూర్తి సన్నద్ధతతో వెళ్లాలని ఓ పాలసీని తయారు చేసుకున్నట్లు వెల్లడించారు. శ్రీలంకతో జరగనున్న వన్డే సిరీస్‌కు యువరాజ్ సింగ్ ఎంపిక కాకపోవడంపై కూడా ఎమ్ఎస్‌కే మాట్లాడారు. ఆయనకు విశ్రాంతినివ్వాలని భావించే జట్టులోకి ఎంపిక చేయలేదని తెలిపారు.
ప్రపంచకప్‌లో ధోనిని ఆడిస్తారా?
ప్రపంచకప్‌లో ధోనిని ఆడిస్తారా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు స్పందించిన ఎమ్ఎస్‌కే ప్రసాద్.. ఎవరైతే ఫిట్‌గా ఉంటారో వారే ఫైనల్ స్క్వాడ్‌లో ఉంటారని సమాధానం ఇచ్చారు. అందరితో పాటే ధోని కూడా పరుగులు చేయాలని చెప్పారు.

ఇక యువీ పాత్ర కష్టమే?

న్యూఢిల్లీ : భారత క్రికెట్ భవిష్యత్తును దృౄష్టిలో ఉంచుకొని సీనియర్ ఆటగాళ్లు ఎమ్మెస్ ధోని, యువరాజ్ సింగ్‌లపై కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఇటీవల మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌లో జరిగే 2019 వన్డే వరల్డ్ కప్‌ను దృౄష్టిలో ఉంచుకొని సెలక్టర్లు, మేనేజ్‌మెంట్ ఈ దిశగా ఆలోచించాలని ద్రవిడ్ పేర్కొన్నాడు.
దాదావు మూడేళ్ల విరామం తర్వాత.. ఈ ఏడాది ఆరంభంలో భారత వన్డే జట్టులో చోటు దక్కించుకున్న యువీ తన స్థానాన్ని ఎంతో కాలం నిలువులేకపోయాడు. తాజాగా శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్ కు ఎంపిక చేసిన జట్టులో యువీకి స్థానం దక్కలేదు. చివరిగా జూన్ లో వెస్టిండీస్ తో జరిగిన వన్డే సిరీస్ లో ఆడిన యువీ పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. అంతకుముందు చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌పై అర్ధ సెంచరీ చేసిన యువరాజ్ చివరి ఏడు వన్డేల్లో 162 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దాంతో యువీని ఎంపిక చేయడానికి సెలక్టర్లు ఆసక్తి చూపలేదు.
అదే సమయంలో భారత క్రికెట్ జట్టు సెలక్టర్లు.. వన్డే వరల్డ్ కప్ ను దృౄష్టిలో పెట్టుకుని జట్టును ఎంపిక చేశారనేది క్లియర్ గా కనబడింది. ఇక్కడ ప్రస్తుతం టెస్టు సిరీస్ ఆడుతున్న కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్ లతో పాటు, ఎంతో కాలంగా స్థానం కోసం ఎదురుచూస్తున్న మనీష్ పాండేకు చోటు కల్పించారు. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన ముక్కోణపు సిరీస్ టైటిల్ ను భారత -ఎ జట్టు సాధించిన సంగతి తెలిసిందే. ఆ టైటిల్ సాధించడంలో మనీష్ కీలక పాత్ర పోషించాడు. దాంతో అతని ఎంపికకు మార్గం సుగుమం అయ్యింది.
మరొకవైపు భారత జట్టులో తీవ్ర పోటీ నెలకొంది. భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించే క్రికెటర్లు తమను తాము నిరూపించుకుంటూ జట్టులో పాతుకుపోతున్నారు. ఈ క్రమంలో వెటరన్ ఆటగాళ్లకు ఇక చోటు కష్టంగానే కనబడుతోంది. ప్రస్తుత వన్డే సిరీస్ కు మహేంద్ర సింగ్ ధోనిని ఎంపిక చేసినప్పటికీ, అతను వచ్చే వరల్డ్ కప్ ఆడతాడా అనేది ప్రశ్నార్థకమే. ప్రస్తుతం 36వ ఒడిలో ఉన్న యువరాజ్ మాత్రం ఇక భారత జట్టు జెర్సీ ధరించడం కష్టమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి రాబోయే రోజుల్లో భారత క్రికెట్‌కు సంబంధించి రోడ్ మ్యాప్‌ను చూస్తే యువీ పాత్ర ఇక కనిపించకపోవచ్చు.



ఎనిమిదేళ్ల తరువాత పాక్‌లో శ్రీలంక పర్యటన



కొలంబో : గత ఎనిమిదేళ్లుగా తమ దేశంలో క్రికెట్ మ్యాచ్ లను ఆడించేందుకు యత్నిస్తున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఎట్టకేలకు సఫలమైంది. త్వరలో పాకిస్తాన్ లో పర్యటించేందుకు శ్రీలంక క్రికెట్ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ బోర్డు చీఫ్ తిలంగా సుమితపాలా తాజాగా ఓ ప్రకటన విడుదల చేశారు. వచ్చే సెప్టెంబర్ లో పాకిస్తాన్ లో శ్రీలంక పర్యటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఈ పర్యటనలో మూడు ట్వంటీ 20 మ్యాచ్ ల సిరీస్ ఉండనున్నట్లు తెలిపారు. అందులో ఒకటి లాహోర్ వేదికగా జరిగే అవకాశం ఉందన్నారు. తమకు పాకిస్తాన్ లో భద్రతపై పూర్తి హామీ వచ్చిన తరువాత అక్కడ పర్యటనకు ఓకే చెప్పినట్లు సుమితపాలా తెలిపారు. దాదావు ఎనిమిదేళ్ల నుంచి పాకిస్తాన్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటానికి ప్రధాన జట్లు వెనకడుగు వేస్తున్న సంగతి తెలిసిందే. 2009లో లాహోర్ శ్రీలంక జట్టు బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఉగ్రవాద దాడుల జరిగిన తరువాత పాక్‌లో అడుగుపెట్టేందుకు ఏ జట్టూ సాహసం చేయడం లేదు. దాంతో పీసీబీకి వచ్చే ఆదాయంలో భారీ కోత పడుతోంది. ఈ క్రమంలో పీసీబీ చేసిన ప్రయత్నం ఫలించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·